

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉత్తరాంధ్ర
బుధవారం 12-3-2025 పేజీలు 14
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం




ఓకే మంచం పై చికిత్స పొందుతున్న ముగ్గురు రోగులు.

## మన్యంలో విజృంభిస్తున్న విష జ్వరాలు...

### బెడ్స్ చాలక ఆసుపత్రిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రోగులు....

గుమ్మలక్ష్మీపురం, మార్చి 11, (మేజర్ న్యూస్).
గుమ్మలక్ష్మీపురం మన్యంలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. విద్యార్థుల నుంచి పెద్దల వరకు మలేరియా, వైరల్ వంటి విష జ్వరాల బారిన పడి భద్రగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. ఒకేసారి ఎక్కువ మొత్తంలో విష జ్వరాలు వ్యాపించడంతో ఆసుపత్రిలో రోగుల సంఖ్య అధికంగా పెరగడంతో మంచాలు చాలక ఒకే మంచంపై ఇద్దరి ముగ్గురుకి వైద్యం అందిస్తున్నారు. రోజుకి 200 నుంచి 250 మంది వరకు రోగులు వైద్యం కోసం వస్తున్నారు. భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రిగా పెంచినా బెడ్లు మాత్రం 35 వరకు మాత్రమే ఉండడంతో రోగులకు చాలని పరిస్థితి. వంద పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి అయితే పూర్తిస్థాయిలో రోగులకు సేవలు అందించడానికి వీలుంటుందని వైద్యులు రౌతు రవికుమార్ తెలిపారు. రోగులకు అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు.

## నేనంటే.. నేనే!

### విశాఖలో డిప్యూటీ మేయర్ల క్యూ ఎవరికి వారే అధిష్టానంతో చర్చలు..

ఆలూ లేదు చూలూ లేదు కొడుకు పేరు సోమలింగం అంటే ఇదేనేమో. విశాఖ మేయర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టకముందే తమకు డిప్యూటీ మేయర్ కావాలంటూ ఆశావహులు క్యూ కడుతున్నారు. ఈ మేరకు ఎవరికి వారే తమకు డిప్యూటీ ఇవ్వాలంటూ అధిష్టానానికి లేఖలు పంపిస్తున్నట్లు తెలిసింది. ఈ నెల 18వ తేదీతో ప్రస్తుత మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పదవీ కాలం నాలుగేళ్లవుతోంది. దీంతో ఆ సీటును ఎలాగైనా కొట్టేయాలంటూ కూటమి పార్టీలు యోచిస్తున్నాయి. ఇదిలా ఉంటే మేయర్ కుర్చీ ఎవరికిచ్చినా ఫరవాలేదు. మాకు మాత్రం డిప్యూటీ ఇవ్వాల్సిందేనంటూ నేతలు పట్టుబడుతున్నారు. దీంతో జీవీఎంసీలో పోరు రసవత్తరంగా మారింది.

2 లో



## అసెంబ్లీ నియోజకవర్గ దార్శనిక పత్రాల రూపకల్పనపై కసరత్తు

### : జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్



విజయనగరం బ్యూరో, మార్చి 11, మేజర్ న్యూస్ :

కేంద్ర ప్రభుత్వ వికసిత్ భారత్-2047 లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర, జిల్లాల సత్వర అభివృద్ధి కోసం స్వర్ణాంధ్ర-2047 పేరుతో దార్శనిక పత్రాన్ని రూపొందించిన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, ఇప్పుడు అసెంబ్లీ నియోజకవర్గం వారీగా అభివృద్ధి సాధనకు దార్శనిక పత్రాలను రూపొందించాలని సంకల్పించింది. దీనిలో భాగంగా ఆయా నియోజకవర్గాల పరిధిలో అందుబాటులో వున్న వనరులను వినియోగించుకొని, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఆయా శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధుల సూచనలు, సలహాలతో నియోజకవర్గ

..మిగతా 2లో

## విద్యార్థులు మరింత విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

పార్వతీపురం, మార్చి 11, మేజర్ న్యూస్ :

విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలకు వెళ్లే విద్యార్థులందరూ తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అభిలషించారు. జిల్లా విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన బస్సు

..మిగతా 2లో




## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలి

### ప్రతి జనసైనికుడి ఇంటి పై పార్టీ జెండా ఎగురవేయాలి

### : జనసేన నేత గురాన అయ్యలు

విజయనగరం బ్యూరో , మార్చి11, మేజర్ న్యూస్ :

ఈ నెల 14 న పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని జనసేన నేత గురాన అయ్యలు పిలుపునిచ్చారు. మంగళవారం గురాన అయ్యలు కార్యాలయం లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ..జన సైనికులకు పార్టీ జెండాలు పంపిణీ

..మిగతా 2లో



## చెత్త నుండి సంపద దిశగా విశాఖను అభివృద్ధి పరచండి

### స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేయండి - స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్



విశాఖపట్నం, మార్చి 11, మేజర్ న్యూస్ :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ గా అభివృద్ధి చేయుటకు స్వచ్ఛతా ఉద్యమాన్ని చేపట్టారని, అ దిశగా ప్రతి మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర డే" కార్యక్రమాలను నిర్వహించడం జరుగుచున్నవని, మార్చి 15వ తేదీ శనివారం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణ ఇతివృతంగా జరగబోవు స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారిని భాగస్వామ్యం చేయాలని , చెత్త నుండి సంపద దిశగా విశాఖను అభివృద్ధి పరచాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ జీవీఎంసీ అధికారులకు ఆదేశించారు. మంగళవారం ఆయన జీవీఎంసీ కార్పొరేటర్లు ,అధికారులతో కలిసి జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో స్వచ్ఛ విశాఖ కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ముందుగా జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి. నరేష్ కుమార్ వివరించిన వేస్ట్ మేనేజ్మెంట్, పారిశుధ్య పనుల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, వ్యర్థాల విభజన, సేకరణ, తరలింపు పనితీరును, నీటి సరఫరా విభాగం ప్రాజెక్టు పర్యవేక్షక ఇంజనీర్ కె వి యన్ రవి యు జి డి సివరేజ్ నెట్వర్క్ కవరేజ్, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్వహణ తదితర అంశాలపై వివరించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ను స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ తిలకించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారిని భాగస్వామ్యం చేయాలని, ఈ కార్యక్రమాలకై ప్రత్యేకంగా ప్రతి డిపార్ట్మెంట్ నుండి జిల్లా స్థాయిలో నోడల్ అధికారులను కూడా ఏర్పాటు

..మిగతా 2లో






## వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు

విజయనగరం కార్పొరేషన్, మార్చి 11, మేజర్ న్యూస్:

వేసవికాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా మంగళవారం ఆంధ్ర జలాశయం నుండి నీటిని విడుదల చేయించినట్లు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య తెలిపారు. ఆయన ఆదేశాలతో ఈఈ టి. రాయల్ బాబు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు ఆంధ్ర ప్రాజెక్టు వద్దకు వెళ్లి, అక్కడ విడుదలవుతున్న నీటి ప్రక్రియను పరిశీలించారు. ఆంధ్ర ప్రాజెక్టు గేట్ నెంబర్ 2 నుండి ఈ మేరకు నీటిని విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ బిఆర్ అంబేద్కర్ సూచనలతో ఇరిగేషన్ అధికారులతో సంప్రదింపులు జరిపి ప్రతి ఏడాది వలె ఈసారి కూడా నీటి విడుదలకు చొరవ చూపాలని కోరగా, అందుకు తగ్గ ఏర్పాట్లు చేపట్టారు. ఆంధ్ర జలాశయం నుండి నేరుగా మర్రివలస, పిట్టాడ, మెంటాడ, గజపతినగరం, డోలపేట, జీవపేట మీదుగా మొత్తం 40 కిలోమీటర్లు ప్రవహించి నెల్లిమర్ల వద్దనున్న చంపావతి నది వాటర్ ప్రాజెక్ట్ వద్దకు చేరుతుంది. అక్కడ ఎన్ ఫిల్ట్రేషన్ ఊటబావుల వద్ద నుండి నెల్లిమర్ల మాస్టర్ పంప్ హౌస్ ద్వారా విజయనగరం నగరపాలక సంస్థకు నీటి పంపిణీ జరుగుతుందని కమిషనర్ పల్లి నల్లనయ్య ఈ సందర్భంగా తెలిపారు. ఆంధ్ర నుండి నెల్లిమర్ల వద్దకు నీరు చేరేందుకు సుమారు వారం రోజులు కాలవ్యవధి పడుతుందని తెలిపారు. వేసవిలో కూడా నగర ప్రజలకు యధావిధిగా మంచినీటి సరఫరా చేసేందుకు అన్ని విధాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజలు కూడా నీటిని వృధా చేయకుండా అవసరమైన నీటిని మాత్రమే వినియోగించుకుని ఆన్ ఆఫ్ స్విచ్ లను విధిగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

## జిల్లా అభివృద్ధి లక్ష్యాలను పూర్తి చేయాలి

శ్రీకాకుళం, మార్చి 11, మేజర్ న్యూస్:

"ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి అన్ని పనులను వేగవంతంగా పూర్తి చేయాలి" అని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో రెవెన్యూ, గ్రామ సచివాలయం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, గృహ నిర్మాణం, పారిశుద్ధ్యం, అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు వంటి అంశాలపై చర్చించారు. "పల్లె పండుగ పనులను త్వరగా పూర్తి చేయాలి. ఉపాధి హామీ పథకం కింద పని దినాలను పెంచాలి. గృహ నిర్మాణాల పురోగతిని వేగవంతం చేయాలి. కాలువలు, చెత్త కుప్పల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర సాధనకు కృషి చేయాలి. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపరచాలి. కాలానుగుణ




వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి. పిజిఆర్ఎస్ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి. చెత్త నుంచి సంపద షెడ్ల నిర్మాణం పూర్తి చేయని 200 పంచాయతీలు వివరణ ఇవ్వాలి" అని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. "రెవెన్యూ సదస్సులు, రీసర్వే-ఫిర్యాదులు, ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ, ల్యాండ్ బ్యాంక్, కోర్టు కేసులు, వక్ఫ్ ఆస్తుల సర్వే వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి. ఇంటి నుండి పని, పి4 సర్వే, ఎంఎస్ఎమ్ఈ సర్వే తదితర అంశాలపై ఆయా అధికారులు సమగ్ర వివరాలు అందించాలి" అని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షకు ప్రత్యేక ఉప కలెక్టర్ పద్మావతి, జడ్పీ సీఈఓ శ్రీధర్ రాజా, సీపీవో ప్రసన్నలక్ష్మి, డిపీవో భారతి సౌజన్య, వ్యవసాయ శాఖ అధికారి కోరాడ త్రినాధ స్వామి, ఐసిడిఎస్ పీడి బి.శాంతి శ్రీ, డ్వామా పీడీ సుధాకర్, ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ కృష్ణమూర్తి, హౌసింగ్ పీడీ నగేష్, జిల్లాలోని ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, జిల్లా, మండల స్థాయి అధికారులు, తదితరులు హాజరయ్యారు.



## అసెంబ్లీ నియోజకవర్గ దార్శనిక పత్రాల

# రూపకల్పనపై కసరత్తు

ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని బస్సుకు జెండా ఊపి లాంచనంగా ప్రారంభించారు. గతంలో జిల్లాలో నిర్వహించిన విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులందరూ తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకునేలా విశాఖపట్నంలోని కంచరపాలెంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ఆర్ కె బీచ్ వద్ద గల ఐఎన్ఎస్ కుర్సురా సబ్ మెరైన్ మ్యూజియం, ఎయిర్ క్రాఫ్ట్ మ్యూజియం, ఆర్కియాలజీ మ్యూజియంలను సందర్శించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులందరూ ఆయా ప్రాంతాల్లో కొత్త విషయాలను తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందని, ఆ విధంగా తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని, భవిష్యత్తులో మరిన్ని అద్భుతాలకు నాంధి పలకాలని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేసారు. మండలానికి మూడు పాఠశాలలు చొప్పున జిల్లాలోని 15 మండలాల నుంచి 45 మంది విద్యార్థులు ఈ విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలకు బయలుదేరినట్లు జిల్లా విద్యా శాఖాధికారి డా.ఎన్.తిరుపతి నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## అసెంబ్లీ నియోజకవర్గ దార్శనిక పత్రాల

# రూపకల్పనపై కసరత్తు

(మొదటి పేజీ నుంచి)

అభివృద్ధికి దార్శనిక పత్రాలను రూపొందించేందుకు కసరత్తును ప్రారంభించింది. నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికల రూపొందించడంలో భాగంగా జిల్లాలోని మంత్రులు, ఎంపిలు, శాసనసభ్యులు, మండలి సభ్యులు, జెడ్పీ ఛైర్మన్, కార్పొరేషన్‌ల ఛైర్మన్‌లు, ఇతర ప్రజాప్రతినిధుల సూచనలు, సలహాలు స్వీకరించేందుకు మార్చి 15వ తేదీన కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు ఒక సమావేశం నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ వెల్లడించారు. వీరితోపాటు వివిధ రంగాలకు చెందిన నిపుణులు, జిల్లా అభివృద్ధిలో భాగస్వాములైన అన్ని వర్గాల నుంచి సూచనలు స్వీకరించిన మీదట వీటన్నింటినీ క్రోడీకరించి ఒక సమగ్ర దార్శనిక పత్రాన్ని రూపొందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాల మేరకు ప్రతి ఏటా 15శాతంకు మించిన వృద్ధిరేటు సాధించే రీతిలో యీ ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలు, పారిశ్రామిక, సేవా రంగాలపై ప్రధానంగా దృష్టి సారించి మౌళిక వసతులు మెరుగుపరచడం, ఆర్థికవృద్ధిని తద్వారా సుస్థిర అభివృద్ధిని సాధించడం లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించనున్నట్టు పేర్కొన్నారు. వృద్ధిరేటను సాధించడంలో వున్న అవరోధాలు వంటి అంశాలను యీ సమావేశంలో చర్చించి వాటిని అధిగమించేందుకు పరిష్కారాలను కనుగొనే దిశగా సమావేశంలో చర్చిస్తారని తెలిపారు.

## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభను

# విజయవంతం చేయాలి

(మొదటి పేజీ నుంచి)

చేశారు...ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ ఆవిర్భావ దినోత్సవాన్ని పురష్కరించుకుని ప్రతి జనసైనికుడి ఇంటి పై పార్టీ జెండా ఎగురవేయాలని సూచించారు..తన కార్యాలయంలో పార్టీ జెండాలు అందుబాటులో వున్నాయని తెలియజేశారు...విజయనగరం నియోజకవర్గం నుండి 6 బస్సులు , 50 కార్లు ద్వారా జనసైనికులు, వీర మహిళలు ఆవిర్భావ సభకి బయలదేరుతున్నారని తెలియజేశారు. పార్టీ లో ఎలాంటి గ్రూప్ లు లేవన్నారు...విజయనగరంలో జరిగిన సన్నాహక సభకి సమాచారం లేకపోవడం,అదే రోజు కాకినాడలో లాజిస్టిక్స్ కమిటీ మీటింగ్ వుండటంతో... సన్నాహక సభకి తాను హాజరుకాలేకపోయానని వివరణ ఇచ్చేరు...తనకి ఎలాంటి గ్రూప్ తో సంబంధం లేదన్నారు...కేవలం తనది పవన్ కళ్యాణ్ గ్రూప్ మాత్రమేనన్నారు...అధినేత, పార్టీ పెద్దల సూచనల మేరకు పార్టీ ని బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని తెలియజేశారు.

## చెత్త నుండి సంపద దిశగా విశాఖను అభివృద్ధి పరచండి

(మొదటి పేజీ నుంచి)

చేయడమైనదన్నారు. విశాఖ నగరంలో వేస్ట్ మేనేజ్మెంట్, పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని, భవిష్యత్తు కార్యాచరణ దిశగా సస్టైనబుల్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రామాణికంగా 3%=% సెంటర్ లను పూర్తి స్థాయిలో నిర్వహించాలన్నారు. ఈ-వేస్ట్, పేపర్, ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం ద్వారా ఆర్థిక అభివృద్ధిని పెంచుకోవచ్చన్నారు. సి అండ్ డి వేస్ట్ ప్లాంట్ ను వినియోగంలోనికి తీసుకురావాలన్నారు. ఇంటింటి నుండి విభజించిన వ్యర్థాల సేకరణ, వాహనాల ద్వారా తరలింపు, వాటి బరువు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని, అలాగే మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ (ఎం ఆర్ ఎఫ్) కేంద్రాలను ప్రారంభించాలని, నగరంలో పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా విశాఖ నగరం మరింత సుందరంగా అభివృద్ధి చెందడమే కాకుండా ఇతర రాష్ట్రాలు, దేశాల నుండి పెట్టుబడులు వచ్చి రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం పరిశుభ్రతతో నిర్వహించాలని లేకపోతే ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతుందని, పారిశుధ్య నిర్వహణ పనులకు, అపరిశుభ్ర ప్రదేశాలను గుర్తించేందుకు ప్రత్యేకంగా డ్రోన్ సర్వేల ప్రక్రియకు ప్రణాళికలను చేపట్టాలని అదనపు కమిషనర్ సోమన్నారాయణకు చైర్మన్ సూచించారు. లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ దిశగా 3 సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల కొరకు, మొబైల్ టాయిలెట్లు, బాతింగ్ క్యూబికల్స్, అదనంగా పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు కొరకు ప్రణాళికలను చేపట్టామన్నారు . నగరంలో ఉన్న ప్రజా మరుగుదొడ్లను మెరుగుపరచాలని, అదనపు మరుగుదొడ్ల కొరకు ప్రతిపాదనలను సమర్పించాలని ప్రధాన వైద్యాధికారికి చైర్మన్ ఆదేశించారు. నిత్యం జిందాల్ పవర్ ప్లాంట్ నుండి వస్తున్న ఎంత యాష్ ను ల్యాండ్ ఫిల్ చేస్తున్నారని ఆ సంస్థ ప్రతినిధి సతీష్ ను అడిగి తెలుసుకుని, సైంటిఫిక్ ల్యాండ్ ఫిల్ పై ప్రత్యేక పర్యవేక్షణ జరపాలని ప్రధాన ఇంజనీర్ శివ ప్రసాదరాజుకు చైర్మన్ ఆదేశించారు. అనంతరం గాజువాక గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ వలన ఆ ప్రాంత ప్రజల ఆరోగ్యాలకు ముప్పు కలుగుతున్నందున అక్కడ నుండి తరలించాలని కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు చైర్మన్ ను కోరగా, "డంప్ యార్డ్ ఫ్రీ స్టేట్" గా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రణాళికలను చేపడుతున్నారని, డంప్ యార్డ్ ప్రాంతాలు అన్నిటిని కూడా గ్రీన్ స్పేస్ లు గా పచ్చదనంతో మలిచేందుకు రానున్న రోజుల్లో ప్రక్రియ జరుగనున్నదని చైర్మన్ తెలిపారు. దేశంలోనే 4వ పరిశుభ్ర నగరంగా ఉన్న విశాఖ నగరాన్ని 2024 స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకింగ్లో ప్రథమ స్థానం సాధనకు ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, ముఖ్యంగా ప్రజలు సహకరించాలని, జివిఎంసి యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని చైర్మన్ విజ్ఞప్తి చేశారు. అనంతరం పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం టౌన్ కొత్త రోడ్డు వద్ద ఉన్న సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను, ల్యాబ్ ను పరిశీలించి శుద్ధి చేసిన నీటిని తనిఖీ చేసారు. అనంతరం కాపులుప్పాడ డంపింగ్ యార్డులో నున్న జిందాల్ పవర్ ప్లాంట్ ను పరిశీలించిన అనంతరం పవర్ పాయింట్ ద్వారా జిందాల్ ప్రతినిధులు వివరించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బయోమైనింగ్ యార్డులో సుమారు 8 ఎకరాల్లో 4000 పండ్ల మొక్కలతో ప్రారంభించిన స్థలంలో చైర్మన్ మొక్కలను నాటి ఈ ప్రదేశం కాలుష్య నివారణకు దిక్సూచిగా, పచ్చదనాన్ని పెంపొందిస్తూ రాష్ట్రానికి ఆదర్శంగా ఈ బయోమైనింగ్ యార్డ్ గ్రీన్ స్పేస్ గా నిలిచిందని ప్రశంసించారు. ఈ కార్యక్రమాలలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జునరావు,టిడిపి ఫ్లోర్ లీడర్ పీల శ్రీనివాసరావు జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ బిశెట్టి వసంత లక్ష్మి, బిజెపి ఫ్లోర్ లీడర్ గంకల కవిత, పలువురు కార్పొరేటర్లు, జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ,, పర్యవేక్షక ఇంజనీర్లు, డిడిహెచ్ ఎం.దామోదర రావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయ వైద్యాధికారులు, శానిటరీ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేనంటే.. నేనే!

## విశాఖలో డిప్యూటీ మేయర్ల క్యూ- ఎవరికి వారే అధిష్టానంతో చర్చలు..



గంధం శ్రీను



గొలగాని మంగవేణి



మహ్మద్ సాధిక్



దల్లి గోవిందరెడ్డి

(సూర్య ప్రతినిధి -విశాఖపట్నం)

మేయర్‌గా ఇప్పటికే కార్పొరేటర్ పీలా శ్రీను తన కర్చీఫ్ వేసేశారు. అయితే కూటమి పార్టీల్లో గాజుగ్లాసుపై గెలిచిన అభ్యర్థులకే మేయర్ పదవినివ్వాలంటూ విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ వంటి వారు అధిష్టానం ముందు ప్రతిపాదన పెట్టినట్టు తెలిసింది. ఇదిలా ఉంటే తమకు డిప్యూటీ కావాలంటే..నాకే డిప్యూటీ కావాలంటూ పలువురు ఆశావహులు క్యూ కడుతుండడం ఇప్పుడు విశాఖలో చర్చనీయాంశమైంది. వాస్తవానికి ఒక మేయర్ సీటుతో పాటు రెండు డిప్యూటీ మేయర్ల పదవులు జీవీఎంసీలో ఉండగా ఎవరికి వారే తామంటే తామంటూ పదవుల కోసం వెంపర్లాడుతున్నారు. ఈ నెల 18దాటాక మేయర్‌ను అవిశ్వాస తీర్మానం అమలు చేసి గద్దెనెక్కేందుకు టీడీపీ వ్యూహాల్ని పదునెక్కించింది. ఇదిలా ఉంటే డిప్యూటీ మేయర్ పోస్టు కావాలంటూ ఇప్పటికే 18వ వార్డు కార్పొరేటర్ గొలగాని మంగవేణి కోరుకుంటున్నట్టు తెలిసింది. ఆమె భర్త గొలగాని పోలారావుకు స్థానికంగా మంచి పట్టుంది అంటూ ఎద్దేవా చేశారు.

**ఎవరు మేయర్?**

విశాఖ మేయర్ పదవి తమకు కావాలంటే తమకు కావాలంటూ కూటమిలోని టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు కలలు కంటున్నారు. ఈ ఎన్నికల్లో విశాఖలో టీడీపీ నిలబడిదంటే అందుకు కారణం ఇక్కడి జనసేనేనంటూ నేతలు కొత్త రాగం పాడుతున్నారు. అందువల్ల టీటీపీ కంటే జనసేన నేతలకే మేయర్ పదవి కావాలంటూ పట్టుబడుతున్నారు. ఇదిలా ఉంటే టీడీపీ కార్పొరేటర్ పీలా శ్రీనుకే మేయర్ పదవి వరిస్తుందని అంతా చెబుతుండగా, ఆయన పేరును ఇప్పటి వరకు ఏ ఒక్క కార్పొరేటర్ కూడా ప్రతిపాదించకపోవడం గమనార్హం. దీంతో డిప్యూటీ మేయర్ పదవి దాదాపు టీడీపీ కాకుండా గాజుగ్లాసు గుర్తుపై గెలిచిన వారికే ఉంటుందని నేతలు ఎదురు చూస్తున్నారు.

**డిప్యూటీ మేయర్లకు క్యూ**

మేయర్ పదవితో పాటు రెండు డిప్యూటీ మేయర్ల పదవి కూడా తమకే కావాలంటూ విశాఖలోని జనసేన పార్టీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. అలా కాదంటే మేయర్ పదవి టీడీపీకి ఇచ్చేస్తే తమకు కచ్చితంగా రెండు డెప్యూటీ మేయర్ పదవుల్ని తమకే ఇవ్వాలంటూ జనసేన ఇప్పటికే అల్టిమేటం జారీ చేసినట్టు తెలిసింది. ఇదిలా ఉంటే డిప్యూటీ మేయర్లకు ఇప్పటికే తమకు పదవి కావాలంటే తమక కావాలంటూ ఆశావహులు క్యూ కడుతున్నారు. మేయర్ పదవి ఎవరికిచ్చినా తమకు ఇబ్బంది లేదని, డిప్యూటీ కావాలంటూ నేతలు అధిష్టానం చుట్టూ తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ తరఫున 18వ వార్డు కార్పొరేటర్ గొలగాని మంగవేణిని డిప్యూటీ మేయర్ చేయాలంటూ ఇప్పటికే ప్రతిపాదనలు వెళ్లాయని తెలిసింది. ఆమె భర్త పోలారావు విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడికి అత్యంత సన్నిహితుడిగా పేరొందారు. ఈ పరిచయాల్ని దృష్టిలో పెట్టుకుని మంగవేణికి డిప్యూటీ ఇవ్వాలన్నది వారి వాదనగా తెలుస్తోంది. అదే విధంగా 39వ వార్డు కార్పొరేటర్ మహ్మద్ షాదిక్ కూడా తనకు డిప్యూటీ ఇవ్వాలని పట్టుబడుతున్నారు. విశాఖ దక్షిణ నియోజక వర్గానికి తాను ఎమ్మెల్యే సీటు వదులుకున్నానని, అందుకే ముస్లిం మైనార్టీ కోటా కింద తనకు డిప్యూటీ ఇవ్వాలంటూ షాదిక్ డిమాండ్ చేస్తున్నారు. అదే విధంగా 76వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు కూడా ఈ పదవికి పోటీ పడుతున్నారు. అదే విధంగా జనసేన పార్టీ తరఫున అనేక పోరాటాలకు దిగిన 64వ వార్డు కార్పొరేటర్ దల్లి గోవింద రెడ్డి కూడా ఈ సీటును ఆశిస్తున్నారు. మరోవైపు కౌన్సిల్‌లోనూ ఆయన తన గళం గట్టిగా వినిపించిన సందర్భాలున్నాయి. అందుకే జనసేన పార్టీ తరఫున ఆయనకు డిప్యూటీ మేయర్ పదవినివ్వాలంటూ నేతలు ఇప్పటికే జనసేనాని పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకు వెళ్లినట్టు తెలిసింది.

# నారీ శక్తితో మరింత పురోభివృద్ధి

## బీపీఎంఎస్ ఫెడరేషన్ ఉప ప్రధాన కార్యదర్శి పుట్టా విద్యా సాగర్



విశాఖపట్నం, మార్చి 11, మేజర్‌న్యూస్

పారిశ్రామిక రక్షణ సాంకేతిక రంగాలలో నారీ శక్తిని పెంచడం వల్ల ఉత్పత్తి రంగంలో మరింత పురోభివృద్ధి సాధ్యం అవుతోందని భారతీయ మజ్దూర్ సం (బీఎంఎస్ ) అనుబంధ భారతీయ ప్రతిరక్షా మజ్దూర్ సంఘ్ (బీపీఎంఎస్ ) ఫెడరేషన్ ఉప ప్రధాన కార్యదర్శి పుట్టా విద్యా సాగర్ అన్నారు. ఇండియన్ నేవీ సివిలియన్ మజ్దూర్ సంఘ్ (ఐ యన్ సీ ఎం యస్ ) యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం నేవల్ డాకుయార్డ్ లో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధి గా హాజరై ప్రసంగిస్తూ స్త్రీలు సహనశీలులు కార్యశీలులు మాత్రమే కాదు శక్తి స్వరూపాలని అన్నారు. నారీ శక్తిని అన్ని రంగాల్లో ప్రోత్యహించడం ద్వారా దేశంలో మహిళా సాధికారతకు ప్రభుత్వాలు పెద్ద పీట వేయాలని కోరారు. దైనందిన జీవితంలో స్త్రీ ల సహకార లేమిని ఊహించలేమని పారిశ్రామిక ఆర్థిక రాజకీయ పరిపాలనా రంగాలలో పురుషులు తో సమానంగా అవకాశలు కల్పించడం ద్వారా పారిశ్రామిక పురోభివృద్ధికి ప్రభుత్వాలు పాటు పడాలన్నారు. మహిళల హక్కులు పరిరక్షిచినప్పుడే దేశం సుభిక్ష్యంగా ఉంటుందన్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్.రాజేష్ మాట్లాడుతూ తూర్పు నావికా దళ పరిధిలో పని చేస్తున్న మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్క రించేదుకు తమ యూనియన్ కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ క్వాలిటీ సర్కిల్స్ పోటీ ల్లో ప్రతిభ కనబరచిన ముగ్గురు మహిళా ఉద్యోగినులు తో పాటు డాక్యార్డ్ ఉమెన్స్ ఫారం కు చెందిన పలువురు ఉద్యోగినులను ఐయన్ సి యమ్ యస్ యూనియన్ నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమం లో ఐఎన్‌సిఎంఎస్ గుర్తింపు యూనియన్ గౌరవ అధ్యక్షుడు పైలా దేముడు నాయుడు కోశాధికారి పి. సురేష్ వర్క్స్ కమిటీ సభ్యులు రెడ్డిపల్లి యోగిత ఉమా మహేష్ శ్రీనివాస్ జె సి యమ్ సభ్యులు బి. శివ కాసు బాబు సీ హెచ్. ల క్ష, సీ హేచ్. లక్ష్మన్ జిల్లా బి ఏం ఎస్ ఉపాధ్యక్షుడు చింతాడ రమణ తదితర యూనియన్ నాయకులు ఉమెన్స్ ఫోరమ్ సభ్యులు అధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు హాజరయ్యారు.



# రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోయిన వారు..

## టిడిఆర్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోండి - - జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకర రావు

విశాఖపట్నం, మార్చి 11, మేజర్‌న్యూస్

మహా విశాఖ నగరపాలక సంస్థ పరిధిలో రోడ్డు విస్తరణలో స్థలాన్ని కోల్పోయినవారు టీడీఆర్ పోర్టల్‌లో సిటిజన్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొని, యూజర్ వేలిడేషన్ కొరకు ఆధార్ కాపీ, యూసర్ రిజిస్ట్రేషన్ ఫారంతో పాటు తమ దరఖాస్తు సమర్పించాల్సిందింగా జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకరరావు ఓ ప్రకటనలో కోరారు. యూజర్ వేలిడేషన్ పూర్తయిన పిదప, రోడ్డు విస్తరణలో స్థలము కోల్పోయినవారు, వారి పూర్తి యాజమాన్య హక్కు వివరములు టీడీఆర్ పోర్టల్ నందు నమోదు చేసుకోవలసినదిగా కోరడమైనదన్నారు. అలా నమోదు చేసుకున్న తదుపరి, నిబంధనలు ప్రకారము సదరు దరఖాస్తు పరిశీలించి టీడీఆర్ ఇచ్చు విషయమై తదుపరి చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ అంశంపై ఏ విధమైన సహకారం కావాల్సినా.. సంబంధిత జోనల్ కార్యాలయాలలో వున్న అసిస్టెంట్ సిటీ ప్లానర్లను, జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలోని డిప్యూటీ సిటీ ప్లానర్‌లను సంప్రదించవలసిందిగా ఆయన ప్రజలకు తెలియజేశారు..

## ఎస్ డబ్ల్యుపి సి షెడ్లు పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### - ఎంపీడీవో ఎస్ రామకృష్ణ



**బాడంగి, మార్చి 11, మేజర్ న్యూస్:**

మండలంలో గల ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లు పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు మంగళవారం ఆయన పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ ఆదేశాలతో మండలం లోని అన్ని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను అభివృద్ధి చేసే దశలో పర్యవేక్షణలో భాగంగా భీమవరం ఎస్ డబ్ల్యు పి సి షెడ్ ను పరిశీలించి షెడ్ చుట్టూ కంచె వేయించి మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని అన్ని ఎస్ డబ్ల్యు పి సి షేడ్స్ కచ్చితంగా పని చేయాలని గ్రామ పంచాయతీ కి కేటాయించిన హరిత రాయబారులు( క్లాప్ మిత్ర) అందరూ ఈ కేంద్రాలకు ఊరిలో తయారు అవుతున్న చెత్తను తీసుకువచ్చి మంచి ఎరువు తయారు చేసే దిశగా పని చేసి సంపద కేంద్రాలుగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు పంచాయతీ కార్యదర్శులు వీటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించి కావలసిన వనరులు సమకూర్చే దిశ గా పని చేయాలని అన్నారు ఈ కార్యక్రమం లో ఆయన తో పాటు గ్రామ పంచాయతీ ఆఫీసర్ సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి బంగారు బాబు పాల్గొన్నారు.

## పరీక్ష సహాయకులకు ఘన సత్కారం



**బాడంగి, మార్చి 11, మేజర్ న్యూస్:**

బాడంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 8,9 వ తరగతి విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరువుతున్న 18 మంది దివ్యాంగ విద్యార్థులకు పరీక్షలు రాయటంలో స్క్రైబ్ గా వ్యవహరించిన జె వందన, ఎన్ స్నేహిత,కె అరుణ, ఏ ప్రియాంక, పూజిత, విజయలక్ష్మి, లవకుమార్, సాహితి, తేజ్కిరణ్, కోమలి, శ్రీహితలను మంగళవారం బాడంగి ఎంపీటీసీ సభ్యులు దేవరాపల్లి శ్రీనివాసరావు, హెచ్ఎం సత్యన్నారాయణ ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగాఎంపీటీసి మాట్లాడుతూ విద్యార్థులందరూ చిన్నప్పటినుండే సామాజిక సేవ, అవసరం ఉన్నవారికి ఆదుకోవటంలో ముందుండాలని దివ్యాంగులకు సేవచేస్తే విశ్వమామావులకు సేవచేసినట్టే అని ఇదే పాఠశాలలో పదో తరగతి చదివి ఇంటర్మీడియట్ కూడా దివ్యాంగులు చదవడం చాలా గొప్ప విషయమని ఈ స్థాయికి రావటంలో సహకరించిన ప్రత్యేక ఉపాధ్యాయులు కొల్లి ఈశ్వరరావుని తల్లిదండ్రులును అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,జూనియర్ సహాయకులు తెంటు రాము,దివ్యాంగ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జగన్ యువతపోరు పిలుపు హాస్యాస్పదం

**విజయనగరం టౌన్ , మార్చి11, మేజర్ న్యూస్ :**



గత అయిదేళ్ళు ఫీజులు సక్రమంగా ఇవ్వకుండా అనేక రకాలుగా విద్యార్థులను ఇబ్బంది పెట్టిన జగన్ రెడ్డి యువత పోరు కి పిలుపు ఇవ్వడం హాస్యాస్పదం అని తెలుగు యువత అధ్యక్షుడు వేమలి చైతన్య బాబు అన్నారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు..వైయస్ఆర్సీపీ ప్రభుత్వం గతంలో ఉన్న ఫీజు రీఇంబెర్స్మెంట్ విధానాన్ని మాత్రమే విద్యా దీవెన గా మార్చారు తప్ప చేసిందేమీ లేదని అన్నారు. 2014-19 వరకు 16 లక్షల మంది విద్యార్థులకు తెలుగుదేశం ప్రభుత్వం ఫీజు రీఇంబెర్స్మెంట్ ఇస్తే జగన్ రెడ్డి పాలనలో కేవలం 9 లక్షల మందికే లబ్ధి చేకూర్చి 7 లక్షల మందిని వదిలేశారని అన్నారు. 2019 కు ముందు ప్రభుత్వమే ఫీజు కళాశాల లకు చెల్లించడం వలన విద్యార్థుల పై ఎటువంటి ఒత్తిడి లేదని, జగన్ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రుల అకౌంట్ కి డబ్బులు అని మార్చడం , అవి సకాలంలో ఇవ్వకపోవడం వలన విద్యార్థులను కళాశాల నుండి ఇంటికి పంపే పరిస్థితి, పరీక్షలు వ్రాయడానికి కి కూడా అనుమతి ఇవ్వని పరిస్థితి గత ప్రభుత్వంలో ఏర్పడిందని అన్నారు. వైయస్సార్సీపీ చేపట్టనున్న ఫీజు పోరులో విదార్థులకు ఎగ్గొట్టిన నాలుగు విడతల ఫీజుతో పాటు, జగన్ రెడ్డి పెట్టిన బకాయిలు ఫీజు రీఇంబెర్స్మెంట్ కి 2832 కోట్లు, వసతి దీవెన కి 989 కోట్లు, పీజీ ఫీజు రీఇంబెర్స్మెంట్ కి 450 కోట్లు మొత్తంగా 4221 కోట్లు కోసం చెప్పాలని అన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం రూ. 788 కోట్ల ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేసిందనీ, వివిధ కళాశాలల్లో నిలిచిపోయిన సర్టిఫికెట్లను విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకున్నదని అన్నారు.

## వేసవిలో తాగునీటి ఇక్కట్లు లేకుండా చూడండి



**విజయనగరం టౌన్ , మార్చి11 , మేజర్ న్యూస్ :**

రానున్న వేసవిలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు తాగునీటి ఇక్కట్లు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ ని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు మంగళవారం కలెక్టర్ ని కలసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ప్రతి గ్రామంలో జిల్లా పరిషత్,పంచాయితీ ల అద్వర్యం లో గతంలో వేసిన గొట్టపు బావులు పనిచెయ్యక రిపేరుల్లో ఉన్నాయని వాటిని తక్షణమే రిపేరు చేసి ప్రజలకు అందుబాటులో ఉం నెల్లిమర్ల నగరపంచాయతీ, రూరల్ మండలంలో ప్రభుత్వ స్థలాల్లో ఇళు ్ళ నిర్మించుకున్న వారు క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ పి సుదర్శనరావు పిలుపునిచ్చారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2019 అక్టోబర్ 15వ తేదీకి ముందు ఎటువంటి అభ్యంతరాలు లేని ప్రభుత్వ స్థలాల్లో ఇళ్ళు నిర్మించుకున్న వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అటువంటి వారు వార్డు, గ్రామ సచివాలయాల్లోనూ, మీసేవ కేంద్రాల్లోనూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను పరిశీలించి, విచారణ చేపట్టిన తర్వాత క్రమబద్ధీకరణ చేపడతామని తహసీల్దార్ పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వం జీఓ నంబర్ 30 జారీచేసిందని తహసీల్దార్ చెప్పారు.

## జనసేన ఆవిర్భావ దినోత్సవ సభ విజయవంతం చేయాలి



**నెల్లిమర్ల, మార్చి 11, మేజర్ న్యూస్:**

ఈనెల 14వ తేదీన పిఠాపురంలో నిర్వహించనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని ఆ పార్టీ నెల్లిమర్ల నగరపంచాయతీ నాయకులు జనా ప్రసాద్, అప్పికొండ రవికుమార్, రవ్వా నాని పిలుపునిచ్చారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో పార్టీ ఆవిర్భావ సభపై సన్నాహక సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ 2024 ఎన్నికల తర్వాత జరుగుతున్న పార్టీ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆధ్వర్యంలో సభకు అధిక సంఖ్యలో బయలుదేరాలని కోరారు. సమావేశంలో పార్టీ నాయకులు నల్లి చంద్రశేఖర్, ఎంఎం నాయుడు, మజ్జి రాంబాబు, పలిశెట్టి దొరబాబు, బంగారు శంకరరావు, భానుప్రకాష్, వాసు, శంకర్, చిన్న, పళని, రవి, భాష, కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి



**నెల్లిమర్ల, మార్చి 11, మేజర్ న్యూస్:**

నెల్లిమర్ల నగరపంచాయతీ, రూరల్ మండలంలో ప్రభుత్వ స్థలాల్లో ఇళ్ళు నిర్మించుకున్న వారు క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ పి సుదర్శనరావు పిలుపునిచ్చారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2019 అక్టోబర్ 15వ తేదీకి ముందు ఎటువంటి అభ్యంతరాలు లేని ప్రభుత్వ స్థలాల్లో ఇళ్ళు నిర్మించుకున్న వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అటువంటి వారు వార్డు, గ్రామ సచివాలయాల్లోనూ, మీసేవ కేంద్రాల్లోనూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను పరిశీలించి, విచారణ చేపట్టిన తర్వాత క్రమబద్ధీకరణ చేపడతామని తహసీల్దార్ పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వం జీఓ నంబర్ 30 జారీచేసిందని తహసీల్దార్ చెప్పారు

## ఉల్లాస్ కార్యక్రమం క్రింద నమోదైన వయోజనులకు 3 గంటల పరీక్ష

### -జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్



**విజయనగరం బ్యూరో, మార్చి 11 , మేజర్ న్యూస్:**

జిల్లాలో ఉల్లాస్ కార్యక్రమం క్రింద నమోదైన నిరక్షరాశ్యులైన వయోజనులకు 3 గంటల పరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. ఈ పరీక్ష ఈ నెల 23 న ఉదయం 10 గంటల నుండి 5 గంటల వరకు జరుగుతుందని, ఈ మధ్యలో ఏ 3 గంటలైనా అభ్యర్ధులు పరీక్షను రాయవచ్చునని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సుమారు 48 వేల మంది ఈ పరీక్ష రాయనున్నారని, అందుకోసం 875 పాఠశాలలను గుర్తించి పరీక్షా కేంద్రాల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మంగళవారం కలెక్టర్ తన ఛాంబర్లో ఉల్లాస్ (%ఖీూచీూ- టశీబఅ-ఱఅశీఱఖ్రీ శ్రీవతీఖఎ ఉ చీబఎవతీఖఎ-ూంంవంఎవ ఎవర%) పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల పై సమీక్షించారు. పరీక్షల నిర్వహణకు ఇన్విజిలేటర్లు గా జవాబు పత్రాన్ని మూల్యాంకనం చేయుటకు, అర్హత కలిగిన అంగన్వాడీ టీచర్లను నియమించాలని తెలిపారు. ఈ పరీక్షల పరిశీలకులుగా వెలుగు ఏ.పి.ఎం లను నియమించాలని, వీరు పరీక్ష అనంతరం జవాబు పత్రాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు, హాజరు పత్రాలు, మార్క్స్ అవార్డు షీట్ లు నిర్దేశిత ప్రోఫార్మ లో ఎక్సెల్ షీట్ లో అప్లోడ్ చేయాలనీ సూచించారు.ఈ సమావేశం లో వయోజన విద్య డి.డి. సోమేశ్వర రావు, ఐ.సి.డి.ఎస్ ఇంచార్జ్ పి.డి ప్రసన్న, డి.ఆర్.డి.ఏ ఏ.పి.డి సావిత్రి, వయోజన విద్య శాఖ ఏ.పి.ఓ ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా తోటపల్లి కాలువ నిర్మాణ పనులు



**పూసపాటిరేగ మార్చి 11, మేజర్ న్యూస్:**

తోటపల్లి ప్రధాన కాలువ నిర్మాణ పనులు సరే వేగంగా సాగుతున్నాయి. గత 12 ఏళ్ల కిందట తోటపల్లి బ్యారేజ్ నుంచి పాలకొండ, రాజాం, చీపురుపల్లి, గరివిడి, గుర్ల, నెల్లిమర్ల నియోజకవర్గంలోని శివారు మండలమైనా పూసపాటిరేగలో ప్రధాన కాలువ నిర్మాణ పనులు చేపట్టారు. పనులు పూర్తయ్యాక ట్రయల్ రన్ కింద ప్రధాన కాలువ ద్వారా సాగునీరును కూడా విడుదల చేశారు. అయితే మార్గ మధ్యలో కొన్నిచోట్ల ప్రధాన కాలువకు అవాంతరాలు ఏర్పడడంతో పనులు అప్పట్లో అసంపూర్తిగా నిలిచిపోయాయి. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రధాన కాలువతో పాటు పిల్ల కాలువల ద్వారా చెరువులకు సాగునీరును పంపేందుకు పనులు జరగకపోవడంతో సాగునీరు నిలిచిపోయింది. అసంపూర్తిగా ఉన్న పనుల నిమిత్తం వైకాపా ప్రభుత్వం మరమ్మత్తుల కింద ప్రత్యేక నిధులు కేటాయిస్తూ అప్పట్లో మంత్రులు శంకుస్థాపనలు చేసినప్పటికీ పనులు జరగకపోగా శిలాఫలకాలికే పరిమితమయ్యారు అన్న విమర్శలు అప్పట్లో రైతులు వ్యక్తం చేశారు. నిలిచిపోయిన కాలువ నిర్మాణ పనులు గత కొన్ని నెలలుగా సెరవేగంగా జరుగుతుండడంతో ఈ ఖరీఫ్ కాలానికి సాగునీరు అందుతుందన్న ఆశాభావాన్ని రైతులు వ్యక్తం చేస్తున్నారు. కరీఫ్ కి సాగునీరు విడుదల చేస్తే నెల్లిమర్ల నియోజకవర్గం లోని 13256 ఎకరాలకు సాగునీరు ఆయకట్టు భూములకు అందడమే కాకుండా ఏడాదికి మూడు పంటలు పండుతాయి అన్న ఆశలు రైతుల్లో వ్యక్తం అవుతున్నాయి.

## ఈనెల 20 బీసీ కార్పొరేషన్ రుణాలకు చివర తేదీ

### ఎంపీడీవో ఎస్ రామకృష్ణ

**బాడంగి, మార్చి 11, మేజర్ న్యూస్:**



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేదవారికి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో బీసీ కార్పొరేషన్ రుణాలను అమలు చేసిందని దీనికోసం ఈనెల 10వ తేదీ నుండి 20వ తేదీ లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు మంగళవారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా బీసీ కార్పొరేషన్ రుణాలు దరఖాస్తు కోసం ఆలస్యమైందని ఎన్నికలు ముగిసిన కారణంగా 18 సంవత్సరాలు నిండి 50 సంవత్సరాలు లోపు అర్హత కలిగిన వారందరూ బీసీ కార్పొరేషన్ రుణాలకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన అన్నారు తదుపరి ఈనెల 23 నుండి 26వ తేదీ వరకు స్క్రూట్ ని నిర్వహించడం జరుగుతుందని తదుపరి వెరిఫికేషన్ చేసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి లిస్టును కలెక్టర్ గారికి అందజేయడం జరుగుతుందని కావున అర్హత కలిగిన లబ్ధిదారులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు

## మెడిటేషన్ తో ఆత్మ కు శక్తి, అనుభూతి కలుగుతుంది:



**బొబ్బిలి, మార్చి 11: మేజర్ న్యూస్:**

ప్రజాపిత బ్రహ్మా కుమారీస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం పూర్వ నిర్వాహకులు దాదీ హృదయమోహినీ గారి 4 వ పుణ్య స్మృతి దినం సందర్భంగా కౌన్సిలర్ హేమలత గారు జ్యోతి వెలిగించి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి స్నేహ పుష్పా%శీ%జలి అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హృదయమోహినీ దాదీజీ ఈ సంస్థ కు అందించిన సేవలను కొనియాడారు.ఇక్కడ చాలా ప్రశాంతంగా ఉంది అని, మెడిటేషన్ లో ఆత్మకు శక్తి అనుభూతి కలుగుతుంది అని, స్త్రీలకు ఈ సంస్థ ఇస్తున్న గౌరవం చాలా గొప్ప విషయం అని తెలియజేశారు. హేమ కి ఈ సందర్భంగా బొబ్బిలి సంస్థ నిర్వాహకులు షాలువా తో సత్కారము చేసి ఈశ్వరీయ బహుమతి ప్రదానం చేశారు.

## మద్యాన్ని నియంత్రించడానికి కృషి చేయాలి:

### - ప్రజల ప్రాణాలు కాపాడాలని సిపిఎం పిలుపు:




**బొబ్బిలి, మార్చి 11: మేజర్ న్యూస్:**

మద్యాన్ని నియంత్రించి ప్రజల ప్రాణాలను కాపాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.శంకరరావు డిమాండ్ చేశారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వస్తే నాణ్యమైన మద్యాన్ని అందించి మద్యాన్ని నియంత్రిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఆచరణలో అమలు చేయడం లేదన్నారు. నాసిరకం మద్యాన్ని అమ్మడం వలన ప్రజలు అనారోగ్యం బారిన పడి ఆయా కుటుంబాలు రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైన్ షాపులను పెంచి ప్రధాన రహదారులు పక్కన పెట్టడం వలన ప్రమాదాలు జరిగి ప్రజలు మృత్యువాత పడుతున్నారన్నారు. మద్యం షాపులు ప్రైవేట్ వ్యాపారులకు ఇవ్వడం వలన సిండికేట్ గా మారి మద్యం ధరలు పెంచి గ్రామాల్లో బెల్ట్ షాపులకు విచ్చలవిడిగా మద్యాన్ని సరఫరా చేస్తున్నారని విమర్శించారు. మద్యాన్ని నియంత్రించాలని, నాణ్యమైన మద్యం సరఫరా చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో సీపీఎం చేసిన ప్రజా చైతన్య యాత్రలో బెల్ట్ షాపులు, నాసిరకం మద్యం, మద్యం ధరలపై ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. బెల్ట్ షాపులను పూర్తిగా నియంత్రించకపోతే ఎక్సైజ్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు యుగంధర్, శంకర్, గోపాల్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు




**నెల్లిమర్ల, మార్చి 11, మేజర్ న్యూస్:**

నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి చంద్రబాబు కాలనీలోని సర్వే నెంబరు 60 లో 1.17 ఎకరాల భూమి ప్రభుత్వానికి చెందినది అని కమిషనర్ అప్పలరాజు వెల్లడించారు. కమిషనర్ ఆదేశాల మేరకు నగరపంచాయతీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది మంగళవారం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. సదరు భూమిలో ఆక్రమణ దారులు, ఇళ్ల నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బీసీ కార్పొరేషన్ రుణాలు కుదరఖాస్తుస్వకరణ

**రామభద్రపురం మేజర్న్యూస్.**




ఈ డా ది బీసీ కార్పొరేషన్ రుణాలు కు మంజూరుకు లబ్ధిదారుల నుంచి దరఖాస్తుల స్వీకరిస్తున్నామని మండల అభివృద్ధి అధికారి రత్నం తెలిపారు ఈనెల 22వ తేదీ లోగా తమ దరఖాస్తు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు

## వైభవంగా తలారి అచ్చయమ్మ పేరంటాలు తీర్థం



**లక్కవరపుకోట మార్చి 11: మేజర్ న్యూస్:**

మండలములోని ఎల్ కోట తలారీ గ్రామం లో గల శ్రీ అచ్చాయమ్మ పేరంటాలు తీర్ధం సోమవారం వైభవంగా నిర్వహించారు మూడు రోజులు పాటు జరిగే ఈ తీర్ధం అధివారం ప్రారంభం కాగా అమ్మవారికి గ్రామస్థులు పసుపు కుంకుమలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు రెండవ రోజు జరిగే తీర్ధం సందర్బంగా జిల్లా స్థాయి గుర్రపు పందాలను నిర్వాహకులు ఏర్పాటు చేయగా మూడవ రోజు మంగళవారం యడ్ల బండి పరుగు పందాలు ఏర్పాటు చేసారు వీటిని చూసేందుకు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు అధిక శాతం లో తరలి వచ్చారు గ్రామ పెద్దలు మారోతి రామారావు గుమ్మడి ప్రసాద్ ఇతర పెద్దలు తీర్ధం ఏర్పాట్లను పర్యవేక్షించారు సోమవారం నిర్వహించిన గుర్రపు పందాలలో మొదటి బహుమతి తలారి సింగపూర్ సత్యన్నారాయణ శక్తీ గుర్రం రెండవ బహుమతి అలమండ శ్రీను రాజు కాళీ గుర్రం 3 వ బహుమతి సింగపూర్ సత్యన్నారాయణ జర్సీ గుర్రం గెలుచు కున్నాయి మిగిలిన గుర్రలు 4 5 6 బహుమతులు గెలుచుకున్నాయి మంగళ వారం నిర్వహించిన యడ్ల బండి పరుగు పందాలలో గెలుపొందిన వారికీ బహుమతులు అందజేశారు

## మొక్క జొన్న పంటపై రైతులు అవగాహన కలిగి ఉండాలి:

### -వ్యవసాయ శాఖ ఏడీ మజ్జి




**బొబ్బిలిరూరల్, మార్చి 11: మేజర్ న్యూస్:**

మొక్క జొన్న పంటపై రైతులు అవగాహన కలిగి ఉండాలని వ్యవసాయ శాఖ ఏడీ మజ్జి శ్యాం సుందర్ తెలిపారు.ఈ మేరకు కాసిందొరవలస మరియు రాజుపేట గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగినది. దీనిలో భాగముగా రబి పంట కాలములో వేసిన మొక్కజొన్న క్షేత్రాలను సందర్శించడం జరిగినది. ఇందులో రైతులకు ప్రధానంగా శాస్త్రీయంగా చేయవలసిన విధానం మరియు రైతు వారి విధానానికి తేడా రైతులకు వివరించి సకాలంలో కలుపు నివారణ చేపట్టుకుపోవడం వలన జరిగిన నష్టం అదే విధంగా మొక్కజొన్న పంటకు ఏ విధంగా తడులు పెట్టాలి నీటి యజమాన్యం ఏ విధంగా చేయాలనే దానిపై రైతుకు ప్రత్యక్షంగా చూపించడం జరిగినది. మొక్కజొన్న పంటకు ఎప్పుడు కూడా ఆర్ధల పంట కాబట్టి అతిగా నీటిని ఇచ్చిన మరేద నీటి ఎదురు గురైన దిగుబడులపై తేడా చూపిస్తుంది కావున సరైన సమయంలో సరైన మోతాదులో నీటి యజమాన్యాన్నిచేపట్టాలని వివరించడం జరిగింది. అలాగే ప్రస్తుతం వేసవికి వేసుకునేటువంటి అపరాలు లేదు నువ్వుల పంట కూడా రైతులుకు అవగాహన కల్పించడం జరిగినది. దీంతోపాటుగా ప్రస్తుతం బ్యాటరీస్ పేర్లు గాని తైవాన్స్ పేర్లు గాని అవసరమైన రైతులు వ్యవసాయ శాఖ సంప్రదించి రాయితీపై తీసుకోవాల్సిందిగా రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాసిందొర వలస గ్రామ వ్యవసాయ ఉద్యాన సహాయకురాలు గొర్లె వరలక్ష్మి కూడా పాల్గొనడం జరిగింది.

## ఘనంగా గ్రామంలోకి దాడి తల్లి అమ్మవారు:



**బొబ్బిలి మార్చి 11 మేజర్ న్యూస్:**

గొల్లపల్లి గ్రామంలో వెలిసినటువంటి 12 గ్రామాల ఇలవేల్పుల తల్లి శ్రీశ్రీశ్రీ దాడితల్లి అమ్మవారు పండుగను మే 4,5,6, తేదీలలో జరిపించుటకు పెద్దలు నిర్ణయించడం జరిగింది. ఈ పండుగ సందర్బంగా మార్చి 10వ తేదీ అనగా సోమవారం సాయంత్రం బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ శ్రీ సావు వెంకట మురళీకృష్ణ రావు మరియు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో గ్రామంలోకి అమ్మవారు తేవడం జరిగింది .ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత భారీ సంఖ్యలో పాల్గోని జయప్రదం చేసారు. ఉత్సవ కమిటీ సభ్యులు మండల జనార్దన్ రావు, వజ్జి రవికుమార్, సర్వసిద్ది సాయిహేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ లు రాజకీయ, ఆర్ధిక, సామాజికంగా అభివృద్ధి చెందాలి

### -తూర్పు కాపు ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ పాలవలస యసిస్విని కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గొట్టాపు



**విజయనగరం టౌన్, మార్చి 11, మేజర్ న్యూస్:**

బీసీలు రాజకీయంగా ఆర్ధికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలని కొప్పుల వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు, బీసీ కులాల ఐక్య వేదిక కన్వీనర్ గొట్టాపు చిన్నం నాయుడు ఆకాంక్షించారు. మంగళవారం తూర్పు కావు ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ పాలవలస యసిస్విని జన్మదిన వేడుకలను ఆయన హాజరయ్యారు. యసిస్విని కి పూల బుకే అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కులాలు అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ కులాలు రాజ్యాధికారం కోసం ఐక్యంగా ముందుకు నడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మంత్రి రమణ మూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మజ్జి అప్పారావు, జిల్లా అధ్యక్షులు అంబల్ల అప్పలనాయుడు, కోట్ల కృష్ణ, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతతో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### - విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,

**విజయనగరం క్రైమ్, మార్చి 11, మేజర్ న్యూస్:**

జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మార్చి 11న పరిశీలించి, అభివృద్ధి మరియు మరమ్మత్తు పనులను నాణ్యతతో



త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లా పోలీసు కార్యాలయ భవనంపై వర్షాలు కారణంగా వచ్చే లీకేజీలను నియంత్రించేందుకు చేపట్టిన మరమ్మత్తు పనులను జిల్లా ఎస్పీ పరిశీలించారు. వర్షపు నీరు స్లాబ్లోకి దిగి పోకుండా చేపట్టిన చర్యలను అధికారులను,టెక్నీషియన్స్ ను అడిగి తెలుసుకున్నారు. మరమ్మత్తు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులనుజిల్లా ఎస్పీ ఆదేశించారు. పోలీసు కార్యాలయం లోగల వీడియో కాన్ఫరెన్సులో చేపడుతున్న అభివృద్ధి పనులను జిల్లా ఎస్పీ పరిశీలించారు. వీడియో కాన్ఫరెన్సు హాలుకు సీలింగును ఏర్పాటు చేయాలని, ఇతర మరమ్మత్తు పనులను చేపట్టి, త్వరితగతిన వీడియో కాన్ఫరెన్సు హాలును వి.సి.లు నిర్వహించేందుకు అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు.అనంతరం, పోలీసు కార్యాలయ ప్రాంగణ పరిసరాలను పరిశీలించి, భవనం చుట్టూ కూడా అవసరమైన ప్రాంతాల్లో మరమ్మత్తులు చేయాలన్నారు. పోలీసు కార్యాలయ ప్రాంగణంలోగల కమాండ్ కంట్రోల్, కో-ఆపరేటివ్ బిల్డింగును కూడా జిల్లా ఎస్పీ పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో అమర్చిన సిసి కెమెరాలను కమాండు కంట్రోల్కుఅనుసంధానం చేయాలన్నారు. నేర నియంత్రణ, కేసుల చేధనకు సిసి ఫుటేజులను పెద్ద టివిల్లో పరిశీలించే విధంగా కమాండు కంట్రోల్ రూంలో పెద్ద ఎల్.ఈ.డి. టెలి విజన్లను ఏర్పాటు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.జిల్లా ఎస్పీ వెంట అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, డిపిఓ ఎఓ పి.శ్రీనివాసరావు, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, మహిళా పిఎస్ సిఐ ఈ.నర్సింహమూర్తి, రిజర్వు ఇన్స్పెక్టర్ఎన్.గోపాలనాయుడు, ఆర్ఎస్ఐ వర ప్రసాద్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి కన్యక పరమేశ్వరి విగ్రహం ఊరేగింపు

### -నేడు ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



**నెల్లిమర్ల, మార్చి 11, మేజర్ న్యూస్:**

నెల్లిమర్ల పట్టణంలోని ప్రధాన రహదారిలో నూతనంగా నిర్మించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవం కార్యక్రమం కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం 10.39 నిమిషాలకు ఆలయంలో కన్యకా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం 8.30 గంటలకు శిలామూర్తులతో కరదీపిక, స్వస్తివాచన మంగళ వాయిద్యాలతో గోమాత, సమేత పుణ్యదంపతులతో యాగశాల ప్రవేశం తదితర కార్యక్రమాలు వేదపండితులు జరిపించారు. సాయంత్రం 4 గంటల నుంచి మృత్సంగ్రహణం, అంకురారోపణ, అగ్ని ప్రతిష్టాపన, మూర్తి మహాపూర్వక మూలమంత్ర హెూమాలు నిర్వహించారు. అమ్మవారి విగ్రహాన్ని పట్టణ ప్రధాన రహదారిలో మేళతాళాలతో ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన మహిళల కోలాటం అందరినీ అలరించింది. ఇదిలా ఉంటే బుధవారం ఉదయం 10.39 నిమిషాలకు నూతన ఆలయంలో వాసవి కన్యక పరమేశ్వరి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించనున్నారు. 12.30 గంటలకు భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిపించనున్నారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని, అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ పట్టణ విభాగం అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, టీడీపీ జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, ఏఎంసీ మాజీ చైర్ పర్సన్ చిక్కాల అరుణకుమారి, ఐదో వార్డు కౌన్సిలర్ చిక్కాల సుమతి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం సూచించిన అన్ని సర్వే లు పక్కాగా చేపట్టాలి:

### -ఎంపిడిఓ రవికుమార్



**బొబ్బిలిరూరల్, మార్చి 11: మేజర్ న్యూస్:**

బొబ్బిలి మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు అందరు పంచాయతీ కార్యదర్శులతో అన్ని సర్వేలు నిమిత్తం అత్యవసర మీటింగు ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు జరిగినది. అందు స్థానిక ఎంపీడీవో పి. రవికుమార్ ఈవో ఆర్ డి అల్లు భాస్కరరావు లు మాట్లాడుతూ ప్రభుత్వం సూచనలు పక్కాగా అమలు చేయాలని పంచాయతీ కార్యదర్శుల కు ఆదేశించారు. త్వరిత గతిన అన్ని సర్వేలు పూర్తి చేయవలసిందిగా తెలియపరిచారు.

## ఘనంగా చిన్నమ్మ తల్లి జాతర సంబరం బారులు తీరున భక్తులు



**కామభద్రపురం మేజర్ న్యూస్**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన చిన్నమ్మ తల్లి పండగ మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు తెల్లవారుజాము నుండి భక్తులు అమ్మవారిని దర్శించినందుకు బారులు తీరరు సోమవారం రాత్రి తొలి లు సంబరాలు మంగళవారం అమ్మవారు ఘటాలు తిరువీధుల్లో ఘనంగా నిర్వహిస్తారు గ్రామాల్లో ఉన్న భక్తులతో పాటు చుట్టుపక్క గ్రామాలు ఉండే భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనం కోసం వచ్చారు క్యూ లైన్ లో ఉన్న భక్తుల కోసం మజ్జిగ ప్యాకెట్లు వాటర్ ప్యాకెట్లు ప్రసాదాలు పంపిణీ చేశారు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బొబ్బిలి రూరల్ సిఐకే నారాయణ రావు ఆధ్వర్యంలో ఎస్సై వెలమలప్రసాదరావు భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు

## మంత్రివర్గ సమావేశంలోఆర్థిక బకాయిల చెల్లింపుపై చర్చించాలి:

### - ఏ పి టి ఎఫ్ నాయకులు డిమాండ్




**బొబ్బిలి, మార్చి 11బీ మేజర్ న్యూస్:**

ఈ నెల 17 వ తేదీన నిర్వహించనున్న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ప్రభుత్వం పాలనలో భాగస్వాములైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఆర్ధిక బకాయిలపై మరియు సమస్యలను చర్చించి వాటిని పరిష్కరిస్తూ ఆమోదించవలసినదిగా ఏ పి టి ఎఫ్ రాష్ట్ర అకడమిక్ కౌన్సెల్లర్ జె సి రాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళ వారం స్థానిక ఏ పి టి ఎఫ్ కార్యాలయంలో ఏ పి టి ఎఫ్ మండల శాఖ అధ్యక్షులు సి హెచ్ జె ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జె సి రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుండా ఉద్యోగ ఉపాధ్యాయులను మభ్యపెట్టి బకాయిలు చెల్లించకుండా మోసం చేసిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం సమస్యల పరిష్కారం, బాకాయిల చెల్లింపులపై చర్యలు తీసుకుంటున్నదని ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎంతగానోఎదురు చూస్తున్నారని కానీ నేటికి స్పష్టమైన ప్రకటన చేయక పోవడం తో తీవ్ర నిరాశతో ,ప్రభుత్వం పై అసంతృప్తి తో ఉన్నారని అన్నారు. నేటికి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు కావస్తున్నా ఏ ఒక్క క్యాబినెట్ సమావేశంలోకూడా ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను కనీసం చర్చించలేదన్నారు. 12 వ వేతన సంఘాన్ని నియమించటం మధ్యంతర భృతి ప్రకటన చేయటం పై క్యాబినెట్ లో చర్చించి 27 శాతాన్ని ఐ అర్ గా ప్రకటించాలన్నారు.ప్రభుత్వం బకాయిపడిన కరువు భత్యాలను, 11 వ వేతన బకాయిలను, 9 నెలలుగా బకాయి పడిన పి ఎఫ్ ,ఏ పి జి ఎల్ ఐ సి మొత్తాలను చెల్లించేలా మంత్రివర్గం చర్యలు తీసుకోవలసినదిగా ఆయన కోరారు ఉద్యోగులు,ఉపాధ్యాయులు ప్రభుత్వ పాలనలో భాగమైనప్పుడు వారి సమస్యలను , వారికి చెల్లించాల్సిన ఆర్ధిక బకాయిలపై క్యాబినెట్ లో ఎందుకు చర్చించి,ఆమోదం తెలపటం లేదని ఆయన ప్రశ్నించారు. తక్షణమే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బంకురు జోగినాయుడు, సీనియర్ కార్యకర్త నాగేశ్వర రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## సిబిఎం గర్ల్స్ హై స్కూల్ అక్రమ రిజిస్ట్రేషన్ పై ఎమ్మెల్యే బేబీ నాయన అసెంబ్లీలో ప్రస్తావించాలి

### -అక్రమ రిజిస్ట్రేషన్ రద్దుచేసి స్కూల్ గుర్తింపు రెన్యువల్ చేయాలను కోరుతూ చెవిలో బంతిపూలు పెట్టుకొని అఖిలపక్షం వినూత్న నిరసన:




**బొబ్బిలి, మార్చి 11: మేజర్ న్యూస్:**

బొబ్బిలి పట్టణంలో ఉన్నటువంటి వందేళ్ళ చరిత్ర కలిగిన సిబిఎం గర్ల్స్ స్కూల్ అక్రమ రిజిస్ట్రేషన్ అలాగే గుర్తింపు రెన్యువల్ విషయంలో ఇప్పుడు జరుగుతున్నటువంటి అసెంబ్లీ సమావేశాల్లో నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు బేబీ నాయన ప్రస్తావన చేయాలని కోరుతూ సిబిఎం స్కూల్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో చెవిలో బంతిపూలు పెట్టుకుని వినూత్నంగా స్కూల్ గేటు ముందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కోట అప్పన్న. రైతు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి లక్ష్మి నాయుడు మాట్లాడుతూ స్కూల్ కరస్పాండెంట్ అయినటువంటి రత్నకుమార్ తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి స్కూల్ గుర్తింపుతో సక్రమంగా నడుస్తున్న సమయంలో కారు చౌక గా అమ్మడం జరిగిందని ఇది ముమ్మాటికీ దుర్మార్గమని అన్నారు. సిబిఎం స్కూల్ అక్రమ రిజిస్ట్రేషన్ పై ప్రజా సంఘాలు చేస్తున్న పోరాటాలకు స్పందించి గౌరవ శాసనసభ్యులు బేబీ నాయన ప్రెస్ మీట్ పెట్టి అందులో స్కూల్ అక్రమ రిజిస్ట్రేషన్ పై సమగ్ర విచారణ జరిపిస్తామని చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొంతమంది వ్యక్తులు స్కూలు గుర్తింపు రెన్యువల్ కాకుండా డబ్బు రాజకీయం అండదండలతో స్కూల్ రిజిస్ట్రేషన్ రెన్యువల్ కాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా పేద విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే బేబీ నాయుడు ఈ స్కూల్ అక్రమ రిజిస్ట్రేషన్ స్కూల్ రికగ్నిషన్ రెన్యువల్ అసెంబ్లీలో ప్రస్తావించి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ బి. రవికుమార్. సిపిఐ పట్టణ నాయకులు పాలూరి కృష్ణ, ఏఐఎస్ఎఫ్ బొబ్బిలి డివిజన్ నాయకులు ఎం శ్రీహరి ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బి తులసిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పంచాయతీ కార్యదర్శిజోనల్ సెక్రటరీగా ఆకుల

**రామభద్రపురం మేజర్ న్యూస్**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీ కార్యదర్శులు సెక్రెటరీగా మండల పరిధిలో కొట్టికి పంచాయతీ కార్యదర్శి ఆకుల ప్రవీణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఇటీవల రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎన్నికలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆకుల ప్రవీణ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం తనవంతు కృషి చేస్తానని తెలిపారు ముఖ్యంగా ఇటీవల కాలంలో గ్రామ కార్యదర్శులపై అదనపు భారలు విధించి ఇబ్బందులు పడుతున్నారని వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడానికి కృషి చేస్తారని తెలిపారు అలాగే గ్రామ కార్యదర్శులు పదోన్నతులు విషయంలో కూడా అన్యాయం జరుగుతుందని పని భారంసమస్యలు కూడా జిల్లా సంఘం తీసుకువెళ్తున్న అన్నారు ప్రస్తుతం ఇతను సాలూరు తలూక యూనిట్ఎన్జీవో ప్రెసిడెంట్ గా పని చేస్తున్నారు ఈయన ఎన్ని కావడంపై నాలుగు జిల్లాల గ్రామ కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు అభినందించారు

## అధికారం కోసమే యువతను మోసం చేసిన కూటమి



కొత్తూరు మార్చి 10(మేజర్ న్యూస్ )

అధికారం కోసమే యువతని కూటమి ప్రభుత్వం మోసం చేసిందనివైసీపీ మండల అధ్యక్షులు గండివలస ఆనందరావు, కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ అన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు శ్రీకాకుళం రోడ్ లో గల వైయస్సార్ విగ్రహం వద్ద యువత పోరుబాట గోడపత్రిక ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత మోసం చేసిన కూటమి నేతలు కళ్ళు తెరిచేందు బుధవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టే పోరుబాట కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువత తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. వసతి దీవెన క్రింద చెల్లించాల్సిన బకాయలు తక్షణమే విడుదల చేయాలని , ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పిన విధంగా యువత నెలకు మూడు వేల రూపాయలు భృతి ఇవ్వాలని, పేద విద్యార్థులకు వైద్య విద్య అందించేందుకు కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రయత్నాలు విరమించు కోవాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మండలానికి చెందిన వైసీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం ముందు వైయస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

## కొత్త రు.100, రు.200 నోట్లు




శ్రీకాకుళం బలగ: మేజర్ న్యూస్: బుధవారం 11 మార్చి 2025

త్వరలోనే 100 రూపాయలు 200 రూపాయలు నోట్లును జారీ చేయనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఆర్.బి.ఐ కొత్తగా ఉన్నారుగా సంజయ్ మల్హోత్రా నియమితులైన సందర్భంలో నేపథ్యంలో ఆయన సంతకంతో ఈ నోట్లు రానున్నాయి మహాత్మా గాంధీ శిరీష్ తోనే కొత్త నోట్లు ఉంటాయని, ఇవి అందుబాటులోకి వచ్చిన పాతవి చెల్లుతాయని %=దీ×% వెల్లడించింది.

## ఆర్టీసీ బస్సు ఢీకొని 9 నెలల గర్భిణీ మృతి



శ్రీకాకుళం బలగ, (మేజర్ న్యూస్ మార్చి 11 2025 మంగళవారం)

శ్రీకాకుళం జిల్లాలో ఎచ్చెర్ల మండలం కుంచాల కురమయ్యపేట గ్రామానికి చెందిన ఎంపాడ రాజేశ్వరి (19) ను ఆర్టిసి బస్సు వెనుక నుంచి ఢీకొనడంతో ఘటనా స్థలంలోనే మృతి చెందినది. సోమవారం గర్భిణి స్త్రీ వైద్య పరీక్షల నిమిత్తము శ్రీకాకుళంలోని ప్రభుత్వ రిమ్స్ ఆసుపత్రికి భర్తతో బైక్ పై వెళ్లి వైద్య పరీక్షలు ముగించుకొని తిరిగి అదే బైక్ వస్తుండగా శ్రీకాకుళం నాగవలి నది డే నైట్ బ్రిడ్జి పై, వెనుక నుండి ఆర్టీసీ బస్సు ఢీకొన్నది. ఈ ప్రమాదంలో 9 నెలల గర్భిణీ ప్రమాద స్థలంలో మృతి చెందినది.. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఇంటర్ పరీక్షకు 862 మంది గైర్హాజరు



శ్రీకాకుళం బలగ :మేజర్ న్యూస్: బుధవారం 11 మార్చి 2025

శ్రీకాకుళం జిల్లాలో మంగళవారం జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షకు 862 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు జిల్లా ఆర్ఐవో పి. దుర్గారావు తెలిపారు. మొత్తం 22,075 మంది విద్యార్థులకు గాను 21, 212 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. కాగా మంగళవారం జరిగిన పరీక్షలో ఎక్కడా ఎటువంటి మాల్ ప్రాక్టీస్ నమోదు కాలేదని ఆర్ ఐ ఓ తెలియజేశారు.

## యువత పోరు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**-ఆమదాలవలస వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇంచార్జ్ చింతాడ రవికుమార్ పిలుపు**

ఆమదాలవలస, మార్చి 11, మేజర్ న్యూస్

వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులు, నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ఎండగడుతూ "యువత పోరు" నిరసన కార్యక్రమాన్ని శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో బుధవారం ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్ సమీపంలో నిర్వహిస్తున్నట్లు ఆమదాలవలస నియోజకవర్గ ఇన్చార్జ్ చింతాడ రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం బుధవారం ఉదయం 9 గంటలకు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆమదాలవలస నియోజకవర్గ కార్యాలయం వద్ద నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు ఆమదాలవలస నియోజకవర్గ ముఖ్య నాయకులు, ఎంపీపీ లు, జడ్పీటీసీ లు, మండలపార్టీ అధ్యక్షులు, జిల్లా, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, మున్సిపల్ వార్డ్ ఇంచార్జి లు, కార్యకర్తలు, జగనన్న అభిమానులు అందరూ ఆమదాలవలసలో గల నియోజకవర్గ కార్యాలయం వద్దకు చేరుకొని మన పార్టీ ఆవిర్భావ దినోత్సవంను జరుపుకొని, తదుపరి శ్రీకాకుళం కలెక్టరేట్ వద్దకు చేరుకొని "యువత పోరు" కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు

## పీఎం కిసాన్ యోజన నమోదు ప్రక్రియను పరిశీలన.

**- ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి.: డి ఎ ఓ త్రినాధ స్వామి.**



నరసన్నపేట మార్చి 11 మేజర్ న్యూస్ :

జిల్లా వ్యవసాయ అధికారి త్రినాధ స్వామి తామరపల్లి సత్యవరం రైతు సేవ కేంద్రాలను మంగళవారం పరిశీలించారు. పిఎం కిసాన్ యోజన నమోదు ప్రక్రియను పరిశీలించి, అధికారులు, వ్యవసాయదారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక రైతులతో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వ్యవసాయ శాఖ ద్వారా అందిస్తున్న వివిధ రకాల కార్యక్రమాల వివరాలను వివరిస్తూ రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను ఏ విధంగా అందుతున్నది అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. అనంతరము వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ.వో.,సునీత సచివాలయ వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## గ్లూకోమా పట్ల ప్రజలు అప్రమత్తం గా ఉండండి.



కొత్తూరు మార్చి 11(మేజర్ న్యూస్ )

కండ్లకు వచ్చే గ్లోకోమా వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని ఆప్తాలామిక్ అధికారి ఇప్పిలి జానకిరామయ్య అన్నారు. మండలం లోని మెట్టూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో గల మదనాపురం సచివాలయం పరిధి లో మంగళవారం కండ్లపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జానకి రామయ్య మాట్లాడుతూ గ్లూకోమా సోకిన వెంటనే తెలుసుకోలేకపోతే ఎటువంటి హెచ్చరికలేకుండా కంటిచూపు కోల్పోవడం జరుగుతుందని అన్నారు అన్నారు. కన్ను నొప్పి గా ఉండడం, ఎర్రబారడం,చూపు మసకబారి మందగించడం వంటి లక్షణాలు వస్తాయని అన్నారు. వయస్సు మీరిన వారు,స్టేరాయిడ్ మందులు వాడినవారు,షుగర్ , బిపి,గ్లూకోమా ఉన్న కుటుంబ సభ్యులు ఉన్నవారు,మరియు దగ్గర బంధువులు ద్వారా గ్లూకోమా సంక్రమిస్తుందని అన్నారు.ఈ లక్షణాలు కన్పించిన వెంటనే డాక్టర్ సలహాలు సూచనలు తీసుకొని మందులు వాడాలని తెలిపారు.ఈ నెల 9నుండి 15వరకు గ్లూకోమా వారోత్సవాలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ కే రాంబాబు, వైద్య సిబ్బంది సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉచిత ఇసుక విధానంపై విమర్శలు తగవు

### - వైసీపీ నాయకుల ఆరోపణలు అర్ధరహితం



ఆమదాలవలస, మార్చి 11, మేజర్ న్యూస్

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానంపై వైకాపా నాయకులు చేస్తున్న ఆరోపణలు అర్ధరహితమని నారాయణపురం ఆనకట్ట చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, సరుబుజ్జిలి మండల టిడిపి నాయకులు కిల్లి సిద్ధార్థ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో గల టిడిపి కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్ల వైకాపాలనలో జేపీ వెంచర్స్, ప్రతిమా ఇన్ఫ్రా సంస్థల పేరుతో లక్షల కోట్ల రూపాయలు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి, వైకాపా నాయకులు రామచంద్రారెడ్డి, వై వి సుబ్బారెడ్డి, సజ్జల లూటీ చేశారన్నారు. క్యూబిక్ మీటర్ ఇసుక గత ప్రభుత్వంలో 550 రూపాయలు ఉంటే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రస్తుతం క్యూబిక్ మీటర్ ఇసుక కేవలం 110 రూపాయలు నిర్వహణ ఖర్చులుగా నిర్ణయించడం జరిగిందన్నారు. దీనిని ముద్దాడ పేట ఇసుక ర్యాంపులో 104 రూపాయలకు, పురుషోత్తపురం ర్యాంపులో 106 రూపాయలకు నిర్వాహకులు నిర్వహణ ఖర్చులు తీసుకొని ఇసుక అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో ట్రాక్టర్ ఇసుక ఐదువేల రూపాయలు కొనుగోలు చేసిన నిర్మాణదారులు నేడు ఎనిమిది వందల రూపాయలకే ట్రాక్టర్ ఇసుక రావడంతో ఎంతో సంతోషిస్తున్నారని టిడిపి నాయకులు తెలిపారు. అటువంటి జనరంజక ఇసుక విధానాన్ని వైకాపా నాయకులు కోట్ల రూపాయల దోపిడీ జరుగుతుందంటూ అసత్య ప్రచారాలు చేయడం అవివేకం అన్నారు. దమ్ముంటే వైకాపా నాయకులు ఎవరైనా కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇసుక విధానంపై చర్చకు రావాలని టిడిపి నాయకులు సవాల్ విసిరారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు తమ్మినేని అప్పలనాయుడు, బొడ్డేపల్లి విజయ్, హనుమంతు బాలకృష్ణ, కంచరాన లోకేశ్వరరావు, గణపతి పాల్గొన్నారు.

## మర్రి చెట్టుకు వ్యాపించిన అగ్ని మంటలు



ఆమదాలవలస రూరల్, మార్చి 11, మేజర్ న్యూస్

ఆమదాలవలస మండలం ఇసకలపేట గ్రామంలో నాగావళి నది ఒడ్డున ఉన్న మర్రి చెట్టుకు అగ్ని మంటలు వ్యాపించాయి. మంటలు దట్టంగా వ్యాపించడంతో చెట్టుకు సమీపంలో ఉన్న నివాసితులు భయాందోళనకు గురయ్యారు. మర్రి చెట్టు ఆకులకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో గాలుల వలన ఆ మంటలు చెట్టుకు వ్యాపించాయి. చెట్టు అగ్నికి ఆహుతి కావడంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది వెంటనే వచ్చి మంటలను అదుపు చేశారు.

## రోడ్లు నిర్మాణాలకు నిధులు విడుదల



సరుబుజ్జిలి, మార్చి 11, మేజర్ న్యూస్

సరుబుజ్జిలి మండలంలో 6 తారు రోడ్లు, 3 సీసీ రోడ్లు నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ కార్యాలయం నుంచి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద, పంచాయతీ రాజ్ ఆధ్వర్యంలో రూ. 6.92 కోట్లు మంజూరు జరిగినట్లు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ నిధులు మంజూరుకు కృషిచేసిన సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ నిధులతో సరుబుజ్జిలి మండలంలో ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ రోడ్లకు మోక్షం లభిస్తుందన్నారు.

## నేడు మన్యం జిల్లా కేంద్రంలో"యువత పోరు"

**-యువత పోరుకు అధిక సంఖ్యలో తరలి రావాలి -మండల వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కేతిరెడ్డి అచ్యుతరావు -భారీ ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేత**



గరుగుబిల్లి,మార్చి11,మేజర్ న్యూస్:

రాష్ట్రంలో లక్షలాదిమంది విద్యార్థులు,యువతను, నిలువునా మోస గించిన కూటమి ప్రభుత్వం తీరును ఎండగడుతూ ఆయా వర్గాల తర పున ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు బుధవారం పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో తలపెట్టిన యువత పోరు కార్యక్రమమును నిర్వహించ డం జరుగుతోందని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కేతిరెడ్డి అచ్యుతరావు తెలిపారు. ఈ మేరకు మండల పరిధిలోని ఖడ్గ వలస జంక్షన్ లో మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ తో పాటు, విద్యార్థులకు వసతి దీవెన నిరుద్యోగ భృతి తదితర పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేయడంలో విఫలం కావడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు "యువత పోరు"కార్యక్రమమును నిర్వహిం చడం జరుగుతుందని వైకాపా కన్వీనర్ అచ్యుతరావు తెలిపారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు బుధవారం పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో యువత పోరు కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ కు మెమోరాండం సమర్పించ నున్నామన్నారు. ఈమేరకు యువత పోరు ర్యాలీ కార్యక్రమంలో మండ లం నుంచి అధిక సంఖ్యలో పాల్గొ నాలని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుత రావు కోరారు.

## ఏడవ వారం పోలమాంబ ను దర్శించుకున్న భక్తజనం

**-అమ్మవారిని దర్శించుకునే భక్తులకు క్యూలైన్లు ఏర్పాటు -పవిత్ర గోముఖీనదిలో స్నానమాచరించిన భక్తులు -వనం గుడి వద్ద అమ్మవారి వేప చెట్టుకు ప్రత్యేక పూజలు**





మక్కువ, మార్చి 11, మేజర్ న్యూస్ :-

ఉత్తరాంధ్ర ల కల్పవల్లి , గిరిజనుల ఆరాధ్య దైవం , శంబర గ్రామ ప్రజల కొంగుబంగారమైన శ్రీ పోలమాంబ అమ్మవారి ఏడవ వారాన్ని పురస్కరించుకొని వేలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర గడిచి ఏడు వారాలు కావస్తున్న , అమ్మవారిని దర్శించుకునే భక్తుల సంఖ్య ఇంకా తగ్గలేదు. మండుటెండను సైతం లెక్కచేయకుండా సుదీర్ఘ ప్రాంతాల నుండి బంధుమిత్ర, కుటుంబ సమేతంగా వచ్చి శ్రీ పోలమాంబ అమ్మవారిని దర్శించుకుని ఆమె కృపకు పాత్రులవుతున్నారు. చదరు గుడి సమీపంలో గల పవిత్ర గోముఖీ నదిలో ప్రత్యేక స్నానమాచరించి అమ్మవారి దర్శనానికి భక్తుల కొలువు తీరుతున్నారు. ఏడవ వారాన్ని పురస్కరించుకొని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి తమ సిబ్బందితో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని వనం గుడి వద్ద , చదువు గుడి వద్ద టెంట్లును ఏర్పాటు చేశారు. అమ్మవారిని దర్శించుకునే భక్తులకు త్రాగునీటి సౌకర్యం కల్పించారు. భక్తులకు కావలసిన ప్రసాదాలు అందుబాటులో ఉంచారు. వనం గుడి వేప చెట్టు వద్ద అమ్మవారి ప్రతిరూపంగా కొలిచే వేప చెట్టుకు భక్తుల ప్రత్యేక పూజలు సమర్పించారు. ఏడవ వారం సందర్భంగా మక్కువ ఎస్ఐ, ఎం వెంకటరమణ తమ సిబ్బందితో ఏ విధమైన ఆవాంచనీయమైన సంఘటనలు జరగకుండా తగు భద్రత చర్యలు చేపట్టారు.

## గర్భిణీలకు అన్నప్రసాదం ఏర్పాటు అభినందనీయం

**-వైద్యాధికారి డాక్టర్ సంతోష్ కుమార్ -బివిపురంకు చెందిన బొత్స శ్రీహరిరావు,ఇంద్రాణి దంప తులు సహకారంతో...- భోజనాలు ఏర్పాటుకు ముందుకు వచ్చిన శ్రీహరిరావు,ఇంద్రాణి దంపతులు -శ్రీషిరిడిసాయి దేవ సంస్థానం ఆధ్వర్యంలో కార్యక్రమం**




గరుగుబిల్లి, మార్చి11,మేజర్ న్యూస్:

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు ప్రతినెల తనిఖీలు నిమిత్తం ఆయా గ్రామాల నుంచి వచ్చే గర్భిణీలకు అన్న ప్రసాదం ఏర్పాటుకు బి వి పురం గ్రామానికి చెందిన బొత్స శ్రీహరిరావు ,ఇంద్రాణి దంపతులు ముందుకు రావడం అభినందనీ యమని మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సంతోష్ కుమార్ లు కొనియాడారు. మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయి బాబా ఆలయంలో మంగళవారం దాత అయినటు వంటి బొత్స శ్రీహరిరావు, ఇంద్రాణి దంపతుల సహకారంతో గర్భిణీలకు అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. పి ఎం ఎస్ ఎం ఎ పథక%శీ% కింద ప్రతినెల మండలకేంద్రంలోని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన గర్భిణీ స్త్రీలకు తనిఖీలు నిర్వహిస్తున్నారు. అయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దాదాపు అన్ని గ్రామాల నుంచి తనిఖీలు నిమిత్తం ఆశ వర్క ర్లు,గర్భిణీలను తీసుకు వస్తుంటారు. తనిఖీలు నిమిత్తం వచ్చిన గర్భిణీ లు తిరిగి ఇంటికి వెళ్ళేందుకు సుమా రు మధ్యాహ్నం మూడుగంటలు అవుతోంది. ఈవిషయం తెలుసు కున్న మండల పరిధిలోని బురద వెంకటాపురం గ్రామానికి చెందిన బొత్స శివున్నాయుడు,గౌరమ్మ మరి యు బొత్స శ్రీహరిరావు,ఇంద్రాణి దంపతులు ఆయా గ్రామాలనుంచి తనిఖీలు నిమిత్తం వచ్చే గర్భిణీలకు అన్నసమారాధన కార్యక్రమంను నిర్వ హించేందుకు ముందుకు వచ్చా రు. ఈమేరకు మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిదేవసంస్థాన%శీ% ఆధ్వ ర్యంలో అన్న సమారాధన కార్య క్రమం నిర్వహించారు.ఈసందర్భం గా డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లా డుతూ ప్రతి నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తనిఖీలు నిమిత్తం పలు గ్రామాల నుంచి వస్తున్న గర్భిణీలకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిం చేందుకు దాత అయినటు వంటి బొత్స శ్రీహరిరావు,ఇంద్రాణి దంపతులు ముందుకు రావడం అభి నందనీయమన్నారు. అదే విధంగా శ్రీషిరిడి సాయిదేవ సంస్థాన%శీ% ఆధ్వ ర్యంలో ఈకార్యక్రమం నిర్వహించ డం పట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎస్ సంతోష్ కుమార్ అభినందించారు.

## ప్రభుత్వ భూమి బోర్డు లు తొలగించిన వారిపై కేసులు నమోదుకు సిఫార్సు



రావికమతం మార్చి 11 మేజర్ న్యూస్:

మండలంలో తోటకూర పాలెం సర్వేనెంబర్ 113 -3లో అమర్చిన ప్రభుత్వ భూమి బోర్డులు తొలగించిన వారిపై కేసు నమోదు చేయాలని తాసిల్దార్ బి. వెంకటరమణ రావికమతం పోలీసులకు సిఫార్సు చేశారు. అసైన్డ్ భూముల బదిలీల నిషేధం చట్టం లో భాగంగా తోటకూరపాలెంలో ఇతరుల సాగులో ఉన్న సర్వే నెంబర్ 113 -3 లో ఐదు ఎకరాల అసైన్డ్ భూమిని రెవెన్యూ అధికారులు గతంలో స్వాధీనం చేసుకున్నారు . ఈ భూమిలో ప్రభుత్వ భూమి అన్న బోర్డులు అమర్చారు. రెవెన్యూ శాఖ అమర్చిన బోర్డులను మాకవర పాలెం మండలం చెందిన అనారా సత్తిబాబు తదితరులు తొలగించి సంబంధిత భూమిని సాగుకు ప్రయత్నం చేస్తున్నారని రెవెన్యూ శాఖ గుర్తించింది. అసైన్డ్ భూముల నిషేధిత చట్టం 1977 ప్రకారం ప్రభుత్వ భూమిని సాగుకు ప్రయత్నించిన నలుగురిపై కేసు నమోదు చేయాలని సిఫార్సు చేశారు.

# ఈనెల14న పిఠాపురంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల కు అధిక సంఖ్యలో తరలి రావాలి -మండల జనసేన పార్టీ అధ్యక్షులు బోను శివ...-ఖడ్గవలస జంక్షన్ లో ఛలో పిఠాపురం పోస్టర్లను ఆవిష్కరించిన జనసేనపార్టీ నాయకులు- పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు అక్కేన శంకర్రావు, కేతిరెడ్డి అశోక్, మర్రాపు రవి తదితరులు..•**



గరుగుబిల్లి,మార్చి11,మేజర్ న్యూస్:

ఈనెల 14వ తేదీన పిఠాపురంలో జరగనున్న 12వ జనసేన పార్టీ ఆవిర్భావం దినోత్సవ వేడుకలకు జనసైనికులు అధిక సంఖ్యలో తరలిరావాలని మండల జనసేన పార్టీ అధ్యక్షులు బోను శివ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ఖడ్గవలస జంక్షన్ లో చలో పిఠాపురం పోస్టర్లను మండల జనసేన పార్టీ అధ్యక్షులు బోను శివ, తదితర జనసేన పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా మండల జనసేన పార్టీ అధ్యక్షులు శివ మాట్లాడుతూ మార్చి 14 న పిఠాపురంలో జరగనున్న జనసేన 12వ ఆవిర్భావ సభ చరిత్రలో నిలిచిపోతుందన్నారు.మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు అక్కేన శంకరరావు మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావం నుండి అభివృద్ధి వరకు తోడు ఉన్న ప్రతి ఒక్కరు ఈవేడుకల్లో పాల్గొనాలని పిలుపు నిచ్చారు.ఈకార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కేతిరెడ్డి అశోక్ కుమార్, మర్రాపు రవికుమార్, చంద్రశేఖర్, పత్తిగూల ధర్మ, వెంకట నాయుడు,తదితరులు పాల్గొ న్నారు.

# విద్యాభివృద్ధిలో శాసనసభ్యులను భాగస్వామ్యం చేయడం అదృష్టం

**-నియోజకవర్గం ఎమ్మెల్యే విజయ్ చంద్ర-విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు -అభినందనలు తెలియజేసిన ఎమ్మెల్యే**

పార్వతీపురం, మార్చి 11, మేజర్ న్యూస్ :




రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు తనతో పాటు ఆయా పరిధిలోని శాసనసభ్యులును కూడా భాగస్వాములు కావాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కోరడం శాసనసభ్యులంతా తమ అదృష్టంగా భావిస్తున్నారని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. మంగళవారం శాసనసభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో ఇప్పటికీ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ పథకాలు, కొత్త ఒరవడులు అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కంప్యూటర్లు అందజేసి వారిలో ప్రతిభా పాఠాలు వెలికి తీయాలన్నారు. ఎంతోమంది గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు ఉన్నత స్థాయిలోకి చేరారంటే ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారే అన్నారు. వీరిలో ఎంతో మంది ఆణిముత్యాలు ఉన్నారని, వీరికి మరింత ప్రోత్సాహం అందిస్తే ఈ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ పాఠాలను , నైపుణ్యాలను వెలికి తీసేందుకు అవకాశం కలుగుతుందని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో ఎస్సీ, ఎస్టీల, బీసీలను సెపరేట్ గా కూర్చుని పెట్టి విద్యాబోధన చేసే పద్ధతి కొన్ని చోట్ల ఇంకా కొనసాగుతుందని ఈ విధానానికి స్వస్తి పలకాలని ఆయనే మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. పార్వతీపురం మన్యం జిల్లాలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో రెండు సార్లు మా జిల్లా విద్యార్థులే రాష్ట్ర స్థాయిలో ముందంజలో ఉన్నారని, ప్రభుత్వం మరింత ప్రోత్సాహం, మౌలిక సదుపాయాలు కల్పిస్తే ఈ ఏడాది కూడా మొదటి స్థానంలో నిలిచి హ్యాట్రిక్ సాధించే అవకాశం ఉందన్నారు.

**ఆర్ట్స్ సంస్థ నిర్వహిస్తున్న మహిళా సాధికార వారోత్సవాల్లో భాగంగా ఆదివాసీ మహిళా ఎఫ్ పి ఓ మరియు వన మిత్ర ఎఫ్ పి ఓ లో పనిచేస్తున్న సంభం పంచాయితీ బుడ్డడుగుడ .తలడ గ్రామం లో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.**




పాలకొండ, మేజర్ న్యూస్

ఆర్ట్స్ సంస్థ నిర్వహిస్తున్న మహిళా సాధికార వారోత్సవాల్లో భాగంగా ఆదివాసీ మహిళా ఎఫ్ పి ఓ మరియు వన మిత్ర ఎఫ్ పి ఓ లో పనిచేస్తున్న సంభం పంచాయితీ బుడ్డడుగుడ .తలడ గ్రామం లో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో మహిళా సాధికారత, మహిళా హక్కుల వారి అభ్యున్నతి కోసం ఎ విదం గా పనిచేయాలి, మహిళా రైతులు ఆర్థికం గా బలపడటం కోసం ఆదివాసీ మహిళా %ఫీూఉ% తో కలసి పనిచేయటం. విద్య, ఉద్యోగ, రాజకీయాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి అని. స్త్రీ పురుష సమానత్వం కోసం చర్చించటం జరిగింది. మహిళలు %జూవఝ% గ్రామ సభలలో ఉత్సాహం గా పాల్గొని సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించాలని తెలుపడం జరిగింది. ఆర్థికంగా, సామాజికాంగ బలపడతం కోసం వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకోవలని అని. ఆడాలి వ్యూ పాయింట్ చూడతానికి వచ్చే పర్యతకుల దృశ్య మహిళా రైతులు అంత కలసి ఆదివాసీ వ్యవసాయ ఉత్పతులు, సంప్రదాయ వంటలు మరియు హస్తకాల ఉత్పత్తులు విక్రయించటము కోసం ఆదివాసీ వికాస కేంద్రాలు ఏర్పాటుచేయాలి అని %ూూ=ూ% డైరెక్టర్ శ్రీ నూక సన్యాసి రావు గారు పిలుపునివ్వడం జరిగింది. కార్యక్రమంలో సంభం సర్పంచ్ ఎన్ తిరుపతి, %ఝఖఎక్ప్రతీఝ ఫీూజ జజుఉ ఖ్రాఝుఝమిఝ% .ఆదివాసీ మహిళా %ఫీూఉ జజుఉ% ఆరిక గౌతమి, ప్రాజెక్టు కోఆర్డినేటర్ %ూ% సందీప్ కుమార్, పంచాయతీ కార్యదర్శి, సచివాలయసిబ్బంది,%ఖతీం% సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# మన్యం జిల్లా విద్యాశాఖ లో అవినీతి తిమింగళాలు

**-చోద్యం చఃస్తున్న రాష్ట్ర విద్యాశాఖ...**




పార్వతీపురం, మార్చి 11, మేజర్ న్యూస్ :

పార్వతీ పురం మన్యం జిల్లా విద్యాశాఖ లో అవినీతి తిమింగళాలు దోపిడీకి అంతూపొంతూ లేకుండా పోయింది. వీళ్ళు దందా జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రమేయం తోనా లేక వారి పేరు వాడుకుంటూ చేస్తున్న దందా అంతుచిక్కని పరిస్థితి. పదేపదే అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగుల ను అదే సీటు లో కొనసాగించటంలోనే ఆంతర్యం అవగతమౌతుంది.విద్యాశాఖ లో ఎలాంటి పనులు పూర్తి కావాల్సిన ముందుగా ఇద్దరు అవినీతి పరుల చేతులు భారీగా తడపాల్సిందే.గ్రామీణ విద్యా వ్యవస్థ లో చిన్న చిన్న ప్రైవేటు పాఠశాలలు నడంపుకుంటూ జీవనం సాగిస్తూ మరికొందరు నిరుద్యోగులకు అండగా నిలుస్తున్నా పాఠశాల ల నుంచి రికగ్నిషన్ రెన్యువల్ కు యాభై వేల నుంచి రెండు లక్షల వరకు డిమాండ్ చేస్తూ ముక్కు పిండి వసూళ్లు చేస్తున్నారు. అవకాశం లేదని రేటు తగ్గించాలని కాళ్ళయాళ్ళ బ్రతిమలాడిన చలించకుండా నెలల తరబడి కాళ్ళరిగేల తిప్పుతున్నారు. గత పది నెలల గా కురుపాం కి చెందిన ఓ ప్రైవేటు పాఠశాల రికగ్నిషన్ కోసం ఏడాది గా తిరుగుతూ నే ఉన్నారు. గత డిఈఓ లు నిర్ణయించిన రేటే ఇంకా పెంచలేదంటూ ఖరాఖండిగా చెపుతున్నారు. సి సి ,కోఆర్డినేటర్ లను తక్షణమే జిల్లా విద్యాశాఖ నుంచి సాగనంపి అవినీతి ప్రక్షాళన చేసేందుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకోవాలని అత్యధిక శాతం విద్యాశాఖ అధికారులు ,ఉఫాధ్యాయులు ,పలు యాజమాన్యాలు కోరతున్నాయి

# నీలావడి అగ్ని గంగమ్మ జాతర ప్రారంభం

**-ఈనెల 16, 17, 18 లో ముగింపు వేడుకలు**

పార్వతిపురం రూరల్ , మార్చి11 (మేజర్ న్యూస్):

ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులోని బందుగాం బ్లాక్ నీలావడి గ్రామంలో వెలిసి ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ అగ్నిగంగ అమ్మవారి జాతర మహోత్సవం మొదలైంది. ప్రతి సంవత్సరం అమ్మవారి జాతర కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా అమ్మవారి జాతర లో భాగంగా అత్యంత కీలకమైన తల్లిని కొలిచి తీసుకొచ్చే ఘట్టం సోమవారం జరిగింది. గ్రామ పెద్దలతో పాటు అధికార యంత్రాంగం ఆలయ ప్రధాన అర్చకులు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని గద్దెపైకు తీసుకువచ్చారు. వారం రోజులు పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఘటాలను భక్తుల దర్శనార్థం సమీపంలో గల మండపంలో ఏర్పాటు చేస్తారు. ఈ వేడుకలు చివరి ఘట్టమైన 16 ,17 ,18 రోజుల్లో జాతర మరింత భక్తిశ్రద్ధల మధ్య జరుగుతుంది. అమ్మవారి ఘటాలను ఊరేగిస్తూ నిప్పుల కొలుమ్మై పూజారిలో నడుస్తూ ముందుకు సాగుతారు. ప్రతి ఏడాది అమ్మవారిని దర్శించుకునేందుకు ఆంధ్ర ఒరిస్సా తో పాటు సమీప చత్తీస్గఢ్ నుంచి వేలాదిగా భక్తులు తరలి వస్తారు. ఇంటి ఇలవేల్పుగా, పిలిస్తే పలికే తల్లిగా అగ్ని గంగమ్మ కు ఈ ప్రాంతంలో ఎంతో పేరు ప్రక్షాతలు ఉన్నాయి. భక్తుల రద్దీ దృష్ట్యా ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీస్ లను నడుపుతుంది. జాతర దృశ్య నీలావడి గ్రామం తో పాటు అమ్మవారి ఆలయాన్ని ప్రత్యేక విద్యుత్ దీపాలతో సౌభాగ్యమానంగా తీర్చిదిద్దారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఉత్సవ కమిటీ తెలిపింది.

# కొనసాగుతున్న వైద్య ఆరోగ్య సేవలు...

**-తాళ్ల బురిడీ లో డయేరియా కు కారణం ఏంటో...- పరిస్థితులను చూసిన జడ్పిటిసి**

పార్వతీపురం రూరల్ మార్చి 11 (మేజర్ న్యూస్):

మండలంలోని తాళ్ల బురిడీ గ్రామంలో డయేరియా ప్రబలడానికి గల కారణాలపై అధికా ర యంత్రాంగం క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టింది. ఇప్పటికే గ్రామానికి సరఫరా అవుతున్న మంచినీటి ట్యాంకుల వద్ద పరిస్థితిలో ఎంపీడీవో జీవీ రమణమూర్తి చూశారు. అంతేకాకుండా ఎంపీడీవో ఆదేశాలతో ఆర్డబ్ల్యూఎస్ అధికారుల నీటి నమూనాలను పరీక్షించారు. ట్యాంకుల వద్ద క్లోరినేషన్ను నిర్వహించారు. వాస్తవానికి అటువైపు నుంచి ఎటువంటి అనుమానాలు రాకపోవడంతో ఇటీవల గ్రామంలో ప్రతిరోజు వివాహ విందు భోజనాలతో పాటు ఇతర శుభకార్యాలు జరిగాయి. అలాగే సమీప గ్రామాల్లో నుంచి చేపలను తీసుకువచ్చి మత్స్యకారులు తాళ్ల బురిడీలో విక్రయాలు చేశారు. దీనికి తోడు వాతావరణ మార్పులు జరిగి ఎండలు తీవ్రతరం అవుతున్న తరుణంలో ఒక్కసారిగా శరీరంలో మార్పులు సంభవించడం సహజము .ఈ నేపథ్యంతోనే తాళ్ల బురిడీలోని పలు వీధుల్లో నివసిస్తున్న వారికి వాంతులు, విరోచనాలు జరిగినట్లు వైద్య అధికారులు కూడా ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. కలుషిత ఆహార మూలంగానే డయేరియా ప్రబలినట్లు అధికారులు చెబుతున్నారు. దీంతో కొన్ని రోజులపాటు మాంసారాలకు దూరంగా ఉండాలని అధికారం గ్రామస్తులకు సూచనలు ఇచ్చింది పంచాయతీ పరిధిలో చేపలు మనసు మమంటివి విక్రయాలు ఆపాలని హెచ్చరికలు జారీ చేశారు. అలాగే గ్రామంలో పారిశుధ్య పనులు నిర్వహించారు. జడ్పిటిసి బలగ రేవతి మంగళవారం బాధితులను పరామర్శించారు. డిఎంహెచ్ఓ ఆదేశాల మేరకు దూకి సేల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు అనునిత్యం గ్రామంలో విస్తృతంగా పర్యటించి ,ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. ఎక్కడికి అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించి డయేరియా నిర్మూలనకు చర్యలు చేపట్టారు. కాలువల్లో పూడికలు తొలగించి వాటిని దూరంగా పారబోయాలని ,అలాగే చేతి బోర్లు వద్ద బ్లీచింగ్ జల్లడం వంటివి చేయాలని, డయేరియా అదుపులో వచ్చేంత వరకు ప్రజలందరూ వేడి చేసి చల్లార్చిన నీటిని తీసుకోవాలని ఆహారం కింద వేడి పదార్థాలను ఉపయోగించాలని సూచనలు ఇచ్చారు. రాను రాను బాధితుల సంఖ్య తగ్గుముఖం పట్టడంతో వైద్య యంత్రంతో పాటు మిగిలిన అన్ని శాఖల అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# రోడ్లపైనే గోకులాల నిర్మాణం...పర్యవేక్షణ లోపం...



పార్వతిపురం రూరల్ మార్చి 11 ( మేజర్ న్యూస్):

మండలంలోని జరుగుతున్న గోకులాల నిర్మాణ పనులు ఇష్టానుసారంగా నిబంధనలో విరుద్ధంగా, నాణ్యత లోపంగా ,అధికారుల పర్యవేక్షణ లోపం గా ముందుకు సాగుతున్నాయి. తొలి దశలో మంజూరైన గోకులాల నిర్మాణము ఎవరు చేపడుతున్నారో...? ఎవరికి ప్రభుత్వ అనుమతులు వచ్చాయో...? అన్న సందేహాలు కలుగుతున్నాయి. వందకు పైగా గోకులాల నిర్మాణాలకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. ఇందులో కొన్నిచోట్ల సజావుగా పనులు జరుగుతున్నప్పటికీ, మరికొన్నిచోట్ల వివాదాస్పదంగా ఉన్నాయి .మంజూరైన గోకులాలలో ఏ స్థలంలో నిర్మిస్తున్నారో...? ఎవరు నిర్మిస్తున్నారో ...?ఏ రైతుకు గోకుల నిర్మాణాలకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చి ,సబ్సిడీలు మంజూరు చేసిందో...? తెలియని పరిస్థితి నెలకొంది .ఇదంతా కేవలం అధికారుల పర్యవేక్షణ లోపం మూలంగానే జరుగుతుందని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. అధికారులకు లంచాలు ఇస్తే నచ్చిన వారికి గోకులాలు నిర్మించుకోమని అభయం ఇస్తున్నారని ,లేదంటే ప్రభుత్వం నుంచి అనుమతులు రాలేదని చెబుతున్నారని అన్నదాతలు ఆరోపిస్తున్నారు. మండలానికి మంజూరైన గోకులాల్లో కొన్ని ప్రభుత్వ స్థలాల్లో, మరికొన్ని బంజరు ,డి పట్టా ప్రభుత్వ ఖాళీ జాగాలో నిర్మిస్తుండగా ఓ రైతు ఏకంగా పొలాలకు వెళ్లి రహదారిని ఆక్రమించుకొని గోకులం నిర్మాణం చేపట్టాడు. మండలంలోని పుట్టూరు గ్రామ శివారులో బహిర్భూమి తో పాటు ,పొలాలకు వెళ్లే దారిలో ఇటీవల గోకుల నిర్మాణానికి పిల్లర్లు ఏర్పాటు చేయడం అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అంతేకాకుండా మూడడ్ల వలస లో ఓ రైతు ప్రభుత్వ స్థలంలో గోకుల నిర్మాణం చేపట్టారని ఇప్పటికే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏదేమైనా ఉపాధి హామీ మరియు పశుసంవర్ధక శాఖ అధికారులు సమన్వయంతో చేపట్టాల్సిన ఈ నిర్మాణ పనులు రోజురోజుకీ వివాదాలకు నిలియంగా మారుతున్నాయి. శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో నిర్మాణాలకు అనుమతులు వారిచ్చారంటే వారు ఇచ్చారంటే ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. కేవలం బ్యాంకు అనుమతులు తీసుకొస్తే తమ వంతుగా నాణ్యత ప్రమాణాలు చూడడం తప్ప తమ దృష్టికి మరే విషయం అవసరం లేదని ఉపాధి హామీ అధికారులు చెబుతున్నారు. ఇదేవిధంగా రానున్న రోజుల్లో గోకుల నిర్మాణాలు జరిగితే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత తప్పదనే చెప్పాలి.

# 'హయగ్రీవ' భూముల్ని 22/ఏలో చేర్చాలి

**విశాఖ కలెక్టర్‌కు వినతినిచ్చిన జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్**

విశాఖపట్నం, మార్చి 11, మేజర్ న్యూస్ :



ఎండాడలోని హయగ్రీవ భూముల్ని 22/ఏలో చేర్చాలంటూ జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎంఎన్ హరీంధర ప్రసాద్‌ను కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. విశాఖలో హయగ్రీవ ఫార్మ్స్ అండ్ డెవలపర్స్‌కు అప్పటి టీడీపీ ప్రభుత్వం కేటాయించిన 12.51 ఎకరాల భూముల్ని రద్దు చేస్తూ ఏపీ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఇది కూటమి ప్రభుత్వ విజయమని, ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు సబబేనంటూ పీతల మూర్తి యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్త శుద్ధితో పని చేస్తున్నారని కొనియాడారు. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా ఉత్తర్వుల మేరకు కలెక్టర్ వెంటనే ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలంటూ వినతిపత్రం సమర్పించారు. అంతేకాకుండా 'హయగ్రీవ' భూముల్లో ఎలాంటి పనులు జరగకుండా చూడాలని, ఆ భూముల చుట్టూ కంచె నిర్మించి కాపాడాలని, భూ కేటాయింపు రద్దుపై త్వరితగతిన చర్యలు వేగవంతం చేయాలని మూర్తి యాదవ్ డిమాండ్ చేశారు. రెవెన్యూ, మున్సిపల్ రికార్డుల్లో ఇప్పటి వరకు జరిగిన ఎంట్రీలను మార్చాలని, రిజిస్ట్రేషన్ విభాగానికి ఈ విషయాన్ని తెలియజేసి ఆయా భూముల్ని వెంటనే 22/ఏ నిషేధ జాబితాలో చేర్చాలని, ఆ స్థలంలో ఉన్న నిర్మాణ సామగ్రిని కూడా స్వాధీనం చేసుకోవాలని మూర్తి యాదవ్ ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

# షాపుల ముందు డస్ట్ బిన్ లు ఏర్పాటు చేసుకోవాలి

**-షాపుల యజమానులకు సూచించిన ప్రత్యేక అధికారి ప్రభాకరరావు-షాపుల ముందు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి -ఎంపీడీవో జి పైడితల్లి వెల్లడి**




గరుగుబిల్లి, మార్చి11,మేజర్ న్యూస్:

షాపుల ముందు విధిగా డస్ట్ బిన్ లు ఏర్పాటు చేయాల్సి ఉందని మండల ప్రత్యేకాధికారి ఓ ప్రభాకర రావు అన్నారు.మండల పరిధిలోని ఉల్లిభద్ర జంక్షన్ లో మంగళవారం ప్రత్యేక అధికారితో పాటు ఎంపీడీవో జి పైడితల్లిలు షాపులు ముందు పరిసరాలు పరి శుభ్రంగా ఉంచాలని షాపు యజమానులకు తెలియజే శారు. అనంతరం ప్రత్యేక అధికారి ఓ ప్రభాకరరావు మాట్లాడుతూ ఉల్లిభద్ర జంక్షన్ లోని షాపులకు సంబంధిం చిన యజమానులు పరిసరాల పరిశు భ్రంగా ఉండేలా డస్ట్ బిన్ లను ఏర్పాటు చేయాల్సి ఉందని సూచిం చారు. ఈపరిశీలనలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడి తల్లి, మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి సూరు శ్రీనివాసరావు తది తరులు పాల్గొన్నారు

# పంచాయతీలు సంపద కేంద్రాల నుండి ఆదాయం సమకూర్చుకోవాలి

**-మండల ప్రత్యేక అధికారి ఓ ప్రభాకరరావు వెల్లడి - మరుపెంటలో చెత్త నుండి సంపద కేంద్రంను పరిశీలించిన అధికారులు -మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు**



గరుగుబిల్లి, మార్చి11,మేజర్ న్యూస్:

గ్రామపంచాయతీలో నిర్మాణం చేపట్టిన చెత్త నుండి సంపద కేంద్ర తయారీ కేంద్రాల ద్వారా గ్రామపంచాయతీలు ఆదాయమును సమకూర్చుకోవాల్సి ఉందని మండల ప్రత్యేక అధికారి ఓ ప్రభాకరరావు అన్నారు మండల పరిధిలోని మరుపెంట గ్రామ పంచాయతీలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ను మంగళవారం మండల ప్రత్యేక అధికారి ప్రభాకరరావు, మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామపంచాయతీల్లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో సేకరించిన చెత్తను నిర్మాణం చేపట్టిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల్లో వేయాల్సి ఉందని పేర్కొన్నారు అదేవిధంగా ఆయా గ్రామపంచాయతీల్లో పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగుపరచాల్సి ఉందని తెలిపారు. ఈపరిశీలనలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి, ఈ వో పి ఆర్ డి ఎల్ గోపాలరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి మరిశర్ల భార్గవ్ తదితరు లు పాల్గొన్నారు.

# పార్వతీపురంలో యువత పోరు కార్యక్రమం విజయవంతం చేయాలి

**- పోస్టర్ ఆవిష్కరణ చేసిన సీతానగరం మండల వైసిపి నాయకులు.**




సీతానగరం మార్చ్ 11 మేజర్ న్యూస్ :

: నేడు పార్వతీపురం లో వైసిపి ఆద్వర్యంలో నిర్వహించ తలపెట్టిన యువత పోరు కార్యక్రమం విజయవంతం చేయాలి అని పిలుపునిస్తూ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం సీతానగరం మండల కేంద్రంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బలగ శ్రీరాములు నాయుడు సారధ్యంలో వైసిపి ప్రజా ప్రతినిదులు, నాయకులు సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మామిడి బాబ్జీ, ఎక్స్ సిడిసి చైర్మన్ నడిమింటి రామకృష్ణ, రైతు విభాగం అధ్యక్షులు ఆర్వీ, జిల్లా పార్టీ కార్యదర్శులు బుడితి ముకుంద, పి శంకరరావు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పి-4 సర్వేను పక్కాగా చేపట్టాలి

**-మండల ప్రత్యేక అధికారి ఓ ప్రభాకరరావు వెల్లడి -నిర్దేశించిన సమయంలోగా సర్వే పూర్తి చేయాలి-మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి**



**గరుగుబిల్లి, మార్చి11,మేజర్ న్యూస్:**

పేదరికం లేని సమాజమే లక్ష్యంగా గ్రామ పంచాయతీల్లో చేపడుతున్న పి4 సర్వే ప్రక్రియను పక్కాగా చేపట్టాల్సి ఉందని మండల ప్రత్యేక అధికారి ఓ ప్రభాకరరావు అన్నారు. మండల పరిధిలోని ఉల్లి భద్ర గ్రామంలో చేపడుతున్న పి4 సర్వే కార్యక్రమమును మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లితో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ పేదలకు ఆర్థిక సాధి కారత చేకూర్చడం, వారి జీవన ప్రమాణాల్లో అట్టడుగు స్థాయిలో గల 20 శాతం మంది నిరుపేదలను గుర్తించడం ద్వారా పేదరికాన్ని దూరం చేయడం పీ4 విధాన లక్ష్య మని వివరించారు. పి4 లక్ష్య సాధ నకై చేపడుతున్న సర్వే కార్యక్రమం ను యుద్ధ ప్రాతపదికన పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు. పేదల అవసరాలను గుర్తించి, వారి సమ గ్రాభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టుల రూపకల్పనకు ఈసర్వే దోహదం చేస్తుందన్నారు. ప్రస్తుతం కుటుం బాలు అందుకుంటున్న పథకాలపై ఈసర్వే ఎలాంటి ప్రభావం చూపదని స్పష్టం చేశారు. సర్వే ద్వారా సేకరిం చిన డేటా ఆధారంగా ఇంటి అవస రాలకు అనుగుణంగా సమర్థవం తమైన ప్రణాళికల రూపకల్పనకు వీలవుతుందన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి మాట్లాడుతూ పి4 సర్వేకు సంబంధించిన సమాచారమును కుటుంబా లకు వివరించి కుటుంబ వివరాలతో పాటు వివిధ సామాజిక, ఆర్థిక పరి మితులతో కచ్చితమైన సమాచా రాన్ని యాప్‌లో పొందు పరచిన 27 ప్రశ్నల ద్వారా సేకరిం చాలని తెలియజేశారు. సర్వే చేస్తున్న సమయంలో ఆయా కుటుం బాల వారికి ఏమైనా అపోహలు ఉంటే తొలగించి, సర్వేను పది రోజుల్లో పూర్తిచేయాల్సి ఉంటుంద న్నారు. ఆయా శాఖల సమన్వయం తో సమిష్టి భాగస్వామ్యంతో సర్వేను విజయవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం స్వర్ణాంధ్ర ఏ2047 లక్ష్యంగా వచ్చే ఐదు సంవ త్సరాల్లో పేదరిక నిర్మూలనకు అవ సరమైన చర్యలు చేపట్టడం జరుగుతుంద న్నారు. ఈవిధానంపై ప్రజల అభి ప్రాయం వెబ్ పోర్టల్ ద్వారా అత్యధిక సంఖ్యలో సేకరించాలని పేర్కొన్నా రు. ఈపరిశీలనలో మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సూరు శ్రీను వాసరావు, తదితరులు పాల్గొన్నారు

## యువత పోరు పోస్టర్లను ఆవిష్కరించిన వైసీపీ నాయకులు

**పాచిపెంట, మార్చి 11, మేజర్ న్యూస్ :**




మండల కేంద్రం స్థానిక మండల పరిషత్ కార్యాలయం బయట యువత పోరు పోస్టర్లను మంగళవారం ఎంపీపీ బి. ప్రమీల, మండల పార్టీ అధ్యక్షులు గొట్టాపు ముత్యాల నాయుడు, స్థానిక వైసీపీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ అధికారంలోకి వస్తే పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, అలాగే నిరుద్యోగ యువతకు నెలకు 3000 నిరుద్యోగ భృతి ఇస్తామని హామీలు ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు గాలికి వదిలేసి కక్షపూరిత రాజకీయాలు చేపడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ గౌరవ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం యువత పోరు కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు యువత పెద్ద ఎత్తున తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు ఎంపీపీ ప్రతినిధి పాచిపెంట వీరనాయుడు, వైస్ ఎంపీపీ కొరిపల్లి రవీంద్రనాథ్, పాంచాలి ఎక్స్ సర్పంచ్ సేనాపతి నారాయణరావు, స్థానిక ఎంపీటీసీ దండి ఏడుకొండలు, మీసాల ఆదినారాయణ, దండి ఏడుకొండలరావు, పలువురు సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.

## పెరటి తోటలతో ఆరోగ్యం మరియు ఆదాయం

## - ఏడిఏ ఎం మధుసూదన్ రావు,

**పాచిపెంట, మార్చి 11, మేజర్ న్యూస్:**



రైతులు నీటిని నిల్వ చేసుకుని అత్యవసర సమయాలలో పంటలకు వినియోగించడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చనని దీని కోసం ఫారం పాండ్ ఎన్ఆర్ఈజీఎస్ లో తప్పనిసరిగా నిర్మించుకోవాలని సాలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం మధుసూదన్ రావు అన్నారు. పాచిపెంట మండలంలో కూనం బంధవలస గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడుతూ రైతులందరూ ముఖ్యంగా గిరిజన రైతులు తప్పనిసరిగా పెరటి తోటలు మరియు మిద్దె తోటలు పెంపకం చేపట్టాలని అన్నారు. వాటి ఉత్పత్తులు వినియోగించడం ద్వారా ఆరోగ్యంగా ఉండటమే కాకుండా అదనపు ఆదాయాన్ని పొందవచ్చు అని, పెరటి తోటలు సాగు చేసి ఇంటి ఖర్చులను వెళ్ళదీయవచ్చని తెలిపారు. అలాగే ఏ పంట పండనటువంటి భూములలో నిమ్మ గడ్డి సాగు ద్వారా మంచి ఆదాయం పొందవచ్చని ఎలాంటి నీటి వసతి లేని భూములలో కూడా మూడు లేదా నాలుగు కోతలు నిమ్మగడ్డిని తీయవచ్చు అని తెలిపారు. రైతులు ఏక పంట సాగు విధానాన్ని విడనాడి బహుళ పంటలు వేసుకోవడం ద్వారా చీడపీడలను అదుపులో ఉంచడమే కాకుండా మిత్ర పురుగుల వృద్ధి జరుగుతుందని భూమిలో జీవ వైవిధ్యం పెరుగుతుందని తెలిపారు. అనంతరం మహిళా గిరిజన రైతు దేవి ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా సాగు చేస్తున్న పెరటి మిరప సాగును పరిశీలించారు.పీ కోనవలసలో ఏటీఎం కూరగాయల మోడల్ పరిశీలన : పి కొనవలస గ్రామంలో ప్రకృతి సేద్య సిబ్బంది ఆధ్వర్యంలో రైతు గూనాపు రామారావు నాటుతున్న ఏటీఎం కూరగాయల నమూనాను పరిశీలించారు. సంవత్సరం పొడవునా ప్రతిరోజు ఆదాయాన్ని ఇచ్చే విధంగా 20 సెంట్లు భూమిలో కూరగాయలు ఏటీఎం పద్ధతిలో సాగు చేసుకుంటే రోజువారి ఖర్చులు మరియు ఇతర ప్రధాన పంటలకు అయ్యే ఖర్చులను వేల్లదీయవచ్చని అన్నారు. ఈ నమూనాను మండలంలో విస్తృత పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు అశ్విని, లావణ్య, ప్రకృతి సేద్య సిబ్బంది సురేష్, శ్రీను మరియు కుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా చింతలపోలమ్మ అమ్మవారి వారాలు

**-గిజబ గ్రామంలో ఘనంగా వారాలు పండుగ-నేటితో ముగియనున్న వారాలు-వారాలు పండుగ సందర్భంగా అమ్మవారి ఘటంకు ప్రత్యేక పూజలు**



**గరుగుబిల్లి, మార్చి11,మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని గిజబ గ్రామంలో శ్రీచింతల పోలమ్మ అమ్మ వారి వారాలు పండుగను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈమేరకు శ్రీచింత ల పోలమ్మ అమ్మవారి వారాలు సోమవారం నుంచి ప్రారంభమ య్యాయి. ఈసందర్భంగా మంగళ వారం శ్రీచింతల పోలమ్మ అమ్మవారి ఘటముకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీచింతల పోలమ్మ అమ్మవారి వారాలు పండుగలో భాగంగా బుధవారం ఉదయం అను పోత్సవమును నిర్వహిస్తున్నామని గ్రామ పంచాయతీ సర్పంచ్ మండల భాగ్యలక్ష్మి, ఎంపిటిసి సభ్యులు మరడాన సింహాచలంనాయుడులు, తెలిపారు.

# 30 కేజీల గంజాయి పట్టివేత

## -ముగ్గురు వ్యక్తులు అరెస్టు,-సెల్ ఫోన్లు స్వాధీనం




**పాచిపెంట, మార్చి 11, మేజర్ న్యూస్:**

మండలంలో పికోనవలస పోలీస్ చెక్పోస్ట్ సమీపంలో దుర్గ గుడి వద్ద ముగ్గురు వ్యక్తులు వద్దనుండి 30 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎస్సై కె వెంకట సురేష్ విలేకరులకు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. దుర్గగుడి వద్ద సోమవారం అనుమానాస్పదంగా ముగ్గురు వ్యక్తులు తిరుగుతుండగా స్థానిక ఎస్సై కే వెంకట సురేష్ విచారించగా అక్రమంగా గంజాయి కలిగి ఉండడంతో గుర్తించి వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 30 కేజీల గంజాయి పట్టుకున్నట్లు తెలిపారు. అలాగే వారి సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని సదరు వ్యక్తులు మహమ్మద్ షఫిక్ (కర్ణాటక), దివ్యాన్స్ శుక్ల (ఉత్తర ప్రదేశ్), ఓం శుక్ల (ఉత్తరప్రదేశ్) లపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. సాలూరు రూరల్ సీఐ జి రామకృష్ణ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం సదరు వ్యక్తులను రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలియజేశారు

# యువత పోరు విజయవంతం చేద్దాం

**- నిరుద్యోగులకిచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలి..- పార్టీ ఆఫీసులో పోస్టర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే "వాసుపల్లి"**




**మార్చి 11, మేజర్ న్యూస్:**

అన్ని జిల్లా కేంద్రాల్లో యువత తరపున వైయస్సార్సీపి ఈ నెల 12వ తేదీన జరగనున్న యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దక్షిణ నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పిలుపునిచ్చారు. ఆసీలమెట్ట కార్యాలయంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను దక్షిణ వైసిపి శ్రేణులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే లక్షల ఉద్యోగాలు యువతకు అందించారన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో 17 మెడికల్ కాలేజీలో మంజూరు కాగా నేడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటన్నిటిని ప్రైవేటీకరణ చేసేందుకు సిద్ధపడుతుందన్నారు. తక్షణమే ప్రభుత్వం వారిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి నెలకు 3000 రూపాయలు ఇస్తామని చెప్పిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆనాడు ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని దివంగత వైఎస్సార్ ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. పై మూడు అంశాల పై యువత పక్షాన వైఎస్ఆర్సిపి గళంమెత్తనున్నట్లు వెల్లడించారు. ఉద్యోగులకు అధికారంలోకి వచ్చిన వెంటనే పిఆర్సి అమలు చేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. ఉన్న ఉద్యోగులకే సరిగ్గా జీతాలు ఇవ్వలేకపోతున్నారని, ఇక యువత ఇచ్చిన హామీలు గాలికి వదిలేసారని చంద్రబాబు పవన్ కళ్యాణ్ పై ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ధ్వజమెత్తారు. ఇప్పటికైనా రెడ్ బుక్ రాజ్యాంగం, కక్షపూరిత రాజకీయాలు విడనాడి యువతకు ఉద్యోగ అవకాశాలు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి రామానంద్,29 వ వార్డ్ అధ్యక్షులు పీతల వాసు, 39వ వార్డ్ అధ్యక్షులు మరియు సౌత్ బూత్ కమిటీ అధ్యక్షులు ముజుబ్ ఖాన్, సౌత్ మహిళా అధ్యక్షులు వాసుపల్లి బంగాయమ్మ, బీసీ సెల్ అధ్యక్షులు వెంకటరమణ, సౌత్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షకిల్, సౌత్ సోషల్ మీడియా అధ్యక్షులు బేవార మహేష్, సౌత్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకుల శ్యామ్,వైస్సార్సీపీ సీనియర్ నాయకులు సాగర్, కోరాడ సురేష్, బుల్లెట్ రవి, సంతోష్, రాజు,రఫి,దుర్గ, మాలతీ,నారాయణ మూర్తి,శకుంతల,దుక్క గోపి,బొడ్డు దానరాజ్,గోరపతి శివ, పడాల సూర్య తదితరులు పాల్గొన్నారు.

# పేద మహిళలకు సహాయం

**మునగపాక మార్చి 11 మేజర్ న్యూస్**



మండల కేంద్రమైన మునగపాక ఎస్సీ కాలనీకి చెందిన దొక్కా జ్యోత్స్న కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మరణించారు. ఈ సందర్భంగా దాన ఖర్చుల నిమిత్తం ప్రముఖ పారిశ్రామికవేత్త,ఆడారి దానకర్ణ 5000 రూపాయలు సహాయం అందించారు. ఈ సహాయాన్ని జనసేన మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశు రాం చేతుల మీదుగా ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దొక్కా నాగభూషణం,సూరిశెట్టి అప్పలనాయుడు, రవి, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# కేశవరెడ్డి విద్యా సంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులు ను మోసగించాయి: శ్రీకాకుళం ఎమ్మెల్యే శంకర్

**శ్రీకాకుళం, మార్చి 11, మేజర్ న్యూస్:**




శ్రీకాకుళం, విజయనగరం విశాఖపట్నం జిల్లాలలో కేశవరెడ్డి విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులకు మోసగించారని శాసనసభలో శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ ప్రస్తావించారు. 2010లో ఈ విద్యా సంస్థ ద్వారా విద్యార్థులు జాయిన్ అయ్యారని సుమారు 800 మంది విద్యార్థులు ఈ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేశారని అప్పట్లో ప్రతి విద్యార్థి నుంచి రెండు లక్షల నుండి 8 లక్షల వరకు ఫీజుల రూపంలో వసూలు చేశారని మొత్తం 42 కోట్ల మీద కలెక్షన్ చేసి చేతులు ఎత్తేసారని అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు ప్రశ్నిస్తే ప్రోమ్సరీ నోట్లో చెక్కులు, ఇవ్వడం జరిగిందని, దీనిపై కేశవరెడ్డి కుమారుడు భరత రెడ్డి న్యాయం చేస్తానని చెప్పారు కానీ ఎంతవరకు ఎటువంటి న్యాయం జరగలేదని చాలామంది ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. ఈ విద్యా సంస్థపై 15 కేసులు నమోదయాయని అయినప్పటికీ యాజమాన్యం విద్యార్థుల పట్ల పూర్తి అన్యాయం చేసిందని విద్యార్థులకు తల్లిదండ్రులకు న్యాయం చేయాలని విద్యా శాఖ మంత్రి దీన్ని పరిగణలోకి తీసుకోవాలని కోరారు. శ్రీకాకుళం అర్బన్ శ్రీకాకుళం రూరల్, ఎచ్చెర్ల లో .విద్యాసంస్థలు ఉన్నాయని ఇప్పటికైనా విద్యా శాఖ మంత్రి దృష్టపెట్టి విద్యార్థులకు , తల్లిదండ్రులకు న్యాయం చేయాలని దీనిపై విద్యాశాఖ మంత్రి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

## నాణ్యమైన పోషక విలువలతో కూడిన్న ఆహారాన్ని అందించడమే లక్ష్యం

**-ప్రభుత్వం నిర్దేశించిన మెనూను సక్రమంగా అమలు చేయాలి-రాష్ట ఫుడ్ కమిషన్ సభ్యులు బి కాంతారావు**

**శ్రీకాకుళం, మార్చి 11, మేజర్ న్యూస్:**



నాణ్యమైన పోషక విలువలతో కూడిన్న ఆహారాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట ఫుడ్ కమిషన్ సభ్యులు బి కాంతారావు అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం శ్రీకాకుళలో మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్లు (%వీణఖం%) వాహనాన్ని, అంగన్వాడీ కేంద్రాన్ని, ప్రభుత్వం బాలికొన్నత పాఠశాలలు రాష్ట ఫుడ్ కమిషన్ సభ్యులు బి కాంతారావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్బంగా రాష్ట ఫుడ్ కమిషన్ సభ్యులు ముందిగా గుడివీధిలో డి సి ఎమ్ ఎస్ షాప్ నెంబర్ : 0181053, డిపో నెంబర్: 53, అలాగే 81008, ఏండియు వాహనాన్ని పరిశీలించారు, అనంతరం డి.సి.ఎమ్.ఎస్ గోదాం పరిశీలించి స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు, అరసవిల్లి అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న రికార్డు పరిశీలించి నిర్వాహనాపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వం బలికొన్నత పాఠశాలను సందర్శించి వారికి అందజేస్తున్న మధ్యాహ్న భోజన వంటకాల నాణ్యతను పరిశీలించి విద్యార్థినిలతో ముచ్చటిస్తూ ప్రతీ రోజు అందజేస్తున్న ఆహారం పై ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట ఫుడ్ కమిషన్ సభ్యులు బి కాంతారావు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూను సక్రమంగా అమలు చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందనని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ సూర్య ప్రకాష్ రావు, డీఈఓ తిరుమల చైతన్య, ఐసిడిఎస్ సిడిపిఓ శోభారాణి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ, ఫుడ్ ఇన్స్పెక్టర్, తూనికలు కొలతలు శాఖ , సి.ఎస్.డి.టి చక్రవర్తి, ఎండియూ ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తే సహించేది లేదు : ఏసిపి కాళిదాస్





**గాజువాక, మార్చి 11, మేజర్ న్యూస్**

వేల టన్నులు కొలది తరలిపోతున్న పేదల బియ్యాన్ని చాకచక్యంగా న్యూ పోర్ట్ పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం నాడు న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో హార్బర్ ఎసిపి కాళిదాస్ మాట్లాడుతూ నగర పోలీస్ కమిషనర్ శంక బ్రాతా బాగ్చి ఆదేశాల మేరకు న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల నుంచి అక్రమంగా తరలిపోతున్న పిడిఎస్ రైస్ రవాణాని అరికట్టేందుకు పోలీసులు నడుం బిగించారన్నారు. ఈ నెలలో న్యూ పోర్ట్ పోలీసులు వరుస దాడులు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసి వారి వద్ద నుంచి 5500 కేజీల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారన్నారు. పౌర సరఫరాలకు సంబంధించిన బియ్యాన్ని కొని అక్రమార్గాన తరలిస్తున్న వ్యక్తులపై నిఘా పెడతామని పేదల రేషన్ బియ్యాన్ని తరలిస్తే సహించేది లేదని ఏసిపి కాళిదాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యూ ఫోర్ట్ సీఐ కామేశ్వరరావు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆశీలు వేలంపాట 15వ తేదీకి వాయిదా.. :ఈఓ పి.ద్రాక్షాయిని

**నరసన్నపేట మార్చి 11 మేజర్ న్యూస్ :**



నరసన్నపేట మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయము ఆవరణలో మంగళవారం నిర్వహించిన ఆశీలు బహిరంగ వేలంపాటలో ప్రభుత్వం నిర్ణయించిన టెండర్ ధరావత్తు కంటే తక్కువగా వేలం పాట పాడినందున, నేటి వేలం పాటను రద్దు చేస్తూ, మరల 15వ తేదీన బహిరంగ వేలం నిర్వహించేందుకు డి ఎల్ పి ఓ, ఈవో పి ఆర్ డి, పంచాయితీ అధికారులు నిర్ణయించడమైనదని ఈ ఓ ద్రాక్షాయిని తెలియజేశారు. 2025- 26 ఆర్థిక సంవత్సరమునకు గ్రామపంచాయతీ పరిధిలో ఆశీలు వేలం పాట 1) రోజువారి మార్కెట్ ఆశీలు వసూలుకు సాల్వెన్సీ ధృవపత్రం మూడు లక్షలకు గాను ధరావత్ లక్ష 50వేల రూపాయలు,2) వారపు సంత నందు ఆసీలు వసూలుకు గాను సాల్వెన్సీ ధ్రువ పత్రం మూడు లక్షలుగాను , ధరావత్ 80000, 3) కారు బస్టాండ్ నందు ఆసీలు వసూలుకు సాల్వన్సీ లక్ష రూపాయలు, ధరావత్ 70000,4) చేపల మార్కెట్ సాల్వన్సీ లక్ష రూపాయలు, ధరావత్ 40000 చెల్లించి బహిరంగ వేలంపాట ద్వారా హక్కు పొందాలనుకునే వారందరూ గ్రామపంచాయతీ నిర్వహించే సాల్వెన్సీ సర్టిఫికెట్ను సమర్పించి 15వ తేదీ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించే వేలం పాటలో పాల్గొనవలసిందిగా ఈ ఓ విజ్ఞప్తి చేశారు.

# తారు రోడ్డు నిర్మాణం చేయాలి.



**దుంబ్రిగుడ,మార్చి11,మేజర్ న్యూస్:-**

మొర్రిగుడలో తారు రోడ్డు నిర్మాణం చేయాలని సిపిఎం పార్టీ మండల నాయకులు గసభ మాజీ సర్పంచ్, పి సురేష్ కుమార్,మండల నాయకులు పి సత్యనారాయణ డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మొర్రిగుడ గ్రామంలో పర్యటించి మాట్లాడుతూ-మొర్రిగుడ గ్రామం వరకు తారు రోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు గొందివలస తారు రోడ్డు నుంచి మొర్రిగుడ గ్రామం వరకు గత ప్రభుత్వ హాయంలో ప్యాకేజీ అంచనా విలువ సుమారు రూ 57.8లక్షల రూపాయలు మంజూరైందనీ, అలాగే కొంత వరకు పనులు కూడా జరిగిందని బిల్లు ఇవ్వకపోవడంతో కాంట్రాక్టర్ అర్ధాంతరంగా పనులు నిలిపివేశారనీ చెప్పారు.పలు మార్లు జిల్లా కలెక్టర్, ఐటిడిఎ ప్రోజెక్టు అధికారి వారికి పిర్యాదు చేసిన ఇప్పటికి అయినా కూడా నేటి వరకు రోడ్డు పనులు జరగడం లేదని మండిపడ్డారు.రోడ్డు సౌకర్యం లేక పోవడంతో అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు ఆసుపత్రికి తీసుకుని వెళ్ళడానికి చాలా కష్టంగా ఉందని, అంబులెన్స్ రావడానికి కూడా ఇబ్బందిగా మారిందని తెలిపారు.కూటమి ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి రోడ్డు నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్ పాంగి రాజ్ కుమార్,ఫీసా కార్యదర్శి సోమేశ్ కుమార్, సిపిఎం పార్టీ గసభ పంచాయతీ నాయకులు పి రామారావు,సింహాద్రి, ధర్మరావు, తదితరులు పాల్గొన్నారు.

## దివీస్ కంపెనీ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



**భీమునిపట్నం, మార్చి 11, మేజర్ న్యూస్ :**

భీమిలి మండలం , చిప్పాడ లో ఉన్న దివీస్ కంపెనీ పై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకారుల సంక్షేమ సేవాసంఘం అధ్యక్షులు అల్లిపల్లి యల్లాజీ అన్నారు. మంగళవారం తగరపువలస లో విలేకరులతో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిలి మండలం,చిప్పాడ లో దివీస్ కంపెనీ గత 24 ఏళ్ళు నుంచి ఉందనీ, దివీస్ కంపెనీకి ముందు బిర్లా కంపెనీ ఉండేదనీ, ఆ కంపెనీ వలన హాని ఉండేది కాదనీ అన్నారు. దివీస్ కంపెనీ నుంచి వచ్చే కెమికల్ నీరు సముద్రం లోకి వదిలేయడం వలన చాలా మంది భూములు పాడయిపోతున్నాయనీ చెప్పారు. అంతేకాకుండా సముద్రం లో ఉన్న బ్రిడ్జి నుంచి డైరెక్టుగా పెద్ద పైపులు వేసి కెమికల్ నీటిని సముద్రంలోకి వదిలేస్తున్నారనీ అన్నారు. పైపుల ద్వారా కెమికల్ నీటిని సముద్రం లోకి వదలడం వలన మత్స్య సంపద నాశనం అవుతుందనీ, అంతేకాకుండా తాబేళ్లు అధిక సంఖ్యలో మృత్యువాత పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేసారు. సర్వే నెంబర్ 1 లో దివీస్ కంపెనీ పక్కన ఉన్న సుమారు 50, 60 ఎకరాలు గల వందల కోట్లు విలువ గల భూమిని, పంచాయతీ పేద ప్రజలకు ఇచ్చిన భూమి ని, పంచాయతీ లో ఖాళీగా ఉన్న భూమిని దివీస్ కంపెనీ కబ్జా చేసి పెద్ద గోడలు కట్టారనీ తెలిపారు. ఎవరైనా అడిగితే కేసులు వేస్తామని బెదిరిస్తున్నారనీ తెలిపారు. ఇక్కడ ఉన్న వారు తమ సొంత గ్రామంలో ఉండక వేరే ప్రాంతాలకు వలస పోయారనీ చెప్పారు. ఈ విషయం పై మేము గతంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారికి, జిల్లా కలెక్టర్ కు, ఆర్డీవో, భీమిలి ఎమ్మార్వో కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు అన్నారు. అయినా ఇంత వరకు వారు ఎలాంటి చర్యలు తీసుకోలేక పోవడం బాధాకరమని చెప్పారు. ఇకనైనా ప్రభుత్వం దివీస్ కంపెనీ పై చర్య తీసుకోకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయించిమా సంఘం నుంచి లీగల్ గా ప్రొసీడ్ అవుతామనీ అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకారులసంక్షేమ సేవాసంఘం వైస్ చైర్మన్ పేర్ల ధనలక్ష్మి మాట్లాడుతూ దివీస్ కంపెనీ వలన చాలా నష్టాలు వాటిల్లుతున్నాయనీ, ముఖ్యంగా మహిళలు వారికి సంబంధించిన సమస్యలు తో ఇబ్బందులు పడుతున్నారనీ అన్నారు. ఆ పొల్యూషన్ వలన అనేక తాబేళ్లు చనిపోతున్నాయనీ చెప్పారు. కంపెనీ విడిచే వాయువు వలన అనేక మంది కిడ్నీ సమస్యతో బాధ పడుతున్నారనీ చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి దివీస్ కంపెనీ మూసివేయాలనీ డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో సేవా సంఘం సభ్యులు ఎన్. రామకృష్ణ, పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్య అవసరం

### - డైట్ అధ్యాపకుడు సారిపల్లి త్రినాధరావు



**తగరపువలస, మార్చి 11, మేజర్ న్యూస్ :**

స్థానిక ఒకటవ వార్డు, జి. వి.యం.సి. ప్రాథమిక పాఠశాల, బంగ్లామెట్టను సందర్శించిన భీమునిపట్నం డైట్ సీనియర్ అధ్యాపకుడు సారిపల్లి త్రినాధరావు ఉదయం అసెంబ్లీ సమావేశంలో ఉపాధ్యాయులను, చాత్రోపాధ్యాయులను, విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ప్రస్తుత కాలంలో విలువలతో కూడిన విద్య అవసరమని పాఠ్యాంశాలతో పాటు నైతిక విద్య, పని అనుభవం, ఆరోగ్య విద్య , ప్రత్యేకమైన సమయంలో కథలు చెప్పడం, ఆటలు ఆడించడం తదితర అంశాలలో విద్యార్థులకు తర్ఫీదునివ్వాలన్నారు. చాత్రోపాధ్యాయుల బోధనను, బోధనాసామాగ్రిని పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. పాఠశాల పరిసరాలను ఉపాధ్యాయుల టీచింగ్ నోట్స్, డైరీలు , పాఠ్య ప్రణాళికలను పరిశీలించి సూచనలు సలహాలు ఇచ్చారు. అవసరమైతే విద్యార్థులకు అదనపు సమయానికి కేటాయించి తెలుగు వ్యాకరణం, ఇంగ్లీష్ గ్రామర్ నేర్పించమన్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు భుజించారు. కాలానుగుణంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన గరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెడ్డిపల్లి అప్పలరాజు, నరహరిశెట్టి రమేష్, ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

## వీరనారాయణంలో ఘనంగా శ్రీ అభ ఆంజనేయ తీర్థ మహోత్సవం



**వి మాడుగుల మేజర్ న్యూస్**

ఈ ంో జు వీరనారాయణ%శీ% గ్రామంలో శ్రీ శ్రీ అభ ఆంజనేయ తీర్థం మహోత్సవం ఘనంగా నిర్వహించారు ఉదయం నుండి భక్తులు పాలాభిషేకంతో నెయ్యి అభిషేకాలతో చిటికె భజనతో కోలాటాలతో అంగరంగ వైభంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భారీ అన్న సమారాధన నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాడుగుల మాజీ శాసనసభ్యులు గవి రెడ్డి రామానాయుడు గ్రామ సర్పంచ్ కొండ అప్పారావు ఎడ్ల పందాలు జండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు ఆర్థిక సహాయంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు

## వర్తక సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి పిల్లలకు స్టేషనరీ పంపిణీ..



**గొలుగొండ మార్చి 10 మేజర్ న్యూస్**

గొలుగొండ మండలంలోఎల్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థులకు స్థానిక శ్రీ అల్లూరి వర్తక సంఘం సభ్యులు రానున్న పరీక్షల నిమిత్తం స్టేషనరీ అందజేశారు అనంతరం పెద్దలు మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తుకు పదవ తరగతి పరీక్ష ఎంతో ఇంపార్టెంట్ అని పిల్లలు ఎంతో చక్కగా పరీక్షలు రాసి గ్రామానికి స్కూల్ కి మంచి పేరు తీసుకురావాలని, హై స్కూస్కూల్ మొత్తానికి ఎక్కువ మార్కులు వచ్చిన వారికి ప్రధమ బహుమతి ద్వితీయ బహుమతి తృతీయ బహుమతి పిల్లలకు అందజేస్తామని స్థానిక శ్రీ అల్లూరి వర్తక సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రరావు, నానిబాబు, జోగు బాబు, జోగునాదం, రామకృష్ణ, చక్రి ,శివ ,లక్ష్మి మరియు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గంగమ్మను దర్శించుకున్న మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర

### -పోలమాంబ ను దర్శించుకున్న ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు



**మక్కువ , మార్చి 11, మేజర్ న్యూస్:-**

గిరిజనుల ఆరాధ్య దైవం శీబిల్లిపెద్దవలస శ్రీ గంగమ్మ తల్లిని రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం , గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర, మక్కువ జడ్పిటిసి మావుడి శ్రీనువాసరావు , మక్కువ మండల వైసిపి అధ్యక్షులు మావుడి రంగు నాయుడు లు మంగళవారం నాడు దర్శించుకున్నారు. అలాగే శ్రీ పోలమాంబ అమ్మవారి ఏడవ వారాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు మంగళవారం నాడు శ్రీ పోలమాంబ అమ్మవారిని సతీ సమేతంగా దర్శించుకున్నారు. శీబిల్లిపెద్దవలస గిరిజన దేవత గంగమ్మతల్లి గ్రామ దేవత పండుగ పండగను పురస్కరించుకొని మాజీ డిప్యూటీ సీఎం తో పాటు మక్కువ మండల వైసీపీ నాయకులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారితో పాటు మండలంలో గల వైసీపీ సర్పంచులు , ఎంపీటీసీలు కూడా పాల్గొని శ్రీ గంగమ్మ తల్లిని దర్శించుకున్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ పూడి రమణమ్మ , మాజీ సర్పంచ్ పూడి శ్రీనివాసరావు గృహం వద్ద విందు ఆరగించారు. శ్రీ పోలమాంబ అమ్మవారి 7వ వారాన్ని పురస్కరించుకొని అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు దంపతులకు ఆలయ కార్య నిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ ఆలయ మర్యాదలతో సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శంబర ఎంపీటీసీ తీళ్ల పోలినాయుడు , మాజీ చైర్మన్ వసంతల భాస్కరరావు , మాజీ ఉత్సవ కమిటీ సభ్యులు నైదాన తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా అమ్మవారిని దర్శించుకునే నిమిత్తం వచ్చిన సందర్భంగా మక్కువ మండల ఉపాధ్యాయులు పూలమాల తో సత్కరించారు. శాలువ కప్పి అభినందించారు . ఈ సందర్భంగా శ్రీనివాసుల నాయుడు అందరికీ ధన్యావాదాలు తెలియ పర్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి కృషి చేసి వారి రుణం తీర్చుకుంటానని తెలియపరిచారు. ఈ కార్యక్రమము లో మండల పి ఆర్ టి యు అధ్యక్షులు చింతాడ అప్పా రావు, రాష్ట్ర నాయకులు పైలా పెయిడపు నాయుడు, ఉత్తరాంధ్ర మీడియా కార్యదర్శి బంకపల్లి శివ ప్రసాద్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాడుగుల మండలంలో పెద్దే రు తారకరామారావు రిజర్వాయర్ మరమ్మతులు నిధులు మంజూరు కొరకు వినతిలిపత్రాలు.



**వి మాడుగుల మేజర్ న్యూస్**

ఈరోజు విజయవాడలో గౌరవ శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి తారకరామారావు పెద్ద రిజర్వాయర్ మరమ్మత్తులు కొరకు మరియు లైనింగ్ పనులు చేపట్టడం గురించి ఇరిగేషన్ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు ఛాంబర్ నందు రాష్ట్ర ఇరిగేషన్ ఉన్నతాధికారి ఈ ఎం సి ఇరిగేషన్ అధికారి వెంకటేశ్వరరావు వారు చాంబరు లో కలిసి మరమ్మతులు నిధులు కోసం వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది అదేవిధంగా మాడుగుల లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు జూనియర్ కళాశాల భవన నిర్మాణం నిధులు మంజూరు కొరకు విద్యాశాఖ వారికి వినత పత్రం ఇవ్వడం జరిగింది మాడుగుల మీదుగా ఆర్టీసీ బస్సు పునరుద్ధరణ గురించి మరియు ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణం చెప్పడం గురించి అధికారులకు శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి కలవడం జరిగింది ఆయనతో పాటు మాడుగుల మండల టిడిపి పార్టీ అధ్యక్షులు అద్ది పల్లి జగ్గారావు ప్రధాన కార్యదర్శి ఉండూరు దేవుడు క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్ తెలుగు యువత అధ్యక్షులు వడ్డీ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు

## పోలిపల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు



**మునగపాక మార్చి 11 మేజర్ న్యూస్**

మండలంలోని తోటాడ పంచాయతీ పరిధి,గవర్ల అనకాపల్లి గ్రామంలో కొలువైన శ్రీ పోలిపల్లి అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉదయం గ్రామంలోని మహిళలంతా ఊరేగింపుగా వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు.సర్పంచ్ దొడ్డి మ%శీ%గవేణి కోటేశ్వరరావు అమ్మవారికి విశేష పూజలు చేశారు.ఈ సందర్భంగా భక్తులకు అన్న సమారాధన ఏర్పాటు చేశారు. పరిసర గ్రామాల నుంచి భక్తులు తరలి వచ్చి అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.కార్యక్రమంలో బుద్ధ రవి తదితరులు పాల్గొన్నారు

## లైన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు విస్తరిస్తాం : అధ్యక్షులు రమణ సాహూ..



**నరసన్నపేట మార్చి 11 మేజర్ న్యూస్ :**

నరసన్నపేట పట్టణంలోని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు విస్తరిస్తామని క్లబ్ అధ్యక్షులు రమణ సాహూ అన్నారు. లైన్స్ గవర్నర్ ఎన్ బి ఎస్ ఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన వార్షిక తనిఖీ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గతంలో చేపట్టిన సామాజిక సేవ వివరాలను వివరిస్తూ, రాబోయే రోజుల్లో సామాజిక సేవతోపాటు, ప్రకృతి పరిరక్షణ, విద్య అభివృద్ధికి లైన్స్ క్లబ్ సేవలను విస్తరిస్తుందని నరసన్నపేట లైన్స్ క్లబ్ అధ్యక్షులు రమణ సాహు తెలియజేశారు. నరసన్నపేట పట్టణంలోని ప్రభుత్వ బిసి వసతి గృహ 10వ తరగతి విద్యార్థులకు రానున్న పరీక్షలకు సందర్భముగా పరీక్షప్యాడ్స్,పెన్నులు అందజేశారు. విద్యార్థులందరూ 10వ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని లైన్స్ క్లబ్ అధ్యక్షులు రమణ సాహూ సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఆర్ సి రంగనాథ్, సెక్రటరీ సాయిరాం, బాలగంగాధర్. సదా శివుని కృష్ణ. సాయి శర్మ. పొట్లూరు రమేష్ తూముల శీను, బోయిన్ బాలకృష్ణ,కాసిన రమేష్, నాగరాజు, రంగ, ప్రసాద్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలు పీఎం సూర్య ఘర్ పథకం వినియోగించుకోవాలి



**మునగపాక మార్చి 11 మేజర్ న్యూస్**

మండలంలోని రాజుపేట గ్రామంలో గ్రామ సమైక్య మహిళా సంఘం సమావేశంలో %ణ=ణూ ాూణ% డైజీ హాజరుకావడం జరిగింది ఈ మహిళ గ్రామ సంఘం లో పాలకవర్గ సభ్యులు అజెండా ప్రకారం అన్ని విషయాలు చర్చించటం జరుగుతుందా లేదా అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ పరిశీలన చేయడం జరిగింది అలాగే ఈ సమావేశంలో %జూఎ% సూర్యఘర్ పథకం ప్రతి సభ్యురాలు ఉపయోగించుకొని సబ్సిడీలు పొంది ఇంటి పై సోలార్ కరెంట్ ఉత్పత్తి చేసుకొని కరెంట్ బిల్లులు తగ్గించుకొని అభివృద్ధి చెందాలని తెలియజేయటం జరిగింది సర్. ఈ సమావేశంనకు ముఖ్యంగా %ణ=ణూ% నుండి జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఫైనాన్స్ శ్రీనివాస్ మరియు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ బ్యాంక్ లింకేజ్ కుమారస్వామి హాజరుకావడం జరిగింది మండల %ూజూఎ% బాలరాజు గారు,%జజ% రామకృష్ణ విలేజ్ అసిస్టెంట్ శ్రావణి గ్రామ సంఘం పాలకవర్గ సభ్యులు %జుజ% సభ్యులు హాజరుకావడం జరిగింది సమావేశంలో పుస్తక నిర్వహణ ఆన్లైన్,చెల్లింపులు రికవరీ, బుక్స్ వెరిఫికేషన్ ఆర్థిక లావాదేవీలు పరిశీలించి కొన్ని సూచనలు చెయ్యటం జరిగింది

## కన్నులపండువగా దేముని గుమ్మం వెంకన్న కళ్యాణం.

### -పట్టు వస్త్రాలను సమర్పించిన జనసేన పార్టీ అనకాపల్లి ఇన్చార్జ్ రాంకీ.



**అనకాపల్లి, మార్చి 11, మేజర్ న్యూస్:**

పట్టణంలోని దేముని గుమ్మం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో స్వామివారి వార్షిక కళ్యాణం మహోత్సవం భక్తులకు కన్నులపండువగా నిర్వహించారు. సోమవారం రాత్రి 1:00 వరకు అత్యంత వైభవంగా నిర్వహించిన కళ్యాణాన్ని భక్తులు పారవశ్యంతో వీక్షించి తలంబ్రాలు శిరస్సును ధరించి పరవశించిపోయారు. ఈ కళ్యాణ మహోత్సవానికి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ తరఫున బీమరశెట్టి రాంకీ స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. దేవాలయానికి విచ్చేసిన ఆయనకి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి బేడా మండపం ప్రదక్షణ గావించి స్వామివారికి వారి చేతుల మీదుగా పట్టు వస్త్రాలు సమర్పించారు. దేవాలయం ప్రధాన అర్చకులు పులకండం విజయబాబు, గిరిబాబు, పులకండం ప్రసాదు, పులకండం రాజేష్ ఆధ్వర్యంలో పాంచరాత్ర ఆగమశాస్త్రననుసరించి, కళ్యాణ మహోత్సవం వివరాలను భక్తులకు తెలియజేస్తూ లోక కళ్యాణం కోసం జరుగుతున్న ఈ కళ్యాణం భక్తులకు ప్రజలకు విశేశ ప్రతిఫలాన్ని అందుతుందని తెలియజేసారు ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, కార్యనిర్వహణాదికారి టి రాజ సులోచన కళ్యాణ, కర్తలు పిల్లా వారి కుటుంబ సభ్యులు, కరణం వారి కుటుంబ సభ్యులు, ధర్మకర్తలు గోలి మురళి, వేదుల సూర్యప్రభ, సిహెచ్ నర్సింగరావు, కొణతాల అరుణ, కొణతాల వాసు, సోమాదుల తులసి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## షిరిడి సాయి శాంతి ధామం లో హెూమాలు , నక్షత్ర కలశారాధన



**గాజువాక ,మార్చి 11,మేజర్ న్యూస్**

సమతా నగర్ షిరిడి సాయి శాంతి ధామం లో ఏకాదశ వారోత్సవాల్లో భాగంగా హెూమాలు నక్షత్ర కలశారాధన నిర్వహించారు. ఏకాదశి వారోత్సవాల్లో మూడో రోజు అయిన మంగళవారం నాడు ఆలయ అర్చకులు శ్రీనివాస రావు , శాంతారావుల చే బాబా వారికి ఉదయం 5 గంటలకు కాకడ హారతి , షిరిడి సాయిబాబా కు విశేషా అలంకరణ, విశిష్ట పూజలు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఉదయం 8 గంటల నుంచి గణపతి పూజ, పుణ్యాహచనం, ఋత్విక్ వరుణ, గ్రహ, వాస్తు, యోగినీ సహిత ప్రత్యంగిర, భైరవ ,వారాహి, శరభ క్షేత్రపాలక, సర్వతో భద్ర మండప ఆవాహనలు, అర్చనలు గణపతి ప్రత్యంగిర దుర్గ, వారాహి సహిత లక్ష్మీ కుబేర హెూమాలు చేశారు. సాయంత్రం 4 గంటల నుంచి నక్షత్ర కలశారాధన లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని షిరిడి సాయిబాబా కు పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కొల్లి సత్యంబాబు, ఉపాధ్యక్షులు బి. రవి శేఖర్, కోశాధికారులు పి .సత్యనారాయణ, బి .రామకృష్ణ, మాజీ అధ్యక్షులు బి. లోకేందర్ రెడ్డి, నక్కా లక్ష్మణరావు, బండి శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు , అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో అన్ని వ్యవస్థలు సర్వనాశనం.

## -మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుకు చింతచచ్చినా పుల్ల చావలేదు.-టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరికట్ల విఠల్ రావు ఫైర్.



పలాస,మార్చి 11,మేజర్ న్యూస్.

గడచిన వైసిపి పాలనలో అన్ని వ్యవస్థలు సర్వనాశనం అయ్యాయని,అలాగే గత ఎన్నికల్లో చేసిన మోసాలు,చెప్పిన అబద్ధాలను ప్రజలు తెలుసుకుని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ను ప్రజలు వక్కన పెట్టేశారని, ఆయన వ్యవహారశైలి చింత చచ్చినా పుల్ల చావలేదన్నట్టుగా ఉందని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరికట్ల విఠల్‌రావు ధ్వజమెత్తారు.పలాసలోని టీడీపీ కార్యాలయం నుంచి మంగళవారం ఆయన ఓ వీడియో ద్వారా ప్రకటన విడుదల చేశారు. వ్యవస్థలను వైసీపీ ప్రభుత్వం నాశనం చేయడంతో ఆ దుష్ప్రభావం ప్రజలపై పడిరదన్నారు.అందుకే రికార్డుస్థాయిలో ఈ ప్రాంత ప్రజలు ఓడిరచారన్నారు.ఓటమి నుంచి పాఠాలు నేర్చుకోలేదు సరికదా,ఇంకా ఆ పాతపద్ధతిలోనే లేనివి ఉన్నట్లు ప్రచారం చేస్తూ టీడీపీ నాయకులపై బురద చల్లుకోవడం ఇంకా మానుకోలేదని నిట్టూర్చారు.మీ కుటిల ప్రయత్నాన్ని ప్రజలు గమనిస్తున్నారని,మరింత పలుచన కావద్దని హితవు పలికారు.నిరుద్యోగుల కోసం మీ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు కార్యక్రమాలు చేసుకొని ఉనికిని చాటుకోవాలని హితవు పలికారు.ఇష్టానుసారంగా నోటికి పనిచెబితే మాత్రం ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గతంలో జీడిపప్పుపై అల్లుడు ట్యాక్స్ అని వదంతులు సృష్టించారు..ఇప్పుడు లిక్కర్‌పై అల్లుడు ట్యాక్స్ అంటూ మళ్లీ నీచవ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు.అప్పలరాజు అవినీతి బాగోతాలన్నీ ప్రజలకు తెలుసన్నారు.మత్స్యకారులను ఉద్ధరిస్తానని గతంలో ఆ శాఖ మంత్రిగా ఉండి టీ జెట్టీ కమ్ ఫిష్‌ల్యాండ్ సెంటర్‌ను మంచినీళ్లపేట దగ్గర రూ. 11.95 కోట్లతో మంజూరు చేసిన పనుల్లో కనీసస్థాయిలో పురోగతి సాధించారా,ఆ జెట్టీ ఏమయ్యింది? ఆ నిధులేమయ్యాయని ప్రశ్నించారు.ఆ నిధులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి? అందులో జరిగిన అవినీతి ఎంతనేది వెలికితీస్తే విస్తుపోయే నిజాలు బయటకొచ్చి అప్పలరాజు అసలురంగు బయటపడుతుందన్నారు.ఈ జెట్టీ పనుల్లో కేవలం రూ. 2.26 కోట్లు ఖర్చు చేశారని మిగిలిన సొమ్ము ఏమయ్యిందని ప్రశ్నించారు. అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదనడానికి ఇది ఓ ఉదాహరణని పేర్కొన్నారు.దండుకోవడంలో అప్పలరాజు సిద్ధహస్తుడని,పాల వెల్లువ కార్యక్రమంలో రూ. 2 వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు.ఈ రాష్ట్రంలోని డెయిరీఫారాలను నాశనం చేశారని,పాడి రైతులను తొక్కేశారని ధ్వజమెత్తారు. గుజరాత్ నుంచి అమూల్ కంపెనీ తీసుకొచ్చి కోటానుకోట్లు కొట్టేశారని ఆరోపించారు. అలాగే పలాస మండలంలోని ఎం.ఐ.జి.లే అవుట్‌లో భూములు ఇచ్చిన రైతుల దగ్గర్నుంచి తన అనుచరులతో పది శాతం కమీషన్ తీసుకోలేదా ఈ తంతులో రూ. 2.5 కోట్లు దోచేశారని దుయ్యబట్టారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని పలాస నియోజకవర్గంలో కంకర కొండలను, మెట్టలను మింగేయలేదా అని ప్రశ్నించారు. ఇందుకు ప్రస్తుతం మైనింగ్ శాఖ రూ. 3.65 కోట్ల జరిమానా వేసిందదంటే అక్రమాలు ఏ స్థాయిలో జరిగాయో ఇట్టే అర్థమవుతోందన్నారు.కిడ్నీ ఆసుపత్రి నిర్మాణానికి అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ. 50 కోట్లు మంజూరు చేస్తే,అందుకు అదనంగా మరో రూ. 30 కోట్లను వైసీపీ ప్రభుత్వం మంజూరు చేసిందని,నాలుగేళ్లలో ఒక మంత్రిగా ఉండి అక్కడ ఒక్క డయాలసిస్ యూనిట్ మంజూరు చేయలేదని ఆక్షేపించారు.ఇది ఆయన చేతకానితనానికి ఓ ఉదాహరణగా పేర్కొన్నారు.అయితే ఆ కాంట్రాక్టర్ దగ్గర రూ. 5 కోట్లు గుంజి ప్రజాసదన్ నిర్మించుకున్నారని విమర్శించారు.పలాస కాశీబుగ్గలో షాపుల ఓపెనింగులను గౌరవంగా,ఉచితంగా ప్రారంభోత్సవాలు చేశారా..? భార్య టాక్స్ పేరిట వసూళ్లకు పాల్పడ్డారని సంచలన ఆరోపణలు చేశారు.ఇంకా బుద్ధి తెచ్చుకోకుండా ఇతరులపై బురద చల్లి లాభం పొందాలనుకుంటే అది అవివేకమవుతుందన్నారు.చేసిన పాపాలు వెంటాడుతున్నాయని,తగిన మూల్యం అతి తొందరలోనే చెల్లించుకోక తప్పదని విఠల్ రావు హెచ్చరించారు.

# పార్లమెంటులో అరకు కాఫీ ఘుమఘుమలు

## - లోక్సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాసిన రామన్న.



న్యూఢిల్లీ, మార్చి 11మేజర్ న్యూస్ :

ఆంధ్రప్రదేశ్ లోని గిరిజన ప్రాంతాలలో పండించే అరకు వ్యాలీ కాఫీ ప్రత్యేకతను పార్లమెంటులో ప్రదర్శించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ మేరకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకి లేఖ రాశారు. ఆ లేఖను ఆయన స్వయంగా మంగళవారం అందజేశారు. సేంద్రీయ సాగైన అరకు కాఫీ గొప్ప రుచికి ప్రసిద్ధి చెందింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా 'మన్ కీ బాత్' లో ఈ కాఫీ ప్రత్యేకతను ప్రశంసించారు.పార్లమెంటులో ఈ కాఫీ ప్రత్యేకతను తెలిపే ప్రమోషనల్ ఈవెంట్ నిర్వహించడం, ఈ కాఫీని శాశ్వతంగా అందుబాటులో ఉంచేందుకు పార్లమెంటు ప్రాంగణంలో స్టాల్ ఏర్పాటు చేయడం వంటి ప్రతిపాదనలను రామ్మోహన్ నాయుడు ఈ సందర్భంగా ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పార్లమెంట్ సభ్యులకు, ప్రముఖులకు అరకు కాఫీ రుచిని పరిచయం చేయడంతో పాటు గిరిజన రైతులకి దీర్ఘకాలిక మార్కెట్ అవకాశాలను సృష్టించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి అనుమతి, సహకారం అందించవలసిందిగా ఓం బిర్లాను రామ్మోహన్ నాయుడు కోరారు.

# దివ్యాంగ బాలబాలికలకు ఎన్.టి.పీ.సి. పరవాడ ఉపకారణాల వితరణ

అనకాపల్లి ప్రతినిధి, మార్చి 11, మేజర్ న్యూస్‌బీ

నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్ టి పి సి) పరవాడ వారు దివ్యాంగ బాలబాలికలకు 12.99 లక్షల విలువ గల ఉపకారణాలు అందజేయడం హర్షించదగ్గ విషయమని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అన్నారు. మంగళవారం పరవాడ-ఎన్.టి.పి.సి.కి చెందిన సంయుక్త ఫంక్షన్ హాల్ లో నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ పరవాడ మరియు సమగ్ర శిక్ష అభియాన్ సంయుక్తంగా నిర్వహించిన ఉపకరణాల వితరణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగ బాలబాలికల మానసిక, విద్యాభివృద్ధికి తల్లిదండ్రుల, రిసోర్స్ ఉపాధ్యాయుల సహాయ, సహకారాలు ఎంతో ముఖ్యమన్నారు. యిప్పుడు అందిస్తున్న ఉపకరణాలు వారి అభివృద్ధికి తోడ్పడతాయని తల్లిదండ్రులు, రిసోర్స్ ఉపాధ్యాయులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమగ్ర శిక్ష అభియాన్ దివ్యాంగ బాలబాలికలకు ఇటువంటి మంచి కార్యక్రమాలు అమలు చేయడంపై ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు.జిల్లా సమగ్ర శిక్ష, అదనపు పథక సంచాలకులు డాక్టర్ జయప్రకాశ్ మాట్లాడుతూ గతంలోఎన్.టి.పి. సి -పరవాడ, ఉమ్మడి విశాఖ జిల్లాలో 43 భవిత కేంద్రాలకు 12 లక్షల విలువ గల ఉపకరణాలు అందజేశారని, ప్రస్తుతం 12.99 లక్షలతో అనకాపల్లి జిల్లాలో 24 భవిత కేంద్రాలకు ఆరు సహిత విద్యా రిసోర్స్ రూములకు ఉపకరణాలు అందజేయడం జరిగిందని తెలియజేశారు. ఎన్టిపిసి పరవాడ కార్యనిర్వాహక సంచాలకులు సమీర్ శర్మ మాట్లాడుతూ కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ టసి ఎస్ ఆర్ ) కార్యక్రమంలో భాగంగా విద్య, వైద్య, బాలికా సాధికారత, ఉపకార వేతనాలు వంటి సామాజిక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు అమలు చేస్తామని ఆయన తెలియజేశారు. అనంతరం మండలాల వారీగా భవిత కేంద్రాలకు మరియు దివ్యాంగ బాలబాలికలకు ఉపకరణాలను కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి హెచ్ ఓ డి సమీర్ శర్మ జిల్లా సహిత విద్య సమన్వయ అధికారిని బి. శకుంతల, వివిధ మండలాల రిసోర్స్ ఉపాధ్యాయులు , ప్రత్యేక ఉపాధ్యాయులు దివ్యాంగ బాలబాలికలు, తల్లిదండ్రులు ఎన్.టి.పి సి. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలోనే అన్ని రంగాలు అభివృద్ధి.

## -మాజీ మంత్రి గౌతు శ్యామ సుందర శివాజీ.



పలాస,మార్చి 11,మేజర్ న్యూస్.

కూటమి ప్రభుత్వంలోనే అన్ని రంగాలు అభివృద్ధి పథం లో దూసుకుపోతుందని మాజీ మంత్రి గౌతు శ్యామ సుందర శివాజీ అన్నారు.పలాస నియోజక వర్గం మందస మండలం హరిపురం గ్రామం లో మంగళవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.అనంతరం మందస రైల్వే స్టేషన్ లో రైల్వే స్టేషన్ కు సమీపంలో లో గల కొత్త కమలాపురం గ్రామస్తులు చాలా సంవత్సరాల నుండి రైల్వే స్టేషన్ లో ట్రైన్లు ఆగిన సమయంలో ఇటు,అటు రాకపోకలకు ట్రైన్లు కింద నుండి విద్యార్థులు ప్రజలు వెళ్లి అవస్థలకు గురయ్యేవారని ఆ గ్రామ ప్రజలు పలాస శాసనసభ్యులు గౌతు శిరీష దృష్టికి తీసుకురావడంతో కేంద్ర మంత్రి వర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు సహకారంతో రైల్వే మంత్రి కి ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలియజేసి ఆ గ్రామానికి ఫుట్ ఓవర్ బ్రిడ్జిని మంజూరు చేయించడం జరిగింది.ఆ బ్రిడ్జి పనులు చక చకా జరుగుతున్నాయి.ఆ పనులను మాజీమంత్రి గౌతు శివాజీ మంగళవారం పరిశీలించారు.అలాగే అదే గ్రామంలో ఉన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చెమల్ల శంకర్రావు,పులారి యాదవ రావు,ఆంధ్రజ్యోతి సీనియర్ పాత్రికేయులు బొంగి సూర్యనారాయణ ఆరోగ్య పరిస్థితి బాగోలేదని తెలిసి వారిని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. బేతాళపురం,అంబుగాం గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కార్యకర్తల కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల టిడిపి అధ్యక్షులు భావన దుర్యోధన,దాసరి తాతారావు,బమ్మిడి కర్రయ్య,లబ్బ రుద్రయ్య,ముంజేటి చంద్రశేఖర్,బైరిశెట్టి గున్నయ్య,కొత్ర ఆనందరావు,మామిడి తాతారావు,సీపాన మోహనరావు,గున్న రామారావు,పాలిన తాతారావు,సూరాడ వాసు,జుత్తు అప్పలస్వామి,దున్న తిరుపతి, చౌదరి మురళీకృష్ణ,మండల లచ్చయ్య,బత్తిన తారక్,కొర్నాన.మురళి,రెళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్లో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు కోసం స్పీకర్ కు వినతిపత్రం అందించిన ఎంపీలు ఎంపీలు



అనకాపల్లి ప్రతినిధి మార్చి 11 మేజర్ న్యూస్

దేశ రాజధానిలో పార్లమెంటు భవనంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సంస్కృతి ఉట్టిపడే విధంగా అరకు కాఫీ స్టాల్ ను ఏర్పాటు చేయాలని రాష్ట్రానికి చెందిన తెలుగుదేశం పార్టీ ఎంపీలు లోక్సభ స్పీకర్ కు వినతి పత్రం అందించారు. ఆంధ్రప్రదేశ్ యొక్క గొప్ప గిరిజన వారసత్వం మరియు సేంద్రీయ వ్యవసాయం కు చిహ్నంగా మన అరకు కాఫీ. అరకు కాఫీని ప్రోత్సహించడానికి మంగళవారం లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ని , కేంద్ర విమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు గ మరియు సీఎం రమేష్ లు కలిశారు ఈ సందర్భంగా అరకు కాఫీ విశిష్టతనుపార్లమెంటులో అరకు కాఫీ ప్రచారం కోసం ప్రత్యేకమైన కార్యక్రమాన్ని మరియు అరాకు కాఫీ కోసం శాశ్వతం గా ఒక స్టాల్ ఏర్పాటు చేయమని కోరారు . తోటి పార్లమెంట్ సభ్యులు మరియు ప్రముఖులను ఈ కాఫీ యొక్క ప్రత్యేకమైన రుచులకు దగ్గరగా తీసుకురావాలని మా ప్రయత్నం అని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ స్థానిక విలేకరులకు తెలిపారు. స్పీకర్ శ్రీ ఓం బిర్లా సానుకూలంగా స్పందించి, ప్రత్యేక చొరవతో ప్రస్తుతం జరుగుతున్న సమావేశాల లోనే ప్రారంభించేలా కృషి చేస్తాము అని హామీ ఇచ్చారని తెలిపారు.ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, మేము గిరిజనుల అభివృద్ధికి మరియు అరకు కాఫీని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చారిని లక్ష్యంగా పెట్టుకున్నాము అని స్పష్టం చేశారు.

# దేశపాత్రుని వాని పాలెం లో హై మాక్స్ లైట్లు ప్రారంభం




పరవాడ మార్చి 11 మేజర్ న్యూస్

పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సహాయ సహకారాలతో జీవీఎంసీ 79 వార్డును అభివృద్ధి చేస్తున్నామని కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు అన్నారు మంగళవారం ఎమ్మెల్యే పంచకర్ల చొరవతో దేశపాత్రుని వానిపాలెం దాని శివారు గ్రామాలలో ప్రత్యేకంగా రింగులతో కూడిన హై మాక్స్ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయగా వాటిని గ్రామ పెద్దలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ మాట్లాడుతూ తమ వార్డులో భవిష్యత్తులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నామని ప్రజా అవసరాలరీత్యా సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయి నగర్ కాలనీలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఒక రింగు లైటు, శ్రీ సాయి నగర్ వెళ్లే మెయిన్ రోడ్ లో ఒక రింగు లైటు, దేశపాత్రుని పాలెం రామాలయం వద్ద ఒక రింగు లైటు, అలాగే జాజులవానిపాలెం కళ్యాణమండపం వద్ద ఒకటి, జాజులవానిపాలెం బోనంగి జంక్షన్ వద్ద ఒక రింగ్ లేటు మొత్తం ఐదు రింగ్ లైట్లను లను, ప్రారంభోత్సవం చేయడం చాలా ఆనందంగా ఉందని, అలాగే త్వరలో కొత్త వీధిలైట్లు కూడా ఏర్పాటు చేస్తానని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వార్డు అధ్యక్షులు మచ్చ శివ, నాయకులు కరణం అప్పారావు, జాజుల చి న్నారావు, పూడి బాబురావు, మోహన్ రావు, తదితర గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

# డబ్బీరు గాయత్రికి 'మహిళా రత్న' పురస్కారం



విశాఖపట్నం, మార్చి 11, మేజర్ న్యూస్

ఏవీఎన్ కళాశాల తెలుగు అధ్యాపకురాలు, సాహిత్య కృషీవలురు డబ్బీరు గాయత్రికి 'మహిళా రత్న' అవార్డు లభించింది. మహిళా దినోత్సవం సందర్భంగా విశాఖలోని అల్లూరి భవన్‌లో ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నటసింహ నందమూరి బాలకృష్ణ నిర్విరామ సంగీత విభావరి కార్యక్రమంలో భాగంగా గాయత్రికి ఈ అవార్డును పోలీస్ కమిషనర్ శంకబ్రత బగ్చీ ఈ అవార్డును అందజేశారు. ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ కంచర్ల అచ్యుత రావు ఈ సందర్భంగా గాయత్రి సేవల్ని అభినందిస్తూ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏవీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. సింహాద్రి నాయుడు, అధ్యాపకులు గాయత్రికి అభినందనలు తెలియజేశారు. అదే విధంగా శిష్టకరణ యువత అధ్యక్షులు మానాపురం సురేష్ కుమార్‌తో పాటు స్టేట్ సోషల్ మీడియా చైర్మన్ సన్ మూర్తి తదితరులు గాయత్రికి ప్రత్యేకంగా అభినందించారు.

# సమ్మర్ క్రాస్ ప్రోగ్రాం ప్రారంభించిన ఎంపీపీ




పాచిపెంట, మార్చి 11, మేజర్ న్యూస్:

మండల కేంద్రమైన స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం సమ్మర్ క్యాష్ ప్రోగ్రాం ను ఎంపీడీవో బి వి జె పాత్రో ఆధ్వర్యంలో ఎంపీపీ బి ప్రమీల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బి ప్రమీల మాట్లాడుతూ మండలంలో వేసవిలో త్రాగునీరు ఎద్దడి రాకుండా ఉండేందుకు ఈ సమ్మర్ క్రాస్ ప్రోగ్రాముని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రోగ్రాం 45 రోజులు నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, ఆర్ డబ్ల్యు ఎస్ డి ఈ ఈ, ఏ ఈ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# 'నీకూ పిల్లలున్నారు..నాకూ ఫ్యామిలీ ఉందిగా'

## -మేఘాలయా హెూటల్‌లో ఎన్నారై మహిళ మృతి ఆఖరి మాటలు

విశాఖపట్నం, మార్చి 10, మేజర్ న్యూస్ :



ఇద్దరు వేర్వేరు వ్యక్తుల మధ్య ఉన్న సాన్నిహిత్య సంబంధమే ఓ మహిళ జీవితం ఆత్మహత్యకు కారణమైంది. హెూటల్ మేఘాలయలో ఈ నెల 6న చోటు చేసుకున్న అమెరికాకు చెందిన ఎన్నారై మహిళ కె. రోజా (48) ఆత్మహత్య కేసులో నిందితుడ్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు తెలుసుకున్న వ్యాఖ్యలివేనని తెలిసింది. 'నీకూ పిల్లలున్నారు..నాకూ ఫ్యామిలీ ఉంది'గా అంటూ సదరు మహిళ ఎన్నారై వైద్యుడు డాక్టర్ పిల్లా శ్రీధర్‌తో చెప్పిన ఆఖరి మాటలుగా పోలీసులు గుర్తించినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. శ్రీధర్‌కు, రోజాకు ఎప్పటి నుంచో పరిచయం ఉందని, ఆ పరిచయంతోనే ఇద్దరూ వేర్వేరుగా అమెరికా నుంచి వచ్చి మేఘాలయా హెూటల్‌లో కలుసుకున్నారని పోలీసులు చెబుతున్నారు. అయితే గదిలో ఏకాంతంగా ఉన్నప్పుడు వారిద్దరి మధ్య చిన్నపాటి వాగ్వివాదం జరిగిందని, అందుకు క్షణికావేశంలో రోజా బాత్‌రూంకు వెళ్లి ఆత్మహత్యకు పాల్పడిరదని, అందుకే శ్రీధర్‌ను అరెస్టు చేశామని పోలీసులు చెబుతున్నారు. అయితే కుటుంబ సంబంధిత సున్నిత అంశం కావడంతో బాధిత కుటుంబ సభ్యుల విజ్ఞప్తి మేరకు పూర్తి వివరాల్ని వెల్లడిరచలేకపోతున్నామని పోలీసులు చెబుతున్నప్పటికీ పలు అనుమానాల్ని మాత్రం నివృత్తి చేయలేకపోతున్నారు. ఆర్థిక లావాదేవీలేవీ ఈ ఆత్మహత్యకు కారణం కాదని, డాక్టర్ పి.శ్రీధర్‌ను అదుపులోకి తీసుకున్న సమయంలో ఆయన చెప్పిన మాటలివేనని తేలింది. 'నీకెలా కనిపిస్తున్నానంటూ రోజా శ్రీధర్‌తో ప్రశ్నించినట్టు కూడా తెలుస్తోంది. దీంతో వారిద్దరి మధ్య జరిగిన వాగ్వివాదమే ఆమె ఆత్మహత్యకు దారి తీసి ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉంటే రోజా ఒంటిపై ఉన్న బంగారంతో పాటు ఆమె హ్యాండ్ బ్యాగులో ఉన్న రూ.9వేల నగదును కూడా ఆమె మేనల్లుడికి అందజేశారని తెలిసింది. ఇప్పటికే రోజా కుటుంబ సభ్యులిచ్చిన వివరాల మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారని, ఏ సమయంలోన్కెనా మరోమారు డాక్టర్ శ్రీధర్‌ను కోర్టు అనుమతితో కస్టడీలోకి తీసుకునే అవకాశం ఉందని పోలీసులు చెబుతున్నారు. రోజా ఆత్మహత్యకు గల పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందనే చెబుతున్నారు. ఆమె పోస్టుమార్టం నివేదిక వస్తే మరిన్ని వివరాలు తెలిసే అవకాశముందంటున్నారు.

# హత్యకేసులో నిందితుడికి జీవితఖైదు, జరిమానా

## -విధిస్తూ తీర్పునిచ్చిన విశాఖ రెండో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి సీకే గాయత్రి దేవి-కేసును వాదించిన జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కాండ్రేగుల జగదీశ్వరరావు

విశాఖపట్నం, మార్చి 11, మేజర్ న్యూస్ :



ఓ వ్యక్తిని హత్య చేసిన కేసులో నిందితుడు కొండవీటి శివకు యావజ్జీవ కారాగార శిక్షతో పాటు బాధిత కుటుంబానికి రూ.3లక్షల నష్ట పరిహారం అందజేయాలని విశాఖలోని రెండో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి సీకే గాయత్రి దేవి మంగళవారం తీర్పునిచ్చారు. జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కాండ్రేగుల జగదీశ్వరరావు తెలియజేసిన వివరాలిలా ఉన్నాయి. కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని బర్మాక్యాంపు ఇందిరానగర్ ప్రాంతానికి చెందిన పైడి రమేష్ ఆటోడ్రైవర్‌గా ఉంటున్నాడు. ఆయనకు పీఆర్ గార్డెన్స్‌కు చెందిన కొండవీటి శివతో పరిచయం ఏర్పడిరది. ఈ నేపథ్యంలో ఆగస్టు 11, 2021న రాత్రి వేళ ఊర్వశీ కూడలి రావిచెట్టు వద్ద ఇద్దరూ మద్యం మత్తులో వాదులాడుకున్నారు. రమేష్‌ను చేత్తో ఇష్టానుసారంగా కొట్టి అనంతరం పక్కనే ఉన్న చెక్క తీసుకుని తలపైనా, వీపు పైనా బాదేసి అక్కడి నుంచి కొండవీటి శివ పారిపోయాడు. తనకు జరిగిన విషయాన్ని రమేష్ తన భార్య భారతికి ఫోన్ చేసి చెప్పగా, భారతి అక్కడకు చేరుకుని ఆటోలో ఆయన్ను ఇంటికి తీసుకు వెళ్లింది. మరుచటి రోజు రమేష్‌కు ఫిట్స్ రావడంతో కేజీహెచ్‌కు తరలించారు. స్కానింగ్ చేయగా బ్రెయిన్‌లో రక్తం గడ్డ కట్టినట్టు ఉందని వైద్యులు తెలిపారు. ఎమ్మెల్సీ సమాచారంతో పాటు భారతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కంచరపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో చికిత్స పొందుతూ అదే నెల 13న రమేష్ మృతి చెందాడు. పోలీసులు ఈ కేసును అప్పటి ఐపీసీ సెక్షన్ 302 ప్రకారం ఆల్టర్ చేసి, నిందితుడు కొండవీటి శివను అరెస్టు చేశారు. కేసు దర్యాప్తు అనంతరం పోలీసులు సరైన సాక్ష్యాధారాల్ని కోర్టుకు సమర్పించారు. పోలీసుల తరఫున కాండ్రేగుల జగదీశ్వరరావు వాదనలు వినిపించారు. కేసు రుజువు కావడంతో న్యాయమూర్తి పై విధంగా తీర్పునిచ్చారు. ఇదిలా ఉంటే నిందితుడికి గతంలోనూ పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో 21కేసులున్నాయని, నిందితుడికి శిక్ష పడడంతో కృషి చేసిన పీపీ జగదీశ్వరరావుతో పాటు దర్యాప్తు అధికారి అప్పటి సీఐ ఎస్. విజయ్‌కుమార్, కోర్టు ల్కెజనింగ్ డబ్ల్యూహెచ్‌సీ ఎస్‌వీఎస్ భవానీలకు నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బగ్చీ అభినందించారు.

# విశాఖలో నలుగురు సీఐలకు స్థానచలనం

## -భీమిలి సీఐగా తిరుమలరావు, త్రీటౌన్ ఇన్స్‌పెక్టర్‌గా పైడయ్య -త్రీటౌన్ సీఐ రమణయ్య బదిలీపై చర్చ

విశాఖపట్నం, మార్చి 11, మేజర్ న్యూస్

విశాఖ సిటీ పోలీస్ శాఖలో నలుగురు సీఐలకు స్థానచలనం కలిగింది. ఈ మేరకు నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బగ్చీ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. భీమిలి సీఐగా పని చేస్తున్న బొడ్డేపల్లి సుధాకర్ (2009బ్యాచ్)ను విశాఖ రేంజికి సరెండర్ చేశారు. ఆయన స్థానంలో ప్రస్తుతం టూటౌన్ సీఐగా పని చేస్తున్న బి.తిరుమలరావు (1998 బ్యాచ్)ను వేశారు. అదే విధంగా త్రీటౌన్ సీఐ రమణయ్య (2004 బ్యాచ్)ను ఆ స్టేషన్ నుంచి తప్పించారు. ఇటీవల మేఘాలయ హెూటల్‌లో చోటు చేసుకున్న ఎన్నారై మహిళ ఆత్మహత్య కేసులో ఆయన నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలున్నాయి. అయితే రమణయ్య ఇది వరకే అనారోగ్యం కారణంగా విజిలెన్స్ విభాగానికి దరఖాస్తు చేసుకోగా, అక్కడి నుంచి పిలుపొచ్చిందని, అందుకే వెళ్లిపోయి ఉండొచ్చని కూడా చెబుతున్నారు. త్రీటౌన్ సీఐగా ప్రస్తుతం స్పెషల్ బ్రాంచీ (ఎస్బీ)లో పని చేస్తున్న పి.పైడయ్య (2002బ్యాచ్)ను నియమించారు. ప్రస్తుతానికి టూటౌన్, ఎస్బీకి ఇంకా ఎవర్నీ నియమించలేదు. ఇదిలా ఉంటే విజిలెన్స్ ఇన్స్‌పెక్టర్‌గా పని చేసి ఇటీవలే సిటీ వీఆర్‌కు వచ్చిన తిరుపతిరావును టూటౌన్‌కు వేస్తారనే ప్రచారం జరుగుతోంది.

## ఎస్ డబ్ల్యుపి సి షెడ్లు పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### - ఎంపీడీవో ఎస్ రామకృష్ణ



**బాడంగి, మార్చి 11, మేజర్ న్యూస్:**

మండలంలో గల ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లు పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు మంగళవారం ఆయన పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ ఆదేశాలతో మండలం లోని అన్ని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను అభివృద్ధి చేసే దశలో పర్యవేక్షణలో భాగంగా భీమవరం ఎస్ డబ్ల్యు పి సి షెడ్ ను పరిశీలించి షెడ్ చుట్టూ కంచె వేయించి మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని అన్ని ఎస్ డబ్ల్యు పి సి షెడ్స్ కచ్చితంగా పని చేయాలని గ్రామ పంచాయతీ కి కేటాయించిన హరిత రాయబారులు( క్లాప్ మిత్ర) అందరూ ఈ కేంద్రాలకు ఊరిలో తయారు అవుతున్న చెత్తను తీసుకువచ్చి మంచి ఎరువు తయారు చేసే దిశగా పని చేసి సంపద కేంద్రాలుగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు పంచాయతీ కార్యదర్శులు వీటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించి కావలసిన వనరులు సమకూర్చే దిశ గా పని చేయాలని అన్నారు ఈ కార్యక్రమం లో ఆయన తో పాటు గ్రామ పంచాయతీ ఆఫీసర్ సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి బంగారు బాబు పాల్గొన్నారు.

## పరీక్ష సహాయకులకు ఘన సత్కారం



**బాడంగి, మార్చి 11, మేజర్ న్యూస్:**

బాడంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 8,9 వ తరగతి విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరువుతున్న 18 మంది దివ్యాంగ విద్యార్థులకు పరీక్షలు రాయటంలో స్క్రైబ్ గా వ్యవహరించిన జె వందన, ఎన్ స్నేహిత,కె అరుణ, ఏ ప్రియాంక, పూజిత, విజయలక్ష్మి, లవకుమార్, సాహితి, తేజ్కిరణ్, కోమలి, శ్రీహితలను మంగళవారం బాడంగి ఎంపీటీసీ సభ్యులు దేవరాపల్లి శ్రీనివాసరావు, హెచ్ఎం సత్యన్నారాయణ ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగాఎంపీటీసి మాట్లాడుతూ విద్యార్థులందరూ చిన్నప్పటినుండే సామాజిక సేవ, అవసరం ఉన్నవారికి ఆదుకోవటంలో ముందుండాలని దివ్యాంగులకు సేవచేస్తే విశ్వమామావులకు సేవచేసినట్టే అని ఇదే పాఠశాలలో పదో తరగతి చదివి ఇంటర్మీడియట్ కూడా దివ్యాంగులు చదవడం చాలా గొప్ప విషయమని ఈ స్థాయికి రావటంలో సహకరించిన ప్రత్యేక ఉపాధ్యాయులు కొల్లి ఈశ్వరరావుని తల్లిదండ్రులును అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,జూనియర్ సహాయకులు తెంటు రాము,దివ్యాంగ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జగన్ యువతపోరు పిలుపు హాస్యాస్పదం

**విజయనగరం టౌన్ , మార్చి11, మేజర్ న్యూస్ :**



గత అయిదేళ్ళు ఫీజులు సక్రమంగా ఇవ్వకుండా అనేక రకాలుగా విద్యార్థులను ఇబ్బంది పెట్టిన జగన్ రెడ్డి యువత పోరు కి పిలుపు ఇవ్వడం హాస్యాస్పదం అని తెలుగు యువత అధ్యక్షుడు వేమలి చైతన్య బాబు అన్నారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు..వైయస్ఆర్సీపీ ప్రభుత్వం గతంలో ఉన్న ఫీజు రీఇంబెర్స్మెంట్ విధానాన్ని మాత్రమే విద్యా దీవెన గా మార్చారు తప్ప చేసిందేమీ లేదని అన్నారు. 2014-19 వరకు 16 లక్షల మంది విద్యార్థులకు తెలుగుదేశం ప్రభుత్వం ఫీజు రీఇంబెర్స్మెంట్ ఇస్తే జగన్ రెడ్డి పాలనలో కేవలం 9 లక్షల మందికే లబ్ధి చేకూర్చి 7 లక్షల మందిని వదిలేశారని అన్నారు. 2019 కు ముందు ప్రభుత్వమే ఫీజు కళాశాల లకు చెల్లించడం వలన విద్యార్థుల పై ఎటువంటి ఒత్తిడి లేదని, జగన్ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రుల అకౌంట్ కి డబ్బులు అని మార్చడం , అవి సకాలంలో ఇవ్వకపోవడం వలన విద్యార్థులను కళాశాల నుండి ఇంటికి పంపే పరిస్థితి, పరీక్షలు వ్రాయడానికి కి కూడా అనుమతి ఇవ్వని పరిస్థితి గత ప్రభుత్వంలో ఏర్పడిందని అన్నారు. వైయస్సార్సీపీ చేపట్టనున్న ఫీజు పోరులో విదార్థులకు ఎగ్గొట్టిన నాలుగు విడతల ఫీజుతో పాటు, జగన్ రెడ్డి పెట్టిన బకాయిలు ఫీజు రీఇంబెర్స్మెంట్ కి 2832 కోట్లు, వసతి దీవెన కి 989 కోట్లు, పీజీ ఫీజు రీఇంబెర్స్మెంట్ కి 450 కోట్లు మొత్తంగా 4221 కోట్లు కోసం చెప్పాలని అన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం రూ.788 కోట్ల ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేసిందనీ, వివిధ కళాశాలల్లో నిలిచిపోయిన సర్టిఫికెట్లను విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకున్నదని అన్నారు.

## వేసవిలో తాగునీటి ఇక్కట్లు లేకుండా చూడండి



**విజయనగరం టౌన్ , మార్చి11 , మేజర్ న్యూస్ :**

రానున్న వేసవిలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు తాగునీటి ఇక్కట్లు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ ని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు మంగళవారం కలెక్టర్ ని కలసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ప్రతి గ్రామంలో జిల్లా పరిషత్,పంచాయితీ ల అద్వర్యం లో గతంలో వేసిన గొట్టపు బావులు పనిచెయ్యక రిపేరుల్లో ఉన్నాయని వాటిని తక్షణమే రిపేరు చేసి ప్రజలకు అందుబాటులో ఉం నెల్లిమర్ల నగరపంచాయతీ, రూరల్ మండలంలో ప్రభుత్వ స్థలాల్లో ఇళ ్ళ నిర్మించుకున్న వారు క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ పి సుదర్శనరావు పిలుపునిచ్చారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2019 అక్టోబర్ 15వ తేదీకి ముందు ఎటువంటి అభ్యంతరాలు లేని ప్రభుత్వ స్థలాల్లో ఇళ్ళు నిర్మించుకున్న వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అటువంటి వారు వార్డు, గ్రామ సచివాలయాల్లోనూ, మీసేవ కేంద్రాల్లోనూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను పరిశీలించి, విచారణ చేపట్టిన తర్వాత క్రమబద్ధీకరణ చేపడతామని తహసీల్దార్ పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వం జీఓ నంబర్ 30 జారీచేసిందని తహసీల్దార్ చెప్పారు.

## జనసేన ఆవిర్భావ దినోత్సవ సభ విజయవంతం చేయాలి



**నెల్లిమర్ల, మార్చి 11, మేజర్ న్యూస్:**

ఈనెల 14వ తేదీన పిఠాపురంలో నిర్వహించనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని ఆ పార్టీ నెల్లిమర్ల నగరపంచాయతీ నాయకులు జనా ప్రసాద్, అప్పికొండ రవికుమార్, రవ్వా నాని పిలుపునిచ్చారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో పార్టీ ఆవిర్భావ సభపై సన్నాహక సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ 2024 ఎన్నికల తర్వాత జరుగుతున్న పార్టీ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆధ్వర్యంలో సభకు అధిక సంఖ్యలో బయలుదేరాలని కోరారు. సమావేశంలో పార్టీ నాయకులు నల్లి చంద్రశేఖర్, ఎంఎం నాయుడు, మజ్జి రాంబాబు, పలిశెట్టి దొరబాబు, బంగారు శంకరరావు, భానుప్రకాష్, వాసు, శంకర్, చిన్న, పళని, రవి, భాష, కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి



**నెల్లిమర్ల, మార్చి 11, మేజర్ న్యూస్:**

నెల్లిమర్ల నగరపంచాయతీ, రూరల్ మండలంలో ప్రభుత్వ స్థలాల్లో ఇళ్ళు నిర్మించుకున్న వారు క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ పి సుదర్శనరావు పిలుపునిచ్చారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2019 అక్టోబర్ 15వ తేదీకి ముందు ఎటువంటి అభ్యంతరాలు లేని ప్రభుత్వ స్థలాల్లో ఇళ్ళు నిర్మించుకున్న వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అటువంటి వారు వార్డు, గ్రామ సచివాలయాల్లోనూ, మీసేవ కేంద్రాల్లోనూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను పరిశీలించి, విచారణ చేపట్టిన తర్వాత క్రమబద్ధీకరణ చేపడతామని తహసీల్దార్ పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వం జీఓ నంబర్ 30 జారీచేసిందని తహసీల్దార్ చెప్పారు

## ఉల్లాస్ కార్యక్రమం క్రింద నమోదైన వయోజనులకు 3 గంటల పరీక్ష

### -జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్



**విజయనగరం బ్యూరో, మార్చి 11 , మేజర్ న్యూస్:**

జిల్లాలో ఉల్లాస్ కార్యక్రమం క్రింద నమోదైన నిరక్షరాశ్యులైన వయోజనులకు 3 గంటల పరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. ఈ పరీక్ష ఈ నెల 23 న ఉదయం 10 గంటల నుండి 5 గంటల వరకు జరుగుతుందని, ఈ మధ్యలో ఏ 3 గంటలైనా అభ్యర్థులు పరీక్షను రాయవచ్చునని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సుమారు 48 వేల మంది ఈ పరీక్ష రాయనున్నారని, అందుకోసం 875 పాఠశాలలను గుర్తించి పరీక్షా కేంద్రాల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మంగళవారం కలెక్టర్ తన ఛాంబర్లో ఉల్లాస్ (%ఖీంచీూ- టశీబఅ- ఝఅశీఖుశ్రీ శ్రీఈవత్ఖుఎఎ ఉ చీబఎవత్ఖుఎఎ-ూంంవంంఎవత్ ుఎర్%) పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల పై సమీక్షించారు. పరీక్షల నిర్వహణకు ఇన్విజిలేటర్లు గా జవాబు పత్రాన్ని మూల్యాంకనం చేయుటకు, అర్హత కలిగిన అంగన్వాడీ టీచర్లను నియమించాలని తెలిపారు. ఈ పరీక్షల పరిశీలకులుగా వెలుగు ఏ.పి.ఎం లను నియమించాలని, వీరు పరీక్ష అనంతరం జవాబు పత్రాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు, హాజరు పత్రాలు, మార్క్స్ అవార్డు షీట్ లు నిర్దేశిత ప్రోఫార్మ లో ఎక్సెల్ షీట్ లో అప్లోడ్ చేయాలనీ సూచించారు.ఈ సమావేశం లో వయోజన విద్య డి.డి. సోమేశ్వర రావు, ఐ.సి.డి.ఎస్ ఇంచార్జ్ పి.డి ప్రసన్న, డి.ఆర్.డి.ఏ ఏ.పి.డి సావిత్రి, వయోజన విద్య శాఖ ఏ.పి.ఓ ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా తోటపల్లి కాలువ నిర్మాణ పనులు



**పూసపాటిరేగ మార్చి 11, మేజర్ న్యూస్:**

తోటపల్లి ప్రధాన కాలువ నిర్మాణ పనులు సరే వేగంగా సాగుతున్నాయి. గత 12 ఏళ్ల కిందట తోటపల్లి బ్యారేజ్ నుంచి పాలకొండ, రాజాం, చీపురుపల్లి, గరివిడి, గుర్ల, నెల్లిమర్ల నియోజకవర్గంలోని శివారు మండలమైనా పూసపాటిరేగలో ప్రధాన కాలువ నిర్మాణ పనులు చేపట్టారు. పనులు పూర్తయ్యాక ట్రయల్ రన్ కింద ప్రధాన కాలువ ద్వారా సాగునీరును కూడా విడుదల చేశారు. అయితే మార్గ మధ్యలో కొన్నిచోట్ల ప్రధాన కాలువకు అవాంతరాలు ఏర్పడడంతో పనులు అప్పట్లో అసంపూర్తిగా నిలిచిపోయాయి. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రధాన కాలువతో పాటు పిల్ల కాలువల ద్వారా చెరువులకు సాగునీరును పంపేందుకు పనులు జరగకపోవడంతో సాగునీరు నిలిచిపోయింది. అసంపూర్తిగా ఉన్న పనుల నిమిత్తం వైకాపా ప్రభుత్వం మరమ్మత్తుల కింద ప్రత్యేక నిధులు కేటాయిస్తూ అప్పట్లో మంత్రులు శంకుస్థాపనలు చేసినప్పటికీ పనులు జరగకపోగా శిలాఫలకాలికే పరిమితమయ్యారు అన్న విమర్శలు అప్పట్లో రైతులు వ్యక్తం చేశారు. నిలిచిపోయిన కాలువ నిర్మాణ పనులు గత కొన్ని నెలలుగా సెరవేగంగా జరుగుతుండడంతో ఈ ఖరీఫ్ కాలానికి సాగునీరు అందుతుందన్న ఆశాభావాన్ని రైతులు వ్యక్తం చేస్తున్నారు. కరీఫ్ కి సాగునీరు విడుదల చేస్తే నెల్లిమర్ల నియోజకవర్గం లోని 13256 ఎకరాలకు సాగునీరు ఆయకట్టు భూములకు అందడమే కాకుండా ఏడాదికి మూడు పంటలు పండుతాయి అన్న ఆశలు రైతుల్లో వ్యక్తం అవుతున్నాయి.

## ఈనెల 20 బీసీ కార్పొరేషన్ రుణాలకు చివర తేదీ

### ఎంపీడీవో ఎస్ రామకృష్ణ

**బాడంగి, మార్చి 11, మేజర్ న్యూస్:**



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేదవారికి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో బీసీ కార్పొరేషన్ రుణాలను అమలు చేసిందని దీనికోసం ఈనెల 10వ తేదీ నుండి 20వ తేదీ లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు మంగళవారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా బీసీ కార్పొరేషన్ రుణాలు దరఖాస్తు కోసం ఆలస్యమైందని ఎన్నికలు ముగిసిన కారణంగా 18 సంవత్సరాలు నిండి 50 సంవత్సరాలు లోపు అర్హత కలిగిన వారందరూ బీసీ కార్పొరేషన్ రుణాలకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన అన్నారు తదుపరి ఈనెల 23 నుండి 26వ తేదీ వరకు స్క్రూటిని నిర్వహించడం జరుగుతుందని తదుపరి వెరిఫికేషన్ చేసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి లిస్టును కలెక్టర్ గారికి అందజేయడం జరుగుతుందని కావున అర్హత కలిగిన లబ్ధిదారులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు

## మెడిటేషన్ తో ఆత్మ కు శక్తి, అనుభూతి కలుగుతుంది:



**బొబ్బిలి, మార్చి 11: మేజర్ న్యూస్:**

ప్రజాపిత బ్రహ్మా కుమారీస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం పూర్వ నిర్వాహకులు దాదీ హృదయమోహినీ గారి 4 వ పుణ్య స్మృతి దినం సందర్భంగా కౌన్సిలర్ హేమలత గారు జ్యోతి వెలిగించి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి స్నేహ పుష్పా%శీ%జలి అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హృదయమోహినీ దాదీజీ ఈ సంస్థ కు అందించిన సేవలను కొనియాడారు.ఇక్కడ చాలా ప్రశాంతంగా ఉంది అని, మెడిటేషన్ లో ఆత్మకు శక్తి అనుభూతి కలుగుతుంది అని, స్త్రీలకు ఈ సంస్థ ఇస్తున్న గౌరవం చాలా గొప్ప విషయం అని తెలియజేశారు. హేమ కి ఈ సందర్భంగా బొబ్బిలి సంస్థ నిర్వాహకులు షాలువా తో సత్కారము చేసి ఈశ్వరీయ బహుమతి ప్రదానం చేశారు.

## మద్యాన్ని నియంత్రించడానికి కృషి చేయాలి:

### - ప్రజల ప్రాణాలు కాపాడాలని సిపిఎం పిలుపు:




**బొబ్బిలి, మార్చి 11: మేజర్ న్యూస్:**

మద్యాన్ని నియంత్రించి ప్రజల ప్రాణాలను కాపాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.శంకరరావు డిమాండ్ చేశారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వస్తే నాణ్యమైన మద్యాన్ని అందించి మద్యాన్ని నియంత్రిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఆచరణలో అమలు చేయడం లేదన్నారు. నాసిరకం మద్యాన్ని అమ్మడం వలన ప్రజలు అనారోగ్యం బారిన పడి ఆయా కుటుంబాలు రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైన్ షాపులను పెంచి ప్రధాన రహదారులు పక్కన పెట్టడం వలన ప్రమాదాలు జరిగి ప్రజలు మృత్యువాత పడుతున్నారన్నారు. మద్యం షాపులు ప్రైవేట్ వ్యాపారులకు ఇవ్వడం వలన సిండికేట్ గా మారి మద్యం ధరలు పెంచి గ్రామాల్లో బెల్ట్ షాపులకు విచ్చలవిడిగా మద్యాన్ని సరఫరా చేస్తున్నారని విమర్శించారు. మద్యాన్ని నియంత్రించాలని, నాణ్యమైన మద్యం సరఫరా చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో సీపీఎం చేసిన ప్రజా చైతన్య యాత్రలో బెల్ట్ షాపులు, నాసిరకం మద్యం, మద్యం ధరలపై ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. బెల్ట్ షాపులను పూర్తిగా నియంత్రించకపోతే ఎక్సైజ్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు యుగంధర్, శంకర్, గోపాల్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు




**నెల్లిమర్ల, మార్చి 11, మేజర్ న్యూస్:**

నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి చంద్రబాబు కాలనీలోని సర్వే నెంబరు 60 లో 1.17 ఎకరాల భూమి ప్రభుత్వానికి చెందినది అని కమిషనర్ అప్పలరాజు వెల్లడించారు. కమిషనర్ ఆదేశాల మేరకు నగరపంచాయతీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది మంగళవారం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. సదరు భూమిలో ఆక్రమణ దారులు, ఇళ్ల నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బీసీ కార్పొరేషన్ రుణాలు కుదరఖాస్తుస్వకరణ

**రామభద్రపురం మేజర్న్యూస్.**




ఈ డా ది బీసీ కార్పొరేషన్ రుణాలు కు మంజూరుకు లబ్దిదారుల నుంచి దరఖాస్తుల స్వీకరిస్తున్నామని మండల అభివృద్ధి అధికారి రత్నం తెలిపారు ఈనెల 22వ తేదీ లోగా తమ దరఖాస్తు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు

# వైభవంగా తలారి అచ్చయమ్మ పేరంటాలు తీర్ధం



**లక్కవరపుకోట మార్చి 11: మేజర్ న్యూస్:**

మండలములోని ఎల్ కోట తలారీ గ్రామం లో గల శ్రీ అచ్చాయమ్మ పేరంటాలు తీర్ధం సోమవారం వైభవంగా నిర్వహించారు మూడు రోజులు పాటు జరిగే ఈ తీర్ధం అధివారం ప్రారంభం కాగా అమ్మవారికి గ్రామస్థులు పసుపు కుంకుమలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు రెండవ రోజు జరిగే తీర్ధం సందర్బంగా జిల్లా స్థాయి గుర్రపు పందాలను నిర్వాహకులు ఏర్పాటు చేయగా మూడవ రోజు మంగళవారం యడ్ల బండి పరుగు పందాలు ఏర్పాటు చేసారు వీటిని చూసేందుకు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు అధిక శాతం లో తరలి వచ్చారు గ్రామ పెద్దలు మారోతి రామారావు గుమ్మడి ప్రసాద్ ఇతర పెద్దలు తీర్ధం ఏర్పాట్లను పర్యవేక్షించారు సోమవారం నిర్వహించిన గుర్రపు పందాలలో మొదటి బహుమతి తలారి సింగపూర్ సత్యన్నారాయణ శక్తీ గుర్రం రెండవ బహుమతి అలమండ శ్రీను రాజు కాళీ గుర్రం 3 వ బహుమతి సింగపూర్ సత్యన్నారాయణ జర్సీ గుర్రం గెలుచు కున్నాయి మిగిలిన గుర్రలు 4 5 6 బహుమతులు గెలుచుకున్నాయి మంగళ వారం నిర్వహించిన యడ్ల బండి పరుగు పందాలలో గెలుపొందిన వారికీ బహుమతులు అందజేశారు

## మొక్క జొన్న పంటపై రైతులు అవగాహన కలిగి ఉండాలి:

### -వ్యవసాయ శాఖ ఏడీ మజ్జి




**బొబ్బిలిరూరల్, మార్చి 11: మేజర్ న్యూస్:**

మొక్క జొన్న పంటపై రైతులు అవగాహన కలిగి ఉండాలని వ్యవసాయ శాఖ ఏడీ మజ్జి శ్యాం సుందర్ తెలిపారు.ఈ మేరకు కాసిందొరవలస మరియు రాజుపేట గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగినది. దీనిలో భాగముగా రబి పంట కాలములో వేసిన మొక్కజొన్న క్షేత్రాలను సందర్శించడం జరిగినది. ఇందులో రైతులకు ప్రధానంగా శాస్త్రీయంగా చేయవలసిన విధానం మరియు రైతు వారి విధానానికి తేడా రైతులకు వివరించి సకాలంలో కలుపు నివారణ చేపట్టుకుపోవడం వలన జరిగిన నష్టం అదే విధంగా మొక్కజొన్న పంటకు ఏ విధంగా తడులు పెట్టాలి నీటి యజమాన్యం ఏ విధంగా చేయాలనే దానిపై రైతుకు ప్రత్యక్షంగా చూపించడం జరిగినది. మొక్కజొన్న పంటకు ఎప్పుడు కూడా ఆర్ధల పంట కాబట్టి అతిగా నీటిని ఇచ్చిన మరేద నీటి ఎదురు గురైన దిగుబడులపై తేడా చూపిస్తుంది కావున సరైన సమయంలో సరైన మోతాదులో నీటి యజమాన్యాన్నిచేపట్టాలని వివరించడం జరిగింది. అలాగే ప్రస్తుతం వేసవికి వేసుకునేటువంటి అపరాలు లేదు నువ్వుల పంట కూడా రైతులుకు అవగాహన కల్పించడం జరిగినది. దీంతోపాటుగా ప్రస్తుతం బ్యాటరీస్ పేర్లు గాని త్రైవాన్స్ పేర్లు గాని అవసరమైన రైతులు వ్యవసాయ శాఖ సంప్రదించి రాయితీపై తీసుకోవాల్సిందిగా రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాసిందొర వలస గ్రామ వ్యవసాయ ఉద్యాన సహాయకురాలు గొర్లె వరలక్ష్మి కూడా పాల్గొనడం జరిగింది.

## ఘనంగా గ్రామంలోకి దాడి తల్లి అమ్మవారు:



**బొబ్బిలి మార్చి 11 మేజర్ న్యూస్:**

గొల్లపల్లి గ్రామంలో వెలిసినటువంటి 12 గ్రామాల ఇలవేల్పుల తల్లి శ్రీశ్రీశ్రీ దాడితల్లి అమ్మవారు పండుగను మే 4,5,6, తేదీలలో జరిపించుటకు పెద్దలు నిర్ణయించడం జరిగింది. ఈ పండుగ సందర్బంగా మార్చి 10వ తేదీ అనగా సోమవారం సాయంత్రం బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ శ్రీ సావు వెంకట మురళీకృష్ణ రావు మరియు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో గ్రామంలోకి అమ్మవారు తేవడం జరిగింది .ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేసారు. ఉత్సవ కమిటీ సభ్యులు మండల జనార్దన్ రావు, వజ్జి రవికుమార్, సర్వసిద్ది సాయిహేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ లు రాజకీయ, ఆర్థిక, సామాజికంగా అభివృద్ధి చెందాలి

### -తూర్పు కాపు ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ పాలవలస యసిస్విని కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గొట్టాపు



**విజయనగరం టౌన్, మార్చి 11, మేజర్ న్యూస్:**

బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలని కొప్పుల వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు, బీసీ కులాల ఐక్య వేదిక కన్వీనర్ గొట్టాపు చిన్నం నాయుడు ఆకాంక్షించారు. మంగళవారం తూర్పు కావు ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ పాలవలస యసిస్విని జన్మదిన వేడుకలను ఆయన హాజరయ్యారు. యసిస్విని కి పూల బుకే అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కులాలు అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ కులాలు రాజ్యాధికారం కోసం ఐక్యంగా ముందుకు నడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మంత్రి రమణ మూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మజ్జి అప్పారావు, జిల్లా అధ్యక్షులు అంబల్ల అప్పలనాయుడు, కోట్ల కృష్ణ, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతతో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### - విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,

**విజయనగరం క్రైమ్, మార్చి 11, మేజర్ న్యూస్:**

జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మార్చి 11న పరిశీలించి, అభివృద్ధి మరియు మరమ్మత్తు పనులను నాణ్యతతో



త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లా పోలీసు కార్యాలయ భవనంపై వర్షాలు కారణంగా వచ్చే లీకేజీలను నియంత్రించేందుకు చేపట్టిన మరమ్మత్తు పనులను జిల్లా ఎస్పీ పరిశీలించారు. వర్షపు నీరు స్లాబ్లోకి దిగి పోకుండా చేపట్టిన చర్యలను అధికారులను,టెక్నీషియన్స్ ను అడిగి తెలుసుకున్నారు. మరమ్మత్తు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులనుజిల్లా ఎస్పీ ఆదేశించారు. పోలీసు కార్యాలయం లోగల వీడియో కాన్ఫరెన్సులో చేపడుతున్న అభివృద్ధి పనులను జిల్లా ఎస్పీ పరిశీలించారు. వీడియో కాన్ఫరెన్సు హాలుకు సీలింగును ఏర్పాటు చేయాలని, ఇతర మరమ్మత్తు పనులను చేపట్టి, త్వరితగతిన వీడియో కాన్ఫరెన్సు హాలును వి.సి.లు నిర్వహించేందుకు అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు.అనంతరం, పోలీసు కార్యాలయ ప్రాంగణ పరిసరాలను పరిశీలించి, భవనం చుట్టూ కూడా అవసరమైన ప్రాంతాల్లో మరమ్మత్తులు చేయాలన్నారు. పోలీసు కార్యాలయ ప్రాంగణంలోగల కమాండ్ కంట్రోల్, కో-ఆపరేటివ్ బిల్డింగును కూడా జిల్లా ఎస్పీ పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో అమర్చిన సిసి కెమెరాలను కమాండు కంట్రోల్కుఅనుసంధానం చేయాలన్నారు. నేర నియంత్రణ, కేసుల ఛేధనకు సిసి ఫుటేజులను పెద్ద టివిల్లో పరిశీలించే విధంగా కమాండు కంట్రోల్ రూంలో పెద్ద ఎల్.ఈ.డి. టెలి విజన్లను ఏర్పాటు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.జిల్లా ఎస్పీ వెంట అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, డిపిఓ ఎఓ పి.శ్రీనివాసరావు, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, మహిళా పిఎస్ సిఐ ఈ.నర్సింహమూర్తి, రిజర్వు ఇన్స్పెక్టర్ఎన్.గోపాలనాయుడు, ఆర్ఎస్ఐ వర ప్రసాద్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి కన్యక పరమేశ్వరి విగ్రహం ఊరేగింపు

### -నేడు ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



**నెల్లిమర్ల, మార్చి 11, మేజర్ న్యూస్:**

నెల్లిమర్ల పట్టణంలోని ప్రధాన రహదారిలో నూతనంగా నిర్మించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవం కార్యక్రమం కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం 10.39 నిమిషాలకు ఆలయంలో కన్యకా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం 8.30 గంటలకు శిలామూర్తులతో కరదీపిక, స్వస్తివాచన మంగళ వాయిద్యాలతో గోమాత, సమేత పుణ్యదంపతులతో యాగశాల ప్రవేశం తదితర కార్యక్రమాలు వేదపండితులు జరిపించారు. సాయంత్రం 4 గంటల నుంచి మృత్సంగ్రహణం, అంకురారోపణ, అగ్ని ప్రతిష్టాపన, మూర్తి మహాపూర్వక మూలమంత్ర హెూమాలు నిర్వహించారు. అమ్మవారి విగ్రహాన్ని పట్టణ ప్రధాన రహదారిలో మేళతాళాలతో ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన మహిళల కోలాటం అందరినీ అలరించింది. ఇదిలా ఉంటే బుధవారం ఉదయం 10.39 నిమిషాలకు నూతన ఆలయంలో వాసవి కన్యక పరమేశ్వరి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించనున్నారు. 12.30 గంటలకు భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిపించనున్నారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని, అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ పట్టణ విభాగం అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, టీడీపీ జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, ఏఎంసీ మాజీ చైర్ పర్సన్ చిక్కాల అరుణకుమారి, ఐదో వార్డు కౌన్సిలర్ చిక్కాల సుమతి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం సూచించిన అన్ని సర్వే లు పక్కాగా చేపట్టాలి:

### -ఎంపిడిఓ రవికుమార్



**బొబ్బిలిరూరల్, మార్చి 11: మేజర్ న్యూస్:**

బొబ్బిలి మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు అందరు పంచాయతీ కార్యదర్శులతో అన్ని సర్వేలు నిమిత్తం అత్యవసర మీటింగు ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు జరిగినది. అందు స్థానిక ఎంపీడీవో పి. రవికుమార్ ఈవో ఆర్ డి అల్లు భాస్కరరావు లు మాట్లాడుతూ ప్రభుత్వం సూచనలు పక్కాగా అమలు చేయాలని పంచాయతీ కార్యదర్శుల కు ఆదేశించారు. త్వరిత గతిన అన్ని సర్వేలు పూర్తి చేయవలసిందిగా తెలియపరిచారు.

## ఘనంగా చిన్నమ్మ తల్లి జాతర సంబరం బారులు తీరున భక్తులు



**కామభద్రపురం మేజర్ న్యూస్**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన చిన్నమ్మ తల్లి పండగ మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు తెల్లవారుజాము నుండి భక్తులు అమ్మవారిని దర్శించినందుకు బారులు తీరరు సోమవారం రాత్రి తొలి లు సంబరాలు మంగళవారం అమ్మవారు ఘటాలు తిరువీధుల్లో ఘనంగా నిర్వహిస్తారు గ్రామాల్లో ఉన్న భక్తులతో పాటు చుట్టుపక్క గ్రామాలు ఉండే భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనం కోసం వచ్చారు క్యూ లైన్ లో ఉన్న భక్తుల కోసం మజ్జిగ ప్యాకెట్లు వాటర్ ప్యాకెట్లు ప్రసాదాలు పంపిణీ చేశారు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బొబ్బిలి రూరల్ సిఐకే నారాయణ రావు ఆధ్వర్యంలో ఎస్సై వెలమలప్రసాదరావు భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు

# మంత్రివర్గ సమావేశంలోఆర్థిక బకాయిల చెల్లింపుపై చర్చించాలి:

### - ఏ పి టి ఎఫ్ నాయకులు డిమాండ్




**బొబ్బిలి, మార్చి 11బీ మేజర్ న్యూస్:**

ఈ నెల 17 వ తేదీన నిర్వహించనున్న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ప్రభుత్వం పాలనలో భాగస్వాములైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలపై మరియు సమస్యలను చర్చించి వాటిని పరిష్కరిస్తూ ఆమోదించవలసినదిగా ఏ పి టి ఎఫ్ రాష్ట్ర అకడమిక్ కౌన్సెల్లర్ జె సి రాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళ వారం స్థానిక ఏ పి టి ఎఫ్ కార్యాలయంలో ఏ పి టి ఎఫ్ మండల శాఖ అధ్యక్షులు సి హెచ్ జె ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జె సి రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుండా ఉద్యోగ ఉపాధ్యాయులను మభ్యపెట్టి బకాయిలు చెల్లించకుండా మోసం చేసిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం సమస్యల పరిష్కారం, బాకాయిల చెల్లింపులపై చర్యలు తీసుకుంటున్నదని ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎంతగానోఎదురు చూస్తున్నారని కానీ నేటికి స్పష్టమైన ప్రకటన చేయక పోవడం తో తీవ్ర నిరాశతో ,ప్రభుత్వం పై అసంతృప్తి తో ఉన్నారని అన్నారు. నేటికి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు కావస్తున్నా ఏ ఒక్క క్యాబినెట్ సమావేశంలోకూడా ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను కనీసం చర్చించలేదన్నారు. 12 వ వేతన సంఘాన్ని నియమించటం మధ్యంతర భృతి ప్రకటన చేయటం పై క్యాబినెట్ లో చర్చించి 27 శాతాన్ని ఐ అర్ గా ప్రకటించాలన్నారు.ప్రభుత్వం బకాయిపడిన కరువు భత్యాలను, 11 వ వేతన బకాయిలను, 9 నెలలుగా బకాయి పడిన పి ఎఫ్ ,ఏ పి జి ఎల్ ఐ సి మొత్తాలను చెల్లించేలా మంత్రివర్గం చర్యలు తీసుకోవలసినదిగా ఆయన కోరారు ఉద్యోగులు,ఉపాధ్యాయులు ప్రభుత్వ పాలనలో భాగమైనప్పుడు వారి సమస్యలను , వారికి చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలపై క్యాబినెట్ లో ఎందుకు చర్చించి,ఆమోదం తెలపటం లేదని ఆయన ప్రశ్నించారు. తక్షణమే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బంకురు జోగినాయుడు, సీనియర్ కార్యకర్త నాగేశ్వర రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## సిబిఎం గర్ల్స్ హై స్కూల్ అక్రమ రిజిస్ట్రేషన్ పై ఎమ్మెల్యే బేబీ నాయన అసెంబ్లీలో ప్రస్తావించాలి

### -అక్రమ రిజిస్ట్రేషన్ రద్దుచేసి స్కూల్ గుర్తింపు రెన్యువల్ చేయాలను కోరుతూ చెవిలో బంతిపూలు పెట్టుకొని అఖిలపక్షం వినూత్న నిరసన:




**బొబ్బిలి, మార్చి 11: మేజర్ న్యూస్:**

బొబ్బిలి పట్టణంలో ఉన్నటువంటి వందేళ్ళ చరిత్ర కలిగిన సిబిఎం గర్ల్స్ స్కూల్ అక్రమ రిజిస్ట్రేషన్ అలాగే గుర్తింపు రెన్యువల్ విషయంలో ఇప్పుడు జరుగుతున్నటువంటి అసెంబ్లీ సమావేశాల్లో నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు బేబీ నాయన ప్రస్తావన చేయాలని కోరుతూ సిబిఎం స్కూల్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో చెవిలో బంతిపూలు పెట్టుకుని వినూత్నంగా స్కూల్ గేటు ముందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కోట అప్పన్న. రైతు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి లక్ష్మి నాయుడు మాట్లాడుతూ స్కూల్ కరస్పాండెంట్ అయినటువంటి రత్నకుమార్ తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి స్కూల్ గుర్తింపుతో సక్రమంగా నడుస్తున్న సమయంలో కారు చౌక గా అమ్మడం జరిగిందని ఇది ముమ్మాటికీ దుర్మార్గమని అన్నారు. సిబిఎం స్కూల్ అక్రమ రిజిస్ట్రేషన్ పై ప్రజా సంఘాలు చేస్తున్న పోరాటాలకు స్పందించి గౌరవ శాసనసభ్యులు బేబీ నాయన ప్రెస్ మీట్ పెట్టి అందులో స్కూల్ అక్రమ రిజిస్ట్రేషన్ పై సమగ్ర విచారణ జరిపిస్తామని చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొంతమంది వ్యక్తులు స్కూలు గుర్తింపు రెన్యువల్ కాకుండా డబ్బు రాజకీయం అండదండలతో స్కూల్ రిజిస్ట్రేషన్ రెన్యువల్ కాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా పేద విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే బేబీ నాయుడు ఈ స్కూల్ అక్రమ రిజిస్ట్రేషన్ స్కూల్ రికగ్నిషన్ రెన్యువల్ అసెంబ్లీలో ప్రస్తావించి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ బి. రవికుమార్. సిపిఐ పట్టణ నాయకులు పాలూరి కృష్ణ, ఏఐఎస్ఎఫ్ బొబ్బిలి డివిజన్ నాయకులు ఎం శ్రీహరి ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బి తులసిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పంచాయతీ కార్యదర్శిజోనల్ సెక్రటరీగా ఆకుల

**రామభద్రపురం మేజర్ న్యూస్**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీ కార్యదర్శులు సెక్రెటరీగా మండల పరిధిలో కొట్టికి పంచాయతీ కార్యదర్శి ఆకుల ప్రవీణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఇటీవల రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎన్నికలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆకుల ప్రవీణ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం తనవంతు కృషి చేస్తానని తెలిపారు ముఖ్యంగా ఇటీవల కాలంలో గ్రామ కార్యదర్శులపై అదనపు భారలు విధించి ఇబ్బందులు పడుతున్నారని వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడానికి కృషి చేస్తారని తెలిపారు అలాగే గ్రామ కార్యదర్శులు పదోన్నతులు విషయంలో కూడా అన్యాయం జరుగుతుందని పని భారంసమస్యలు కూడా జిల్లా సంఘం తీసుకువెళ్తున్న అన్నారు ప్రస్తుతం ఇతను సాలూరు తలూక యూనిట్ఎన్జీవో ప్రెసిడెంట్ గా పని చేస్తున్నారు ఈయన ఎన్ని కావడంపై నాలుగు జిల్లాల గ్రామ కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు అభినందించారు

## అధికారం కోసమే యువతను మోసం చేసిన కూటమి



కొత్తూరు మార్చి 10(మేజర్ న్యూస్ )

అధికారం కోసమే యువతని కూటమి ప్రభుత్వం మోసం చేసిందనివైసీపీ మండల అధ్యక్షులు గండివలస ఆనందరావు, కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ అన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు శ్రీకాకుళం రోడ్ లో గల వైయస్సార్ విగ్రహం వద్ద యువత పోరుబాట గోడపత్రిక ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత మోసం చేసిన కూటమి నేతలు కళ్ళు తెరిచేందు బుధవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టే పోరుబాట కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువత తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. వసతి దీవెన క్రింద చెల్లించాల్సిన బకాయలు తక్షణమే విడుదల చేయాలని , ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పిన విధంగా యువత నెలకు మూడు వేల రూపాయలు భృతి ఇవ్వాలని, పేద విద్యార్థులకు వైద్య విద్య అందించేందుకు కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటికరణ ప్రయత్నాలు విరమించు కోవాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మండలానికి చెందిన వైసీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం ముందు వైయస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

## కొత్త రు.100, రు.200 నోట్లు

శ్రీకాకుళం బలగ: మేజర్ న్యూస్: బుధవారం 11 మార్చి 2025




త్వరలోనే 100 రూపాయలు 200 రూపాయలు నోట్లును జారీ చేయనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఆర్.బి.ఐ కొత్తగా ఉన్నారుగా సంజయ్ మల్హోత్రా నియమితులైన సందర్భంలో నేపథ్యంలో ఆయన సంతకంతో ఈ నోట్లు రానున్నాయి మహాత్మా గాంధీ శిరీష్ తోనే కొత్త నోట్లు ఉంటాయని, ఇవి అందుబాటులోకి వచ్చిన పాతవి చెల్లుతాయని %=దీ×% వెల్లడించింది.

## ఆర్టీసీ బస్సు ఢీకొని 9 నెలల గర్భిణీ మృతి

శ్రీకాకుళం బలగ, (మేజర్ న్యూస్ మార్చి 11 2025 మంగళవారం)



శ్రీకాకుళం జిల్లాలో ఎచ్చెర్ల మండలం కుంచాల కురమయ్యపేట గ్రామానికి చెందిన ఎంపాడ రాజేశ్వరి (19) ను ఆర్టిసి బస్సు వెనుక నుంచి ఢీకొనడంతో ఘటనా స్థలంలోనే మృతి చెందినది. సోమవారం గర్భిణి స్త్రీ వైద్య పరీక్షల నిమిత్తము శ్రీకాకుళంలోని ప్రభుత్వ రిమ్స్ ఆసుపత్రికి భర్తతో బైక్ పై వెళ్లి వైద్య పరీక్షలు ముగించుకొని తిరిగి అదే బైక్ వస్తుండగా శ్రీకాకుళం నాగవలి నది డే నైట్ బ్రిడ్జి పై, వెనుక నుండి ఆర్టీసీ బస్సు ఢీకొన్నది. ఈ ప్రమాదంలో 9 నెలల గర్భిణీ ప్రమాద స్థలంలో మృతి చెందినది.. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఇంటర్ పరీక్షకు 862 మంది గైర్హాజరు

శ్రీకాకుళం బలగ :మేజర్ న్యూస్: బుధవారం 11 మార్చి 2025



శ్రీకాకుళం జిల్లాలో మంగళవారం జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షకు 862 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు జిల్లా ఆర్ఐవో పి. దుర్గారావు తెలిపారు. మొత్తం 22,075 మంది విద్యార్థులకు గాను 21, 212 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. కాగా మంగళవారం జరిగిన పరీక్షలో ఎక్కడా ఎటువంటి మాల్ ప్రాక్టీస్ నమోదు కాలేదని ఆర్ ఐ ఓ తెలియజేశారు.

## యువత పోరు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**-ఆమదాలవలస వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇంచార్జ్ చింతాడ రవికుమార్ పిలుపు**

ఆమదాలవలస, మార్చి 11, మేజర్ న్యూస్

వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులు, నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ఎండగడుతూ "యువత పోరు" నిరసన కార్యక్రమాన్ని శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో బుధవారం ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్ సమీపంలో నిర్వహిస్తున్నట్లు ఆమదాలవలస నియోజకవర్గ ఇన్చార్జ్ చింతాడ రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం బుధవారం ఉదయం 9 గంటలకు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆమదాలవలస నియోజకవర్గ కార్యాలయం వద్ద నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు ఆమదాలవలస నియోజకవర్గ ముఖ్య నాయకులు, ఎంపీపీ లు, జడ్పీటీసీ లు, మండలపార్టీ అధ్యక్షులు, జిల్లా, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, మున్సిపల్ వార్డ్ ఇంచార్జి లు, కార్యకర్తలు, జగనన్న అభిమానులు అందరూ ఆమదాలవలసలో గల నియోజకవర్గ కార్యాలయం వద్దకు చేరుకొని మన పార్టీ ఆవిర్భావ దినోత్సవంను జరుపుకొని, తదుపరి శ్రీకాకుళం కలెక్టరేట్ వద్దకు చేరుకొని "యువత పోరు" కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు

## పీఎం కిసాన్ యోజన నమోదు ప్రక్రియను పరిశీలన.

**- ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి.: డి ఎ ఓ త్రినాధ స్వామి.**

నరసన్నపేట మార్చి 11 మేజర్ న్యూస్ :



జిల్లా వ్యవసాయ అధికారి త్రినాధ స్వామి తామరపల్లి సత్యవరం రైతు సేవ కేంద్రాలను మంగళవారం పరిశీలించారు. పిఎం కిసాన్ యోజన నమోదు ప్రక్రియను పరిశీలించి, అధికారులు, వ్యవసాయదారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక రైతులతో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వ్యవసాయ శాఖ ద్వారా అందిస్తున్న వివిధ రకాల కార్యక్రమాల వివరాలను వివరిస్తూ రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను ఏ విధంగా అందుతున్నది అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. అనంతరము వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ.వో.,సునీత సచివాలయ వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## గ్లూకోమా పట్ల ప్రజలు అప్రమత్తం గా ఉండండి.



కొత్తూరు మార్చి 11(మేజర్ న్యూస్ )

కండ్లకు వచ్చే గ్లోకోమా వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని ఆప్తాలామిక్ అధికారి ఇప్పిలి జానకిరామయ్య అన్నారు. మండలం లోని మెట్టూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో గల మదనాపురం సచివాలయం పరిధి లో మంగళవారం కండ్లపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జానకి రామయ్య మాట్లాడుతూ గ్లూకోమా సోకిన వెంటనే తెలుసుకోలేకపోతే ఎటువంటి హెచ్చరికలేకుండా కంటిచూపు కోల్పోవడం జరుగుతుందని అన్నారు అన్నారు. కన్ను నొప్పి గా ఉండడం, ఎర్రబారడం,చూపు మసకబారి మండగించడం వంటి లక్షణాలు వస్తాయని అన్నారు. వయస్సు మీరిన వారు,స్టెరాయిడ్ మందులు వాడినవారు,షుగర్ , బిపి,గ్లూకోమా ఉన్న కుటుంబ సభ్యులు ఉన్నవారు,మరియు దగ్గర బంధువులు ద్వారా గ్లూకోమా సంక్రమిస్తుందని అన్నారు.ఈ లక్షణాలు కన్పించిన వెంటనే డాక్టర్ సలహాలు సూచనలు తీసుకొని మందులు వాడాలని తెలిపారు.ఈ నెల 9నుండి 15వరకు గ్లూకోమా వారోత్సవాలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ కే రాంబాబు, వైద్య సిబ్బంది సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉచిత ఇసుక విధానంపై విమర్శలు తగవు

**- వైసీపీ నాయకుల ఆరోపణలు అర్థరహితం**



ఆమదాలవలస, మార్చి 11, మేజర్ న్యూస్

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానంపై వైకాపా నాయకులు చేస్తున్న ఆరోపణలు అర్థరహితమని నారాయణపురం ఆనకట్ట చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, సరుబుజ్జిలి మండల టిడిపి నాయకులు కిల్లి సిద్ధార్థ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో గల టిడిపి కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్ల వైకాపాలనలో జేపీ వెంచర్స్, ప్రతిమా ఇన్ఫ్రా సంస్థల పేరుతో లక్షల కోట్ల రూపాయలు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి, వైకాపా నాయకులు రామచంద్రారెడ్డి, వై వి సుబ్బారెడ్డి, సజ్జల లూటీ చేశారన్నారు. క్యూబిక్ మీటర్ ఇసుక గత ప్రభుత్వంలో 550 రూపాయలు ఉంటే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రస్తుతం క్యూబిక్ మీటర్ ఇసుక కేవలం 110 రూపాయలు నిర్వహణ ఖర్చులుగా నిర్ణయించడం జరిగిందన్నారు. దీనిని ముద్దాడ పేట ఇసుక ర్యాంపులో 104 రూపాయలకు, పురుషోత్తపురం ర్యాంపులో 106 రూపాయలకు నిర్వాహకులు నిర్వహణ ఖర్చులు తీసుకొని ఇసుక అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో ట్రాక్టర్ ఇసుక ఐదువేల రూపాయలు కొనుగోలు చేసిన నిర్మాణదారులు నేడు ఎనిమిది వందల రూపాయలకే ట్రాక్టర్ ఇసుక రావడంతో ఎంతో సంతోషిస్తున్నారని టిడిపి నాయకులు తెలిపారు. అటువంటి జనరంజక ఇసుక విధానాన్ని వైకాపా నాయకులు కోట్ల రూపాయల దోపిడీ జరుగుతుందంటూ అసత్య ప్రచారాలు చేయడం అవివేకం అన్నారు. దమ్ముంటే వైకాపా నాయకులు ఎవరైనా కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇసుక విధానంపై చర్చకు రావాలని టిడిపి నాయకులు సవాల్ విసిరారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు తమ్మినేని అప్పలనాయుడు, బొడ్డేపల్లి విజయ్, హనుమంతు బాలకృష్ణ, కంచరాన లోకేశ్వరరావు, గణపతి పాల్గొన్నారు.

## మర్రి చెట్టుకు వ్యాపించిన అగ్ని మంటలు



ఆమదాలవలస రూరల్, మార్చి 11, మేజర్ న్యూస్

ఆమదాలవలస మండలం ఇసకలపేట గ్రామంలో నాగావళి నది ఒడ్డున ఉన్న మర్రి చెట్టుకు అగ్ని మంటలు వ్యాపించాయి. మంటలు దట్టంగా వ్యాపించడంతో చెట్టుకు సమీపంలో ఉన్న నివాసితులు భయాందోళనకు గురయ్యారు. మర్రి చెట్టు ఆకులకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో గాలుల వలన ఆ మంటలు చెట్టుకు వ్యాపించాయి. చెట్టు అగ్నికి ఆహుతి కావడంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది వెంటనే వచ్చి మంటలను అదుపు చేశారు.

## రోడ్ల నిర్మాణాలకు నిధులు విడుదల



సరుబుజ్జిలి, మార్చి 11, మేజర్ న్యూస్

సరుబుజ్జిలి మండలంలో 6 తారు రోడ్లు, 3 సీసీ రోడ్ల నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ కార్యాలయం నుంచి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద, పంచాయతీ రాజ్ ఆధ్వర్యంలో రూ. 6.92 కోట్లు మంజూరు జరిగినట్లు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ నిధులు మంజూరుకు కృషిచేసిన సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ నిధులతో సరుబుజ్జిలి మండలంలో ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ రోడ్లకు మోక్షం లభిస్తుందన్నారు.

## నేడు మన్యం జిల్లా కేంద్రంలో"యువత పోరు"

**-యువత పోరుకు అధిక సంఖ్యలో తరలి రావాలి -మండల వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కేతిరెడ్డి అచ్యుతరావు -భారీ ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేత**

గరుగుబిల్లి,మార్చి11,మేజర్ న్యూస్:



రాష్ట్రంలో లక్షలాదిమంది విద్యార్థులు,యువతను, నిలువునా మోస గించిన కూటమి ప్రభుత్వం తీరును ఎండగడుతూ ఆయా వర్గాల తర ఫున ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు బుధవారం పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో తలపెట్టిన యువత పోరు కార్యక్రమమును నిర్వహించ డం జరుగుతోందని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కేతిరెడ్డి అచ్యుతరావు తెలిపారు. ఈ మేరకు మండల పరిధిలోని ఖడ్గ వలస జంక్షన్ లో మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ తో పాటు, విద్యార్థులకు వసతి దీవెన నిరుద్యోగ భృతి తదితర పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేయడంలో విఫలం కావడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు "యువత పోరు"కార్యక్రమమును నిర్వహిం చడం జరుగుతుందని వైకాపా కన్వీనర్ అచ్యుతరావు తెలిపారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు బుధవారం పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో యువత పోరు కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ కు మెమోరాండం సమర్పించ నున్నామన్నారు. ఈమేరకు యువత పోరు ర్యాలీ కార్యక్రమంలో మండ లం నుంచి అధిక సంఖ్యలో పాల్గొ నాలని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుత రావు కోరారు.

## ఏడవ వారం పోలమాంబ ను దర్శించుకున్న భక్తజనం

**-అమ్మవారిని దర్శించుకునే భక్తులకు క్యూలైన్లు ఏర్పాటు -పవిత్ర గోముఖీనదిలో స్నానమాచరించిన భక్తులు -వనం గుడి వద్ద అమ్మవారి వేప చెట్టుకు ప్రత్యేక పూజలు**



మక్కువ, మార్చి 11, మేజర్ న్యూస్ :-



ఉత్తరాంధ్ర ల కల్పవల్లి , గిరిజనుల ఆరాధ్య దైవం , శంబర గ్రామ ప్రజల కొంగుబంగారమైన శ్రీ పోలమాంబ అమ్మవారి ఏడవ వారాన్ని పురస్కరించుకొని వేలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర గడిచి ఏడు వారాలు కావస్తున్న , అమ్మవారిని దర్శించుకునే భక్తుల సంఖ్య ఇంకా తగ్గలేదు. మండుటెండను సైతం లెక్కచేయకుండా సుదీర్ఘ ప్రాంతాల నుండి బంధుమిత్ర, కుటుంబ సమేతంగా వచ్చి శ్రీ పోలమాంబ అమ్మవారిని దర్శించుకుని ఆమె కృపకు పాత్రులవుతున్నారు. చదరు గుడి సమీపంలో గల పవిత్ర గోముఖీ నదిలో ప్రత్యేక స్నానమాచరించి అమ్మవారి దర్శనానికి భక్తుల కొలువు తీరుతున్నారు. ఏడవ వారాన్ని పురస్కరించుకొని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి తమ సిబ్బందితో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని వనం గుడి వద్ద , చదువు గుడి వద్ద టెంట్లును ఏర్పాటు చేశారు. అమ్మవారిని దర్శించుకునే భక్తులకు త్రాగునీటి సౌకర్యం కల్పించారు. భక్తులకు కావలసిన ప్రసాదాలు అందుబాటులో ఉంచారు. వనం గుడి వేప చెట్టు వద్ద అమ్మవారి ప్రతిరూపంగా కొలిచే వేప చెట్టుకు భక్తుల ప్రత్యేక పూజలు సమర్పించారు. ఏడవ వారం సందర్భంగా మక్కువ ఎస్ఐ, ఎం వెంకటరమణ తమ సిబ్బందితో ఏ విధమైన ఆవాంచనీయమైన సంఘటనలు జరగకుండా తగు భద్రత చర్యలు చేపట్టారు.

## గర్భిణీలకు అన్నప్రసాదం ఏర్పాటు అభినందనీయం

**-వైద్యాధికారి డాక్టర్ సంతోష్ కుమార్ -బివిపురంకు చెందిన బొత్స శ్రీహరిరావు,ఇంద్రాణి దంప తులు సహకారంతో...- భోజనాలు ఏర్పాటుకు ముందుకు వచ్చిన శ్రీహరిరావు,ఇంద్రాణి దంపతులు -శ్రీషిరిడిసాయి దేవ సంస్థానం ఆధ్వర్యంలో కార్యక్రమం**




గరుగుబిల్లి, మార్చి11,మేజర్ న్యూస్:

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు ప్రతినెల తనిఖీలు నిమిత్తం ఆయా గ్రామాల నుంచి వచ్చే గర్భిణీలకు అన్న ప్రసాదం ఏర్పాటుకు బి వి పురం గ్రామానికి చెందిన బొత్స శ్రీహరిరావు ,ఇంద్రాణి దంపతులు ముందుకు రావడం అభినందనీ యమని మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సంతోష్ కుమార్ లు కొనియాడారు. మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయి బాబా ఆలయంలో మంగళవారం దాత అయినటు వంటి బొత్స శ్రీహరిరావు, ఇంద్రాణి దంపతుల సహకారంతో గర్భిణీలకు అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. పి ఎం ఎస్ ఎం ఎ పథక%శీ% కింద ప్రతినెల మండలకేంద్రంలోని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన గర్భిణీ స్త్రీలకు తనిఖీలు నిర్వహిస్తున్నారు. అయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దాదాపు అన్ని గ్రామాల నుంచి తనిఖీలు నిమిత్తం ఆశ వర్క ర్లు,గర్భిణీలను తీసుకు వస్తుంటారు. తనిఖీలు నిమిత్తం వచ్చిన గర్భిణీ లు తిరిగి ఇంటికి వెళ్ళేందుకు సుమా రు మధ్యాహ్నం మూడుగంటలు అవుతోంది. ఈవిషయం తెలుసు కున్న మండల పరిధిలోని బురద వెంకటాపురం గ్రామానికి చెందిన బొత్స శివున్నాయుడు,గౌరమ్మ మరి యు బొత్స శ్రీహరిరావు,ఇంద్రాణి దంపతులు ఆయా గ్రామాలనుంచి తనిఖీలు నిమిత్తం వచ్చే గర్భిణీలకు అన్నసమారాధన కార్యక్రమంను నిర్వ హించేందుకు ముందుకు వచ్చా రు. ఈమేరకు మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిదేవసంస్థాన%శీ% ఆధ్వ ర్యంలో అన్న సమారాధన కార్య క్రమం నిర్వహించారు.ఈసందర్భం గా డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లా డుతూ ప్రతి నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తనిఖీలు నిమిత్తం పలు గ్రామాల నుంచి వస్తున్న గర్భిణీలకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిం చేందుకు దాత అయినటు వంటి బొత్స శ్రీహరిరావు,ఇంద్రాణి దంపతులు ముందుకు రావడం అభి నందనీయమన్నారు. అదే విధంగా శ్రీషిరిడి సాయిదేవ సంస్థాన%శీ% ఆధ్వ ర్యంలో ఈకార్యక్రమం నిర్వహించ డం పట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎస్ సంతోష్ కుమార్ అభినందించారు.

## ప్రభుత్వ భూమి బోర్డు లు తొలగించిన వారిపై కేసులు నమోదుకు సిఫార్సు

రావికమతం మార్చి 11 మేజర్ న్యూస్:



మండలంలో తోటకూర పాలెం సర్వేనెంబర్ 113 -3లో అమర్చిన ప్రభుత్వ భూమి బోర్డులు తొలగించిన వారిపై కేసు నమోదు చేయాలని తాసిల్దార్ బి. వెంకటరమణ రావికమతం పోలీసులకు సిఫార్సు చేశారు. అసైన్డ్ భూముల బదిలీల నిషేధం చట్టం లో భాగంగా తోటకూరపాలెంలో ఇతరుల సాగులో ఉన్న సర్వే నెంబర్ 113 -3 లో ఐదు ఎకరాల అసైన్డ్ భూమిని రెవెన్యూ అధికారులు గతంలో స్వాధీనం చేసుకున్నారు . ఈ భూమిలో ప్రభుత్వ భూమి అన్న బోర్డులు అమర్చారు. రెవెన్యూ శాఖ అమర్చిన బోర్డులను మాకవర పాలెం మండలం చెందిన అనారా సత్తిబాబు తదితరులు తొలగించి సంబంధిత భూమిని సాగుకు ప్రయత్నం చేస్తున్నారని రెవెన్యూ శాఖ గుర్తించింది. అసైన్డ్ భూముల నిషేధిత చట్టం 1977 ప్రకారం ప్రభుత్వ భూమిని సాగుకు ప్రయత్నించిన నలుగురిపై కేసు నమోదు చేయాలని సిఫార్సు చేశారు.

# ఈనెల14న పిఠాపురంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల కు అధిక సంఖ్యలో తరలి రావాలి -మండల జనసేన పార్టీ అధ్యక్షులు బోను శివ...-ఖడ్గవలస జంక్షన్ లో ఛలో పిఠాపురం పోస్టర్లను ఆవిష్కరించిన జనసేనపార్టీ నాయకులు-పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు అక్కేన శంకర్రావు, కేతిరెడ్డి అశోక్, మద్రాపు రవి తదితరులు..•**



గరుగుబిల్లి,మార్చి11,మేజర్ న్యూస్:

ఈనెల 14వ తేదీన పిఠాపురంలో జరగనున్న 12వ జనసేన పార్టీ ఆవిర్భావం దినోత్సవ వేడుకలకు జనసైనికులు అధిక సంఖ్యలో తరలిరావాలని మండల జనసేన పార్టీ అధ్యక్షులు బోను శివ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ఖడ్గవలస జంక్షన్ లో చలో పిఠాపురం పోస్టర్లను మండల జనసేన పార్టీ అధ్యక్షులు బోను శివ, తదితర జనసేన పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా మండల జనసేన పార్టీ అధ్యక్షులు శివ మాట్లాడుతూ మార్చి 14 న పిఠాపురంలో జరగనున్న జనసేన 12వ ఆవిర్భావ సభ చరిత్రలో నిలిచిపోతుందన్నారు.మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు అక్కేన శంకరరావు మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావం నుండి అభివృద్ధి వరకు తోడు ఉన్న ప్రతి ఒక్కరు ఈవేడుకల్లో పాల్గొనాలని పిలుపు నిచ్చారు.ఈకార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కేతిరెడ్డి అశోక్ కుమార్, మద్రాపు రవికుమార్, చంద్రశేఖర్, పత్తిగూల ధర్మ, వెంకట నాయుడు,తదితరులు పాల్గొ న్నారు.

# విద్యాభివృద్ధిలో శాసనసభ్యులను భాగస్వామ్యం చేయడం అదృష్టం

**-నియోజకవర్గం ఎమ్మెల్యే విజయ్ చంద్ర-విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు -అభినందనలు తెలియజేసిన ఎమ్మెల్యే**

పార్వతీపురం, మార్చి 11, మేజర్ న్యూస్ :




రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు తనతో పాటు ఆయా పరిధిలోని శాసనసభ్యులను కూడా భాగస్వాములు కావాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కోరడం శాసనసభ్యులంతా తమ అదృష్టంగా భావిస్తున్నారని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. మంగళవారం శాసనసభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో ఇప్పటికీ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ పథకాలు, కొత్త ఒరవడులు అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కంప్యూటర్లు అందజేసి వారిలో ప్రతిభా పాఠాలు వెలికి తీయాలన్నారు. ఎంతోమంది గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు ఉన్నత స్థాయిలోకి చేరారంటే ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారే అన్నారు. వీరిలో ఎంతో మంది ఆణిముత్యాలు ఉన్నారని, వీరికి మరింత ప్రోత్సాహం అందిస్తే ఈ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ పాఠాలను , నైపుణ్యాలను వెలికి తీసేందుకు అవకాశం కలుగుతుందని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో ఎస్సీ, ఎస్టీల, బీసీలను సెపరేట్ గా కూర్చుని పెట్టి విద్యాబోధన చేసే పద్ధతి కొన్ని చోట్ల ఇంకా కొనసాగుతుందని ఈ విధానానికి స్వస్తి పలకాలని ఆయనే మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. పార్వతీపురం మన్యం జిల్లాలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో రెండు సార్లు మా జిల్లా విద్యార్థులే రాష్ట్ర స్థాయిలో ముందంజలో ఉన్నారని, ప్రభుత్వం మరింత ప్రోత్సాహం, మౌలిక సదుపాయాలు కల్పిస్తే ఈ ఏడాది కూడా మొదటి స్థానంలో నిలిచి హ్యాట్రిక్ సాధించే అవకాశం ఉందన్నారు.

## ఆర్ట్స్ సంస్థ నిర్వహిస్తున్న మహిళా సాధికార వారోత్సవాల్లో భాగంగా ఆదివాసీ మహిళా ఎఫ్ పి ఓ మరియు వన మిత్ర ఎఫ్ పి ఓ లో పనిచేస్తున్న సంభం పంచాయితీ బుడ్డడుగుడ .తలడ గ్రామం లో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.



పాలకొండ, మేజర్ న్యూస్

ఆర్ట్స్ సంస్థ నిర్వహిస్తున్న మహిళా సాధికార వారోత్సవాల్లో భాగంగా ఆదివాసీ మహిళా ఎఫ్ పి ఓ మరియు వన మిత్ర ఎఫ్ పి ఓ లో పనిచేస్తున్న సంభం పంచాయితీ బుడ్డడుగుడ .తలడ గ్రామం లో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో మహిళా సాధికారత, మహిళా హక్కుల వారి అభ్యున్నతి కోసం ఎ విదం గా పనిచేయాలి, మహిళా రైతులు ఆర్థికం గా బలపడటం కోసం ఆదివాసీ మహిళా %ఖీూఉ% తో కలసి పనిచేయటం. విద్య, ఉద్యోగ, రాజకీయాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి అని. స్త్రీ పురుష సమానత్వం కోసం చర్చించటం జరిగింది. మహిళలు %జూవయి% గ్రామ సభలలో ఉత్సాహం గా పాల్గొని సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించాలని తెలుపడం జరిగింది. ఆర్థికంగా, సామాజికాంగ బలపడతం కోసం వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకోవలని అని. ఆడాలి వ్యూ పాయింట్ చూడతానికి వచ్చే పర్యతకుల దృశ్య మహిళా రైతులు అంత కలసి ఆదివాసీ వ్యవసాయ ఉత్పతులు, సంప్రదాయ వంటలు మరియు హస్తకాల ఉత్పత్తులు విక్రయించటము కోసం ఆదివాసీ వికాస కేంద్రాలు ఏర్పాటుచేయాలి అని %ూ=ూ% డైరెక్టర్ శ్రీ నూక సన్యాసి రావు గారు పిలుపునివ్వడం జరిగింది. కార్యక్రమంలో సంభం సర్పంచ్ ఎన్ తిరుపతి, %ఝఉఝఎత్త్రతీఝ ఖీూజ జజుఉ ఖ్రాఝుఝుఝ% .ఆదివాసీ మహిళా %ఖీూఉ జజుఉ% ఆరిక గౌతమి, ప్రాజెక్టు కోఆర్డినేటర్ %ూ% సందీప్ కుమార్, పంచాయతీ కార్యదర్శి, సచివాలయసిబ్బంది,%ఖతీం% సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# మన్యం జిల్లా విద్యాశాఖ లో అవినీతి తిమింగళాలు

**-చోద్యం చఃస్తున్న రాష్ట్ర విద్యాశాఖ...**

పార్వతీపురం, మార్చి 11, మేజర్ న్యూస్ :



పార్వతీ పురం మన్యం జిల్లా విద్యాశాఖ లో అవినీతి తిమింగళాలు దోపిడీకి అంతూపొంతూ లేకుండా పోయింది. వీళ్ళు దందా జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రమేయం తోనా లేక వారి పేరు వాడుకుంటూ చేస్తున్న దందా అంతుచిక్కని పరిస్థితి. పదేపదే అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగుల ను అదే సీటు లో కొనసాగించటంలోనే ఆంతర్యం అవగతమౌతుంది.విద్యాశాఖ లో ఎలాంటి పనులు పూర్తి కావాల్సిన ముందుగా ఇద్దరు అవినీతి పరుల చేతులు భారీగా తడపాల్సిందే.గ్రామీణ విద్యా వ్యవస్థ లో చిన్న చిన్న ప్రైవేటు పాఠశాలలు నడంపుకుంటూ జీవనం సాగిస్తూ మరికొందరు నిరుద్యోగులకు అండగా నిలుస్తున్నా పాఠశాల ల నుంచి రికగ్నిషన్ రెన్యువల్ కు యాభై వేల నుంచి రెండు లక్షల వరకు డిమాండ్ చేస్తూ ముక్కు పిండి వసూళ్లు చేస్తున్నారు. అవకాశం లేదని రేటు తగ్గించాలని కాళ్ళయాళ్ళ బ్రతిమలాడిన చలించకుండా నెలల తరబడి కాళ్ళరిగేల తిప్పుతున్నారు. గత పది నెలల గా కురుపాం కి చెందిన ఓ ప్రైవేటు పాఠశాల రికగ్నిషన్ కోసం ఏడాది గా తిరుగుతూ నే ఉన్నారు. గత డిఈఓ లు నిర్ణయించిన రేటే ఇంకా పెంచలేదంటూ ఖరాఖండిగా చెపుతున్నారు. సి సి ,కోఆర్డినేటర్ లను తక్షణమే జిల్లా విద్యాశాఖ నుంచి సాగనంపి అవినీతి ప్రక్షాళన చేసేందుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకోవాలని అత్యధిక శాతం విద్యాశాఖ అధికారులు ,ఉపాధ్యాయులు ,పలు యాజమాన్యాలు కోరతున్నాయి

# నీలావడి అగ్ని గంగమ్మ జాతర ప్రారంభం

**-ఈనెల 16, 17, 18 లో ముగింపు వేడుకలు**

పార్వతిపురం రూరల్ , మార్చి11 (మేజర్ న్యూస్):

ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులోని బందుగాం బ్లాక్ నీలావడి గ్రామంలో వెలిసి ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ అగ్నిగంగ అమ్మవారి జాతర మహోత్సవం మొదలైంది. ప్రతి సంవత్సరం అమ్మవారి జాతర కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా అమ్మవారి జాతర లో భాగంగా అత్యంత కీలకమైన తల్లిని కొలిచి తీసుకొచ్చే ఘట్టం సోమవారం జరిగింది. గ్రామ పెద్దలతో పాటు అధికార యంత్రాంగం ఆలయ ప్రధాన అర్చకులు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని గద్దెపైకు తీసుకువచ్చారు. వారం రోజులు పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఘటాలను భక్తుల దర్శనార్థం సమీపంలో గల మండపంలో ఏర్పాటు చేస్తారు. ఈ వేడుకలు చివరి ఘట్టమైన 16 ,17 ,18 రోజుల్లో జాతర మరింత భక్తిశ్రద్ధల మధ్య జరుగుతుంది. అమ్మవారి ఘటాలను ఊరేగిస్తూ నిప్పుల కొలుమ్మై పూజారిలో నడుస్తూ ముందుకు సాగుతారు. ప్రతి ఏడాది అమ్మవారిని దర్శించుకునేందుకు ఆంధ్ర ఒరిస్సా తో పాటు సమీప చత్తీస్గడ్ నుంచి వేలాదిగా భక్తులు తరలి వస్తారు. ఇంటి ఇలవేల్పుగా, పిలిస్తే పలికే తల్లిగా అగ్ని గంగమ్మ కు ఈ ప్రాంతంలో ఎంతో పేరు ప్రక్షాతలు ఉన్నాయి. భక్తుల రద్దీ దృష్ట్యా ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీస్ లను నడుపుతుంది. జాతర దృశ్య నీలావడి గ్రామం తో పాటు అమ్మవారి ఆలయాన్ని ప్రత్యేక విద్యుత్ దీపాలతో సౌభాగ్యమానంగా తీర్చిదిద్దారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఉత్సవ కమిటీ తెలిపింది.

# కొనసాగుతున్న వైద్య ఆరోగ్య సేవలు...

**-తాళ్ల బురిడీ లో డయేరియా కు కారణం ఏంటో...- పరిస్థితులను చూసిన జడ్పీటిసి**

పార్వతిపురం రూరల్ మార్చి 11 (మేజర్ న్యూస్):

మండలంలోని తాళ్ల బురిడీ గ్రామంలో డయేరియా ప్రబలడానికి గల కారణాలపై అధికా ర యంత్రాంగం క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టింది. ఇప్పటికే గ్రామానికి సరఫరా అవుతున్న మంచినీటి ట్యాంకుల వద్ద పరిస్థితిలో ఎంపీడీవో జీవీ రమణమూర్తి చూశారు. అంతేకాకుండా ఎంపీడీవో ఆదేశాలతో ఆర్డబ్ల్యూఎస్ అధికారుల నీటి నమూనాలను పరీక్షించారు. ట్యాంకుల వద్ద క్లోరినేషన్ను నిర్వహించారు. వాస్తవానికి అటువైపు నుంచి ఎటువంటి అనుమానాలు రాకపోవడంతో ఇటీవల గ్రామంలో ప్రతిరోజు వివాహ విందు భోజనాలతో పాటు ఇతర శుభకార్యాలు జరిగాయి. అలాగే సమీప గ్రామాల్లో నుంచి చేపలను తీసుకువచ్చి మత్స్యకారులు తాళ్ల బురిడీలో విక్రయాలు చేశారు. దీనికి తోడు వాతావరణ మార్పులు జరిగి ఎండలు తీవ్రతరం అవుతున్న తరుణంలో ఒక్కసారిగా శరీరంలో మార్పులు సంభవించడం సహజము .ఈ నేపథ్యంతోనే తాళ్ల బురిడీలోని పలు వీధుల్లో నివసిస్తున్న వారికి వాంతులు, విరోచనాలు జరిగినట్లు వైద్య అధికారులు కూడా ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. కలుషిత ఆహార మూలంగానే డయేరియా ప్రబలినట్లు అధికారులు చెబుతున్నారు. దీంతో కొన్ని రోజులపాటు మాంసారాలకు దూరంగా ఉండాలని అధికారం గ్రామస్తులకు సూచనలు ఇచ్చింది పంచాయతీ పరిధిలో చేపలు మనసు మమంటివి విక్రయాలు ఆపాలని హెచ్చరికలు జారీ చేశారు. అలాగే గ్రామంలో పారిశుధ్య పనులు నిర్వహించారు. జడ్పీటిసి బలగ రేవతి మంగళవారం బాధితులను పరామర్శించారు. డిఎంహెచ్ఓ ఆదేశాల మేరకు దూకి సేల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు అనునిత్యం గ్రామంలో విస్తృతంగా పర్యటించి ,ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. ఎక్కడికి అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించి డయేరియా నిర్మూలనకు చర్యలు చేపట్టారు. కాలువల్లో పూడికలు తొలగించి వాటిని దూరంగా పారబోయాలని ,అలాగే చేతి బోర్లు వద్ద బ్లీచింగ్ జల్లడం వంటివి చేయాలని, డయేరియా అదుపులో వచ్చేంత వరకు ప్రజలందరూ వేడి చేసి చల్లార్చిన నీటిని తీసుకోవాలని ఆహారం కింద వేడి పదార్థాలను ఉపయోగించాలని సూచనలు ఇచ్చారు. రాను రాను బాధితుల సంఖ్య తగ్గుముఖం పట్టడంతో వైద్య యంత్రంతో పాటు మిగిలిన అన్ని శాఖల అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# రోడ్లపైనే గోకులాల నిర్మాణం...పర్యవేక్షణ లోపం...



పార్వతిపురం రూరల్ మార్చి 11 ( మేజర్ న్యూస్):

మండలంలోని జరుగుతున్న గోకులాల నిర్మాణ పనులు ఇష్టానుసారంగా నిబంధనలో విరుద్ధంగా, నాణ్యత లోపంగా ,అధికారుల పర్యవేక్షణ లోపం గా ముందుకు సాగుతున్నాయి. తొలి దశలో మంజూరైన గోకులాల నిర్మాణము ఎవరు చేపడుతున్నారో...? ఎవరికి ప్రభుత్వ అనుమతులు వచ్చాయో...? అన్న సందేహాలు కలుగుతున్నాయి. వందకు పైగా గోకులాల నిర్మాణాలకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. ఇందులో కొన్నిచోట్ల సజావుగా పనులు జరుగుతున్నప్పటికీ, మరికొన్నిచోట్ల వివాదాస్పదంగా ఉన్నాయి .మంజూరైన గోకులాలలో ఏ స్థలంలో నిర్మిస్తున్నారో...? ఎవరు నిర్మిస్తున్నారో ...?ఏ రైతుకు గోకుల నిర్మాణాలకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చి ,సబ్సిడీలు మంజూరు చేసిందో...? తెలియని పరిస్థితి నెలకొంది .ఇదంతా కేవలం అధికారుల పర్యవేక్షణ లోపం మూలంగానే జరుగుతుందని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. అధికారులకు లంచాలు ఇస్తే నచ్చిన వారికి గోకులాలు నిర్మించుకోమని అభయం ఇస్తున్నారని ,లేదంటే ప్రభుత్వం నుంచి అనుమతులు రాలేదని చెబుతున్నారని అన్నదాతలు ఆరోపిస్తున్నారు. మండలానికి మంజూరైన గోకులాల్లో కొన్ని ప్రభుత్వ స్థలాల్లో, మరికొన్ని బంజరు ,డి పట్టా ప్రభుత్వ ఖాళీ జాగాలో నిర్మిస్తుండగా ఓ రైతు ఏకంగా పొలాలకు వెళ్లి రహదారిని ఆక్రమించుకొని గోకులం నిర్మాణం చేపట్టాడు. మండలంలోని పుట్టూరు గ్రామ శివారులో బహిర్భూమి తో పాటు ,పొలాలకు వెళ్లే దారిలో ఇటీవల గోకుల నిర్మాణానికి పిల్లర్లు ఏర్పాటు చేయడం అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అంతేకాకుండా మూడడ్ల వలస లో ఓ రైతు ప్రభుత్వ స్థలంలో గోకుల నిర్మాణం చేపట్టారని ఇప్పటికే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏదేమైనా ఉపాధి హామీ మరియు పశుసంవర్ధక శాఖ అధికారులు సమన్వయంతో చేపట్టాల్సిన ఈ నిర్మాణ పనులు రోజురోజుకీ వివాదాలకు నిలియంగా మారుతున్నాయి. శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో నిర్మాణాలకు అనుమతులు వారిచ్చారంటే వారు ఇచ్చారంటే ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. కేవలం బ్యాంకు అనుమతులు తీసుకొస్తే తమ వంతుగా నాణ్యత ప్రమాణాలు చూడడం తప్ప తమ దృష్టికి మరే విషయం అవసరం లేదని ఉపాధి హామీ అధికారులు చెబుతున్నారు. ఇదేవిధంగా రానున్న రోజుల్లో గోకుల నిర్మాణాలు జరిగితే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత తప్పదనే చెప్పాలి.

# 'హయగ్రీవ' భూముల్ని 22/ఏలో చేర్చాలి

**విశాఖ కలెక్టర్‌కు వినతినిచ్చిన జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్**

విశాఖపట్నం, మార్చి 11, మేజర్ న్యూస్ :



ఎండాడలోని హయగ్రీవ భూముల్ని 22/ఏలో చేర్చాలంటూ జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎంఎన్ హరీంధర ప్రసాద్‌ను కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. విశాఖలో హయగ్రీవ ఫార్మ్స్ అండ్ డెవలపర్స్‌కు అప్పటి టీడీపీ ప్రభుత్వం కేటాయించిన 12.51 ఎకరాల భూముల్ని రద్దు చేస్తూ ఏపీ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఇది కూటమి ప్రభుత్వ విజయమని, ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు సబబేనంటూ పీతల మూర్తి యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్త శుద్ధితో పని చేస్తున్నారని కొనియాడారు. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా ఉత్తర్వుల మేరకు కలెక్టర్ వెంటనే ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలంటూ వినతిపత్రం సమర్పించారు. అంతేకాకుండా 'హయగ్రీవ' భూముల్లో ఎలాంటి పనులు జరగకుండా చూడాలని, ఆ భూముల చుట్టూ కంచె నిర్మించి కాపాడాలని, భూ కేటాయింపు రద్దుపై త్వరితగతిన చర్యలు వేగవంతం చేయాలని మూర్తి యాదవ్ డిమాండ్ చేశారు. రెవెన్యూ, మున్సిపల్ రికార్డుల్లో ఇప్పటి వరకు జరిగిన ఎంట్రీలను మార్చాలని, రిజిస్ట్రేషన్ విభాగానికి ఈ విషయాన్ని తెలియజేసి ఆయా భూముల్ని వెంటనే 22/ఏ నిషేధ జాబితాలో చేర్చాలని, ఆ స్థలంలో ఉన్న నిర్మాణ సామగ్రిని కూడా స్వాధీనం చేసుకోవాలని మూర్తి యాదవ్ ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

# షాపుల ముందు డస్ట్ బిన్ లు ఏర్పాటు చేసుకోవాలి

**-షాపుల యజమానులకు సూచించిన ప్రత్యేక అధికారి ప్రభాకరరావు-షాపుల ముందు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి -ఎంపీడీవో జి పైడితల్లి వెల్లడి**




గరుగుబిల్లి, మార్చి11,మేజర్ న్యూస్:

షాపుల ముందు విధిగా డస్ట్ బిన్ లు ఏర్పాటు చేయాల్సి ఉందని మండల ప్రత్యేకాధికారి ఓ ప్రభాకర రావు అన్నారు.మండల పరిధిలోని ఉల్లిభద్ర జంక్షన్ లో మంగళవారం ప్రత్యేక అధికారితో పాటు ఎంపీడీవో జి పైడితల్లిలు షాపులు ముందు పరిసరాలు పరి శుభ్రంగా ఉంచాలని షాపు యజమానులకు తెలియజే శారు. అనంతరం ప్రత్యేక అధికారి ఓ ప్రభాకరరావు మాట్లాడుతూ ఉల్లిభద్ర జంక్షన్ లోని షాపులకు సంబంధిం చిన యజమానులు పరిసరాల పరిశు భ్రంగా ఉండేలా డస్ట్ బిన్ లను ఏర్పాటు చేయాల్సి ఉందని సూచిం చారు. ఈపరిశీలనలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడి తల్లి, మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి సూరు శ్రీనివాసరావు తది తరులు పాల్గొన్నారు

# పంచాయతీలు సంపద కేంద్రాల నుండి ఆదాయం సమకూర్చుకోవాలి

**-మండల ప్రత్యేక అధికారి ఓ ప్రభాకరరావు వెల్లడి -మరుపెంటలో చెత్త నుండి సంపద కేంద్రంను పరిశీలించిన అధికారులు -మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు**



గరుగుబిల్లి, మార్చి11,మేజర్ న్యూస్:

గ్రామపంచాయతీలో నిర్మాణం చేపట్టిన చెత్త నుండి సంపద కేంద్ర తయారీ కేంద్రాల ద్వారా గ్రామపంచాయతీలు ఆదాయమును సమకూర్చుకోవాల్సి ఉందని మండల ప్రత్యేక అధికారి ఓ ప్రభాకరరావు అన్నారు మండల పరిధిలోని మరుపెంట గ్రామ పంచాయతీలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ను మంగళవారం మండల ప్రత్యేక అధికారి ప్రభాకరరావు, మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామపంచాయతీల్లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో సేకరించిన చెత్తను నిర్మాణం చేపట్టిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల్లో వేయాల్సి ఉందని పేర్కొన్నారు అదేవిధంగా ఆయా గ్రామపంచాయతీల్లో పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగుపరచాల్సి ఉందని తెలిపారు. ఈపరిశీలనలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి, ఈ వో పి ఆర్ డి ఎల్ గోపాలరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి మరిశర్ల భార్గవ్ తదితరు లు పాల్గొన్నారు.

# పార్వతీపురంలో యువత పోరు కార్యక్రమం విజయవంతం చేయాలి

**- పోస్టర్ ఆవిష్కరణ చేసిన సీతానగరం మండల వైసిపి నాయకులు.**




సీతానగరం మార్చ్ 11 మేజర్ న్యూస్ :

: నేడు పార్వతీపురం లో వైసిపి ఆద్వర్యంలో నిర్వహించ తలపెట్టిన యువత పోరు కార్యక్రమం విజయవంతం చేయాలి అని పిలుపునిస్తూ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం సీతానగరం మండల కేంద్రంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బలగ శ్రీరాములు నాయుడు సారధ్యంలో వైసిపి ప్రజా ప్రతినిదులు, నాయకులు సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మామిడి బాబ్జీ, ఎక్స్ సిడిసి చైర్మన్ నడిమింటి రామకృష్ణ, రైతు విభాగం అధ్యక్షులు ఆర్వీ, జిల్లా పార్టీ కార్యదర్శులు బుడితి ముకుంద, పి శంకరరావు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పి-4 సర్వేను పక్కాగా చేపట్టాలి

**-మండల ప్రత్యేక అధికారి ఓ ప్రభాకరరావు వెల్లడి -నిర్దేశించిన సమయంలోగా సర్వే పూర్తి చేయాలి-మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి**



**గరుగుబిల్లి, మార్చి11,మేజర్ న్యూస్:**

పేదరికం లేని సమాజమే లక్ష్యంగా గ్రామ పంచాయతీల్లో చేపడుతున్న పి4 సర్వే ప్రక్రియను పక్కాగా చేపట్టాల్సి ఉందని మండల ప్రత్యేక అధికారి ఓ ప్రభాకరరావు అన్నారు. మండల పరిధిలోని ఉల్లి భద్ర గ్రామంలో చేపడుతున్న పి4 సర్వే కార్యక్రమమును మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లితో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ పేదలకు ఆర్థిక సాధి కారత చేకూర్చడం, వారి జీవన ప్రమాణాల్లో అట్టడుగు స్థాయిలో గల 20 శాతం మంది నిరుపేదలను గుర్తించడం ద్వారా పేదరికాన్ని దూరం చేయడం పీ4 విధాన లక్ష్య మని వివరించారు. పి4 లక్ష్య సాధ నకై చేపడుతున్న సర్వే కార్యక్రమం ను యుద్ధ ప్రాతపదికన పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు. పేదల అవసరాలను గుర్తించి, వారి సమ గ్రాభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టుల రూపకల్పనకు ఈసర్వే దోహదం చేస్తుందన్నారు. ప్రస్తుతం కుటుం బాలు అందుకుంటున్న పథకాలపై ఈసర్వే ఎలాంటి ప్రభావం చూపదని స్పష్టం చేశారు. సర్వే ద్వారా సేకరిం చిన డేటా ఆధారంగా ఇంటి అవస రాలకు అనుగుణంగా సమర్థవం తమైన ప్రణాళికల రూపకల్పనకు వీలవుతుందన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి మాట్లాడుతూ పి4 సర్వేకు సంబంధించిన సమాచారమును కుటుంబా లకు వివరించి కుటుంబ వివరాలతో పాటు వివిధ సామాజిక, ఆర్థిక పరి మితులతో కచ్చితమైన సమాచా రాన్ని యాప్‌లో పొందు పరచిన 27 ప్రశ్నల ద్వారా సేకరిం చాలని తెలియజేశారు. సర్వే చేస్తున్న సమయంలో ఆయా కుటుం బాల వారికి ఏమైనా అపోహలు ఉంటే తొలగించి, సర్వేను పది రోజుల్లో పూర్తిచేయాల్సి ఉంటుంద న్నారు. ఆయా శాఖల సమన్వయం తో సమిష్టి భాగస్వామ్యంతో సర్వేను విజయవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం స్వర్ణాంధ్ర ఏ2047 లక్ష్యంగా వచ్చే ఐదు సంవ త్సరాల్లో పేదరిక నిర్మూలనకు అవ సరమైన చర్యలు చేపట్టడం జరుగుతుంద న్నారు. ఈవిధానంపై ప్రజల అభి ప్రాయం వెబ్ పోర్టల్ ద్వారా అత్యధిక సంఖ్యలో సేకరించాలని పేర్కొన్నా రు. ఈపరిశీలనలో మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సూరు శ్రీను వాసరావు, తదితరులు పాల్గొన్నారు

## యువత పోరు పోస్టర్లను ఆవిష్కరించిన వైసీపీ నాయకులు

**పాచిపెంట, మార్చి 11, మేజర్ న్యూస్ :**




మండల కేంద్రం స్థానిక మండల పరిషత్ కార్యాలయం బయట యువత పోరు పోస్టర్లను మంగళవారం ఎంపీపీ బి. ప్రమీల, మండల పార్టీ అధ్యక్షులు గొట్టాపు ముత్యాల నాయుడు, స్థానిక వైసీపీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ అధికారంలోకి వస్తే పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, అలాగే నిరుద్యోగ యువతకు నెలకు 3000 నిరుద్యోగ భృతి ఇస్తామని హామీలు ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు గాలికి వదిలేసి కక్షపూరిత రాజకీయాలు చేపడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ గౌరవ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం యువత పోరు కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు యువత పెద్ద ఎత్తున తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు ఎంపీపీ ప్రతినిధి పాచిపెంట వీరనాయుడు, వైస్ ఎంపీపీ కొరిపల్లి రవీంద్రనాథ్, పాంచాలి ఎక్స్ సర్పంచ్ సేనాపతి నారాయణరావు, స్థానిక ఎంపీటీసీ దండి ఏడుకొండలు, మీసాల ఆదినారాయణ, దండి ఏడుకొండలరావు, పలువురు సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.

## పెరటి తోటలతో ఆరోగ్యం మరియు ఆదాయం

## - ఏడిఏ ఎం మధుసూదన్ రావు,

**పాచిపెంట, మార్చి 11, మేజర్ న్యూస్:**



రైతులు నీటిని నిల్వ చేసుకుని అత్యవసర సమయాలలో పంటలకు వినియోగించడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చునని దీని కోసం ఫారం పాండ్ ఎన్ఆర్ఈజీఎస్ లో తప్పనిసరిగా నిర్మించుకోవాలని సాలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం మధుసూదన్ రావు అన్నారు. పాచిపెంట మండలంలో కూనం బంధవలస గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడుతూ రైతులందరూ ముఖ్యంగా గిరిజన రైతులు తప్పనిసరిగా పెరటి తోటలు మరియు మిద్దె తోటలు పెంపకం చేపట్టాలని అన్నారు. వాటి ఉత్పత్తులు వినియోగించడం ద్వారా ఆరోగ్యంగా ఉండటమే కాకుండా అదనపు ఆదాయాన్ని పొందవచ్చు అని, పెరటి తోటలు సాగు చేసి ఇంటి ఖర్చులను వెళ్ళదీయవచ్చని తెలిపారు. అలాగే ఏ పంట పండనటువంటి భూములలో నిమ్మ గడ్డి సాగు ద్వారా మంచి ఆదాయం పొందవచ్చని ఎలాంటి నీటి వసతి లేని భూములలో కూడా మూడు లేదా నాలుగు కోతలు నిమ్మగడ్డిని తీయవచ్చు అని తెలిపారు. రైతులు ఏక పంట సాగు విధానాన్ని విడనాడి బహుళ పంటలు వేసుకోవడం ద్వారా చీడపీడలను అదుపులో ఉంచడమే కాకుండా మిత్ర పురుగుల వృద్ధి జరుగుతుందని భూమిలో జీవ వైవిధ్యం పెరుగుతుందని తెలిపారు. అనంతరం మహిళా గిరిజన రైతు దేవి ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా సాగు చేస్తున్న పెరటి మిరప సాగును పరిశీలించారు.పీ కోనవలసలో ఏటీఎం కూరగాయల మోడల్ పరిశీలన : పి కొనవలస గ్రామంలో ప్రకృతి సేద్య సిబ్బంది ఆధ్వర్యంలో రైతు గూనాపు రామారావు నాటుతున్న ఏటీఎం కూరగాయల నమూనాను పరిశీలించారు. సంవత్సరం పొడవునా ప్రతిరోజు ఆదాయాన్ని ఇచ్చే విధంగా 20 సెంట్లు భూమిలో కూరగాయలు ఏటీఎం పద్ధతిలో సాగు చేసుకుంటే రోజువారి ఖర్చులు మరియు ఇతర ప్రధాన పంటలకు అయ్యే ఖర్చులను వేల్లదీయవచ్చని అన్నారు. ఈ నమూనాను మండలంలో విస్తృత పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు అశ్విని, లావణ్య, ప్రకృతి సేద్య సిబ్బంది సురేష్, శ్రీను మరియు కుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా చింతలపోలమ్మ అమ్మవారి వారాలు

**-గిజబ గ్రామంలో ఘనంగా వారాలు పండుగ-నేటితో ముగియనున్న వారాలు-వారాలు పండుగ సందర్భంగా అమ్మవారి ఘటంకు ప్రత్యేక పూజలు**



**గరుగుబిల్లి, మార్చి11,మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని గిజబ గ్రామంలో శ్రీచింతల పోలమ్మ అమ్మ వారి వారాలు పండుగను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈమేరకు శ్రీచింత ల పోలమ్మ అమ్మవారి వారాలు సోమవారం నుంచి ప్రారంభమ య్యాయి.ఈసందర్భంగా మంగళ వారం శ్రీచింతల పోలమ్మ అమ్మవారి ఘటముకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీచింతల పోలమ్మ అమ్మవారి వారాలు పండుగలో భాగంగా బుధవారం ఉదయం అను పోత్సవమును నిర్వహిస్తున్నామని గ్రామ పంచాయతీ సర్పంచ్ మండల భాగ్యలక్ష్మి, ఎంపిటిసి సభ్యులు మరడాన సింహాచలంనాయుడులు, తెలిపారు.

# 30 కేజీల గంజాయి పట్టివేత

## -ముగ్గురు వ్యక్తులు అరెస్టు,-సెల్ ఫోన్లు స్వాధీనం



**పాచిపెంట, మార్చి 11, మేజర్ న్యూస్:**

మండలంలో పికోనవలస పోలీస్ చెక్పోస్ట్ సమీపంలో దుర్గ గుడి వద్ద ముగ్గురు వ్యక్తులు వద్దనుండి 30 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎస్సై కె వెంకట సురేష్ విలేకరులకు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. దుర్గగుడి వద్ద సోమవారం అనుమానాస్పదంగా ముగ్గురు వ్యక్తులు తిరుగుతుండగా స్థానిక ఎస్సై కే వెంకట సురేష్ విచారించగా అక్రమంగా గంజాయి కలిగి ఉండడంతో గుర్తించి వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 30 కేజీల గంజాయి పట్టుకున్నట్లు తెలిపారు. అలాగే వారి సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని సదరు వ్యక్తులు మహమ్మద్ షఫిక్ (కర్ణాటక), దివ్యాన్స్ శుక్ల (ఉత్తర ప్రదేశ్), ఓం శుక్ల (ఉత్తరప్రదేశ్) లపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. సాలూరు రూరల్ సీఐ జి రామకృష్ణ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం సదరు వ్యక్తులను రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలియజేశారు

# యువత పోరు విజయవంతం చేద్దాం

**- నిరుద్యోగులకిచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలి..- పార్టీ ఆఫీసులో పోస్టర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే "వాసుపల్లి"**



**మార్చి 11, మేజర్ న్యూస్:**

అన్ని జిల్లా కేంద్రాల్లో యువత తరపున వైయస్సార్సీపి ఈ నెల 12వ తేదీన జరగనున్న యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దక్షిణ నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పిలుపునిచ్చారు. ఆసీలమెట్ట కార్యాలయంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను దక్షిణ వైసిపి శ్రేణులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే లక్షల ఉద్యోగాలు యువతకు అందించారన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో 17 మెడికల్ కాలేజీలో మంజూరు కాగా నేడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటన్నిటిని ప్రైవేటీకరణ చేసేందుకు సిద్ధపడుతుందన్నారు. తక్షణమే ప్రభుత్వం వారిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి నెలకు 3000 రూపాయలు ఇస్తామని చెప్పిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆనాడు ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని దివంగత వైఎస్సార్ ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. పై మూడు అంశాల పై యువత పక్షాన వైఎస్ఆర్సిపి గళంమెత్తనున్నట్లు వెల్లడించారు. ఉద్యోగులకు అధికారంలోకి వచ్చిన వెంటనే పిఆర్సి అమలు చేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. ఉన్న ఉద్యోగులకే సరిగ్గా జీతాలు ఇవ్వలేకపోతున్నారని, ఇక యువత ఇచ్చిన హామీలు గాలికి వదిలేసారని చంద్రబాబు పవన్ కళ్యాణ్ పై ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ధ్వజమెత్తారు. ఇప్పటికైనా రెడ్ బుక్ రాజ్యాంగం, కక్షపూరిత రాజకీయాలు విడనాడి యువతకు ఉద్యోగ అవకాశాలు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి రామానంద్,29 వ వార్డ్ అధ్యక్షులు పీతల వాసు, 39వ వార్డ్ అధ్యక్షులు మరియు సౌత్ బూత్ కమిటీ అధ్యక్షులు ముజుబ్ ఖాన్, సౌత్ మహిళా అధ్యక్షులు వాసుపల్లి బంగాయమ్మ, బీసీ సెల్ అధ్యక్షులు వెంకటరమణ, సౌత్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షకిల్, సౌత్ సోషల్ మీడియా అధ్యక్షులు బేవార మహేష్, సౌత్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకుల శ్యామ్,వైస్సార్సీపీ సీనియర్ నాయకులు సాగర్, కోరాడ సురేష్, బుల్లెట్ రవి, సంతోష్, రాజు,రఫి,దుర్గ, మాలతీ,నారాయణ మూర్తి,శకుంతల,దుక్క గోపి,బొడ్డు దానరాజ్,గోరపతి శివ, పడాల సూర్య తదితరులు పాల్గొన్నారు.

# పేద మహిళలకు సహాయం

**మునగపాక మార్చి 11 మేజర్ న్యూస్**



మండల కేంద్రమైన మునగపాక ఎస్సీ కాలనీకి చెందిన డొక్కా జ్యోత్స్న కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మరణించారు. ఈ సందర్భంగా దాన ఖర్చుల నిమిత్తం ప్రముఖ పారిశ్రామికవేత్త,ఆడారి దానకర్ణ 5000 రూపాయలు సహాయం అందించారు. ఈ సహాయాన్ని జనసేన మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశు రాం చేతుల మీదుగా ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డొక్కా నాగభూషణం,సూరిశెట్టి అప్పలనాయుడు, రవి, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# కేశవరెడ్డి విద్యా సంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులు ను మోసగించాయి: శ్రీకాకుళం ఎమ్మెల్యే శంకర్

**శ్రీకాకుళం, మార్చి 11, మేజర్ న్యూస్:**



శ్రీకాకుళం, విజయనగరం విశాఖపట్నం జిల్లాలలో కేశవరెడ్డి విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులకు మోసగించారని శాసనసభలో శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ ప్రస్తావించారు. 2010లో ఈ విద్యా సంస్థ ద్వారా విద్యార్థులు జాయిన్ అయ్యారని సుమారు 800 మంది విద్యార్థులు ఈ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేశారని అప్పట్లో ప్రతి విద్యార్థి నుంచి రెండు లక్షల నుండి 8 లక్షల వరకు ఫీజుల రూపంలో వసూలు చేశారని మొత్తం 42 కోట్ల మీద కలెక్షన్ చేసి చేతులు ఎత్తేసారని అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు ప్రశ్నిస్తే ప్రోమ్సరీ నోట్లో చెక్కులు, ఇవ్వడం జరిగిందని, దీనిపై కేశవరెడ్డి కుమారుడు భరత రెడ్డి న్యాయం చేస్తానని చెప్పారు కానీ ఎంతవరకు ఎటువంటి న్యాయం జరగలేదని చాలామంది ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. ఈ విద్యా సంస్థపై 15 కేసులు నమోదయాయని అయినప్పటికీ యాజమాన్యం విద్యార్థుల పట్ల పూర్తి అన్యాయం చేసిందని విద్యార్థులకు తల్లిదండ్రులకు న్యాయం చేయాలని విద్యా శాఖ మంత్రి దీన్ని పరిగణలోకి తీసుకోవాలని కోరారు. శ్రీకాకుళం అర్బన్ శ్రీకాకుళం రూరల్, ఎచ్చెర్ల లో .విద్యాసంస్థలు ఉన్నాయని ఇప్పటికైనా విద్యా శాఖ మంత్రి దృష్టపెట్టి విద్యార్థులకు , తల్లిదండ్రులకు న్యాయం చేయాలని దీనిపై విద్యాశాఖ మంత్రి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

## నాణ్యమైన పోషక విలువలతో కూడిన్న ఆహారాన్ని అందించడమే లక్ష్యం

**-ప్రభుత్వం నిర్దేశించిన మెనూను సక్రమంగా అమలు చేయాలి-రాష్ట ఫుడ్ కమిషన్ సభ్యులు బి కాంతారావు**

**శ్రీకాకుళం, మార్చి 11, మేజర్ న్యూస్:**



నాణ్యమైన పోషక విలువలతో కూడిన్న ఆహారాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట ఫుడ్ కమిషన్ సభ్యులు బి కాంతారావు అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం శ్రీకాకుళలో మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్లు (%వీణఖం%) వాహనాన్ని, అంగన్వాడీ కేంద్రాన్ని, ప్రభుత్వం బాలికొన్నత పాఠశాలలు రాష్ట ఫుడ్ కమిషన్ సభ్యులు బి కాంతారావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట ఫుడ్ కమిషన్ సభ్యులు ముందిగా గుడివీధిలో డి సి ఎమ్ ఎస్ షాప్ నెంబర్ : 0181053, డిపో నెంబర్: 53, అలాగే 81008, ఏండియు వాహనాన్ని పరిశీలించారు, అనంతరం డి.సి.ఎమ్.ఎస్ గోదాం పరిశీలించి స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు, అరసవిల్లి అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న రికార్డు పరిశీలించి నిర్వాహనాపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వం బలికొన్నత పాఠశాలను సందర్శించి వారికి అందజేస్తున్న మధ్యాహ్న భోజన వంటకాల నాణ్యతను పరిశీలించి విద్యార్థినిలతో ముచ్చటిస్తూ ప్రతీ రోజు అందజేస్తున్న ఆహారం పై ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట ఫుడ్ కమిషన్ సభ్యులు బి కాంతారావు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూను సక్రమంగా అమలు చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందనని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డీఎస్ఓ సూర్య ప్రకాష్ రావు, డీఈఓ తిరుమల చైతన్య, ఐసిడిఎస్ సిడిపిఓ శోభారాణి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ, ఫుడ్ ఇన్స్పెక్టర్, తూనికలు కొలతలు శాఖ , సి.ఎస్.డి.టి చక్రవర్తి, ఎండియూ ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తే సహించేది లేదు : ఏసిపి కాళిదాస్





**గాజువాక, మార్చి 11, మేజర్ న్యూస్**

వేల టన్నులు కొలది తరలిపోతున్న పేదల బియ్యాన్ని చాకచక్యంగా న్యూ పోర్ట్ పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం నాడు న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో హార్బర్ ఎసిపి కాళిదాస్ మాట్లాడుతూ నగర పోలీస్ కమిషనర్ శంక బ్రాతా బాగ్చి ఆదేశాల మేరకు న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల నుంచి అక్రమంగా తరలిపోతున్న పిడిఎస్ రైస్ రవాణాని అరికట్టేందుకు పోలీసులు నడుం బిగించారన్నారు. ఈ నెలలో న్యూ పోర్ట్ పోలీసులు వరుస దాడులు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసి వారి వద్ద నుంచి 5500 కేజీల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారన్నారు. పౌర సరఫరాలకు సంబంధించిన బియ్యాన్ని కొని అక్రమార్గాన తరలిస్తున్న వ్యక్తులపై నిఘా పెడతామని పేదల రేషన్ బియ్యాన్ని తరలిస్తే సహించేది లేదని ఏసిపి కాళిదాస్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో న్యూ ఫోర్ట్ సీఐ కామేశ్వరరావు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆశీలు వేలంపాట 15వ తేదీకి వాయిదా.. :ఈఓ పి.ద్రాక్షాయిని

**నరసన్నపేట మార్చి 11 మేజర్ న్యూస్ :**



నరసన్నపేట మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయము ఆవరణలో మంగళవారం నిర్వహించిన ఆశీలు బహిరంగ వేలంపాటలో ప్రభుత్వం నిర్ణయించిన టెండర్ ధరావత్తు కంటే తక్కువగా వేలం పాట పాడినందున, నేటి వేలం పాటను రద్దు చేస్తూ, మరల 15వ తేదీన బహిరంగ వేలం నిర్వహించేందుకు డి ఎల్ పి ఓ, ఈవో పి ఆర్ డి, పంచాయితీ అధికారులు నిర్ణయించడమైనదని ఈ ఓ ద్రాక్షాయిని తెలియజేశారు. 2025- 26 ఆర్థిక సంవత్సరమునకు గ్రామపంచాయతీ పరిధిలో ఆశీలు వేలం పాట 1) రోజువారి మార్కెట్ ఆశీలు వసూలుకు సాల్వెన్సీ ధృవపత్రం మూడు లక్షలకు గాను ధరావత్ లక్ష 50వేల రూపాయలు,2) వారపు సంత నందు ఆసీలు వసూలుకు గాను సాల్వెన్సీ ధ్రువ పత్రం మూడు లక్షలుగాను , ధరావత్ 80000, 3) కారు బస్టాండ్ నందు ఆసీలు వసూలుకు సాల్వన్సీ లక్ష రూపాయలు, ధరావత్ 70000,4) చేపల మార్కెట్ సాల్వన్సీ లక్ష రూపాయలు, ధరావత్ 40000 చెల్లించి బహిరంగ వేలంపాట ద్వారా హక్కు పొందాలనుకునే వారందరూ గ్రామపంచాయతీ నిర్వహించే సాల్వెన్సీ సర్టిఫికెట్ను సమర్పించి 15వ తేదీ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించే వేలం పాటలో పాల్గొనవలసిందిగా ఈ ఓ విజ్ఞప్తి చేశారు.

# తారు రోడ్డు నిర్మాణం చేయాలి.



డుంబ్రిగుడ,మార్చి11,మేజర్ న్యూస్:-

మొర్రిగుడలో తారు రోడ్డు నిర్మాణం చేయాలని సిపిఎం పార్టీ మండల నాయకులు గసభ మాజీ సర్పంచ్, పి సురేష్ కుమార్,మండల నాయకులు పి సత్యనారాయణ డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మొర్రిగుడ గ్రామంలో పర్యటించి మాట్లాడుతూ-మొర్రిగుడ గ్రామం వరకు తారు రోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు గొందివలస తారు రోడ్డు నుంచి మొర్రిగుడ గ్రామం వరకు గత ప్రభుత్వ హాయంలో ప్యాకేజీ అంచనా విలువ సుమారు రూ 57.8లక్షల రూపాయలు మంజూరైందనీ, అలాగే కొంత వరకు పనులు కూడా జరిగిందని బిల్లు ఇవ్వకపోవడంతో కాంట్రాక్టర్ అర్ధాంతరంగా పనులు నిలిపివేశారనీ చెప్పారు.పలు మార్లు జిల్లా కలెక్టర్, ఐటిడిఎ ప్రోజెక్టు అధికారి వారికి పిర్యాదు చేసిన ఇప్పటికి అయినా కూడా నేటి వరకు రోడ్డు పనులు జరగడం లేదని మండిపడ్డారు.రోడ్డు సౌకర్యం లేక పోవడంతో అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు ఆసుపత్రికి తీసుకుని వెళ్ళడానికి చాలా కష్టంగా ఉందని, అంబులెన్స్ రావడానికి కూడా ఇబ్బందిగా మారిందని తెలిపారు.కూటమి ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి రోడ్డు నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్ పాంగి రాజ్ కుమార్,ఫీసా కార్యదర్శి సోమేశ్ కుమార్, సిపిఎం పార్టీ గసభ పంచాయతీ నాయకులు పి రామారావు,సింహాద్రి, ధర్మరావు, తదితరులు పాల్గొన్నారు.

# దివీస్ కంపెనీ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



భీమునిపట్నం, మార్చి 11, మేజర్ న్యూస్ :

భీమిలి మండలం , చిప్పాడ లో ఉన్న దివీస్ కంపెనీ పై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకారుల సంక్షేమ సేవాసంఘం అధ్యక్షులు అల్లిపల్లి యల్లాజీ అన్నారు. మంగళవారం తగరపువలస లో విలేకరులతో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిలి మండలం,చిప్పాడ లో దివీస్ కంపెనీ గత 24 ఏళ్ళు నుంచి ఉందనీ, దివీస్ కంపెనీకి ముందు బిర్లా కంపెనీ ఉండేదనీ, ఆ కంపెనీ వలన హాని ఉండేది కాదనీ అన్నారు. దివీస్ కంపెనీ నుంచి వచ్చే కెమికల్ నీరు సముద్రం లోకి వదిలేయడం వలన చాలా మంది భూములు పాడయిపోతున్నాయనీ చెప్పారు. అంతేకాకుండా సముద్రం లో ఉన్న బ్రిడ్జి నుంచి డైరెక్టుగా పెద్ద పైపులు వేసి కెమికల్ నీటిని సముద్రంలోకి వదిలేస్తున్నారనీ అన్నారు. పైపుల ద్వారా కెమికల్ నీటిని సముద్రం లోకి వదలడం వలన మత్స్య సంపద నాశనం అవుతుందనీ, అంతేకాకుండా తాబేళ్లు అధిక సంఖ్యలో మృత్యువాత పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేసారు. సర్వే నెంబర్ 1 లో దివీస్ కంపెనీ పక్కన ఉన్న సుమారు 50, 60 ఎకరాలు గల వందల కోట్లు విలువ గల భూమిని, పంచాయతీ పేద ప్రజలకు ఇచ్చిన భూమి ని, పంచాయతీ లో ఖాళీగా ఉన్న భూమిని దివీస్ కంపెనీ కబ్జా చేసి పెద్ద గోడలు కట్టారనీ తెలిపారు. ఎవరైనా అడిగితే కేసులు వేస్తామని బెదిరిస్తున్నారనీ తెలిపారు. ఇక్కడ ఉన్న వారు తమ సొంత గ్రామంలో ఉండక వేరే ప్రాంతాలకు వలస పోయారనీ చెప్పారు. ఈ విషయం పై మేము గతంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారికి, జిల్లా కలెక్టర్ కు, ఆర్డీవో, భీమిలి ఎమ్మార్వో కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు అన్నారు. అయినా ఇంత వరకు వారు ఎలాంటి చర్యలు తీసుకోలేక పోవడం బాధాకరమని చెప్పారు. ఇకనైనా ప్రభుత్వం దివీస్ కంపెనీ పై చర్య తీసుకోకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయించిమా సంఘం నుంచి లీగల్ గా ప్రొసీడ్ అవుతామనీ అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకారులసంక్షేమ సేవాసంఘం వైస్ చైర్మన్ పేర్ల ధనలక్ష్మి మాట్లాడుతూ దివీస్ కంపెనీ వలన చాలా నష్టాలు వాటిల్లుతున్నాయనీ, ముఖ్యంగా మహిళలు వారికి సంబంధించిన సమస్యలు తో ఇబ్బందులు పడుతున్నారనీ అన్నారు. ఆ పొల్యూషన్ వలన అనేక తాబేళ్లు చనిపోతున్నాయనీ చెప్పారు. కంపెనీ విడిచే వాయువు వలన అనేక మంది కిడ్నీ సమస్యతో బాధ పడుతున్నారనీ చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి దివీస్ కంపెనీ మూసివేయాలనీ డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో సేవా సంఘం సభ్యులు ఎన్. రామకృష్ణ, పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్య అవసరం

## - డైట్ అధ్యాపకుడు సారిపల్లి త్రినాధరావు



తగరపువలస, మార్చి 11, మేజర్ న్యూస్ :

స్థానిక ఒకటవ వార్డు, జి. వి.యం.సి. ప్రాథమిక పాఠశాల, బంగ్లామెట్టను సందర్శించిన భీమునిపట్నం డైట్ సీనియర్ అధ్యాపకుడు సారిపల్లి త్రినాధరావు ఉదయం అసెంబ్లీ సమావేశంలో ఉపాధ్యాయులను, చాత్రోపాధ్యాయులను, విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ప్రస్తుత కాలంలో విలువలతో కూడిన విద్య అవసరమని పాఠ్యాంశాలతో పాటు నైతిక విద్య, పని అనుభవం, ఆరోగ్య విద్య , ప్రత్యేకమైన సమయంలో కథలు చెప్పడం, ఆటలు ఆడించడం తదితర అంశాలలో విద్యార్థులకు తర్ఫీదునివ్వాలన్నారు. చాత్రోపాధ్యాయుల బోధనను, బోధనాసామాగ్రిని పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. పాఠశాల పరిసరాలను ఉపాధ్యాయుల టీచింగ్ నోట్స్, డైరీలు , పాఠ్య ప్రణాళికలను పరిశీలించి సూచనలు సలహాలు ఇచ్చారు. అవసరమైతే విద్యార్థులకు అదనపు సమయానికి కేటాయించి తెలుగు వ్యాకరణం, ఇంగ్లీష్ గ్రామర్ నేర్పించమన్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు భుజించారు. కాలానుగుణంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన గరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెడ్డిపల్లి అప్పలరాజు, నరహరిశెట్టి రమేష్, ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

# వీరనారాయణంలో ఘనంగా శ్రీ అభ ఆంజనేయ తీర్థ మహోత్సవం



వి మాడుగుల మేజర్ న్యూస్

ఈ ో జు వీరనారాయణ%శీ% గ్రామంలో శ్రీ శ్రీ అభ ఆంజనేయ తీర్థం మహోత్సవం ఘనంగా నిర్వహించారు ఉదయం నుండి భక్తులు పాలాభిషేకంతో నెయ్యి అభిషేకాలతో చిటికె భజనతో కోలాటాలతో అంగరంగ వైభంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భారీ అన్న సమారాధన నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాడుగుల మాజీ శాసనసభ్యులు గవి రెడ్డి రామానాయుడు గ్రామ సర్పంచ్ కొండ అప్పారావు ఎడ్ల పందాలు జండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు ఆర్థిక సహాయంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు

# వర్తక సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి పిల్లలకు స్టేషనరీ పంపిణీ..



గొలుగొండ మార్చి 10 మేజర్ న్యూస్

గొలుగొండ మండలంలోఎల్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థులకు స్థానిక శ్రీ అల్లూరి వర్తక సంఘం సభ్యులు రానున్న పరీక్షల నిమిత్తం స్టేషనరీ అందజేశారు అనంతరం పెద్దలు మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తుకు పదవ తరగతి పరీక్ష ఎంతో ఇంపార్టెంట్ అని పిల్లలు ఎంతో చక్కగా పరీక్షలు రాసి గ్రామానికి స్కూల్ కి మంచి పేరు తీసుకురావాలని, హై స్కూస్కూల్ మొత్తానికి ఎక్కువ మార్కులు వచ్చిన వారికి ప్రథమ బహుమతి ద్వితీయ బహుమతి తృతీయ బహుమతి పిల్లలకు అందజేస్తామని స్థానిక శ్రీ అల్లూరి వర్తక సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రరావు, నానిబాబు, జోగు బాబు, జోగునాదం, రామకృష్ణ, చక్రి ,శివ ,లక్ష్మి మరియు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గంగమ్మను దర్శించుకున్న మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర

## -పోలమాంబ ను దర్శించుకున్న ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు



మక్కువ , మార్చి 11, మేజర్ న్యూస్:-

గిరిజనుల ఆరాధ్య దైవం శీబిల్లిపెద్దవలస శ్రీ గంగమ్మ తల్లిని రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం , గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర, మక్కువ జడ్పిటిసి మావుడి శ్రీనువాసరావు , మక్కువ మండల వైసిపి అధ్యక్షులు మావుడి రంగు నాయుడు లు మంగళవారం నాడు దర్శించుకున్నారు. అలాగే శ్రీ పోలమాంబ అమ్మవారి ఏడవ వారాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు మంగళవారం నాడు శ్రీ పోలమాంబ అమ్మవారిని సతీ సమేతంగా దర్శించుకున్నారు. శీబిల్లిపెద్దవలస గిరిజన దేవత గంగమ్మతల్లి గ్రామ దేవత పండుగ పండగను పురస్కరించుకొని మాజీ డిప్యూటీ సీఎం తో పాటు మక్కువ మండల వైసీపీ నాయకులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారితో పాటు మండలంలో గల వైసీపీ సర్పంచులు , ఎంపీటీసీలు కూడా పాల్గొని శ్రీ గంగమ్మ తల్లిని దర్శించుకున్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ పూడి రమణమ్మ , మాజీ సర్పంచ్ పూడి శ్రీనివాసరావు గృహం వద్ద విందు ఆరగించారు. శ్రీ పోలమాంబ అమ్మవారి 7వ వారాన్ని పురస్కరించుకొని అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు దంపతులకు ఆలయ కార్య నిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ ఆలయ మర్యాదలతో సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శంబర ఎంపీటీసీ తీళ్ల పోలినాయుడు , మాజీ చైర్మన్ వసంతల భాస్కరరావు , మాజీ ఉత్సవ కమిటీ సభ్యులు నైదాన తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా అమ్మవారిని దర్శించుకునే నిమిత్తం వచ్చిన సందర్భంగా మక్కువ మండల ఉపాధ్యాయులు పూలమాల తో సత్కరించారు. శాలువ కప్పి అభినందించారు . ఈ సందర్భంగా శ్రీనివాసుల నాయుడు అందరికీ ధన్యావాదాలు తెలియ పర్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి కృషి చేసి వారి రుణం తీర్చుకుంటానని తెలియపరిచారు. ఈ కార్యక్రమము లో మండల పి ఆర్ టి యు అధ్యక్షులు చింతాడ అప్పా రావు, రాష్ట్ర నాయకులు పైలా పెయిడపు నాయుడు, ఉత్తరాంధ్ర మీడియా కార్యదర్శి బంకపల్లి శివ ప్రసాద్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాడుగుల మండలంలో పెద్దే రు తారకరామారావు రిజర్వాయర్ మరమ్మతులు నిధులు మంజూరు కొరకు వినతిలిపత్రాలు.



వి మాడుగుల మేజర్ న్యూస్

ఈరోజు విజయవాడలో గౌరవ శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి తారకరామారావు పెద్ద రిజర్వాయర్ మరమ్మత్తులు కొరకు మరియు లైనింగ్ పనులు చేపట్టడం గురించి ఇరిగేషన్ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు ఛాంబర్ నందు రాష్ట్ర ఇరిగేషన్ ఉన్నతాధికారి ఈ ఎం సి ఇరిగేషన్ అధికారి వెంకటేశ్వరరావు వారు చాంబరు లో కలిసి మరమ్మతులు నిధులు కోసం వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది అదేవిధంగా మాడుగుల లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు జూనియర్ కళాశాల భవన నిర్మాణం నిధులు మంజూరు కొరకు విద్యాశాఖ వారికి వినత పత్రం ఇవ్వడం జరిగింది మాడుగుల మీదుగా ఆర్టీసీ బస్సు పునరుద్ధరణ గురించి మరియు ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణం చెప్పడం గురించి అధికారులకు శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి కలవడం జరిగింది ఆయనతో పాటు మాడుగుల మండల టిడిపి పార్టీ అధ్యక్షులు అద్ది పల్లి జగ్గారావు ప్రధాన కార్యదర్శి ఉండూరు దేవుడు క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్ తెలుగు యువత అధ్యక్షులు వడ్డీ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు

# పోలిపల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు



మునగపాక మార్చి 11 మేజర్ న్యూస్

మండలంలోని తోటాడ పంచాయతీ పరిధి,గవర్ల అనకాపల్లి గ్రామంలో కొలువైన శ్రీ పోలిపల్లి అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉదయం గ్రామంలోని మహిళలంతా ఊరేగింపుగా వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు.సర్పంచ్ దొడ్డి మ%శీ%గవేణి కోటేశ్వరరావు అమ్మవారికి విశేష పూజలు చేశారు.ఈ సందర్భంగా భక్తులకు అన్న సమారాధన ఏర్పాటు చేశారు. పరిసర గ్రామాల నుంచి భక్తులు తరలి వచ్చి అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.కార్యక్రమంలో బుద్ధ రవి తదితరులు పాల్గొన్నారు

# లైన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు విస్తరిస్తాం : అధ్యక్షులు రమణ సాహూ..



నరసన్నపేట మార్చి 11 మేజర్ న్యూస్ :

నరసన్నపేట పట్టణంలోని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు విస్తరిస్తామని క్లబ్ అధ్యక్షులు రమణ సాహూ అన్నారు. లైన్స్ గవర్నర్ ఎన్ బి ఎస్ ఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన వార్షిక తనిఖీ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గతంలో చేపట్టిన సామాజిక సేవ వివరాలను వివరిస్తూ, రాబోయే రోజుల్లో సామాజిక సేవతోపాటు, ప్రకృతి పరిరక్షణ, విద్య అభివృద్ధికి లైన్స్ క్లబ్ సేవలను విస్తరిస్తుందని నరసన్నపేట లైన్స్ క్లబ్ అధ్యక్షులు రమణ సాహు తెలియజేశారు. నరసన్నపేట పట్టణంలోని ప్రభుత్వ బిసి వసతి గృహ 10వ తరగతి విద్యార్థులకు రానున్న పరీక్షలకు సందర్భముగా పరీక్షప్యాడ్స్,పెన్నులు అందజేశారు. విద్యార్థులందరూ 10వ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని లైన్స్ క్లబ్ అధ్యక్షులు రమణ సాహూ సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఆర్ సి రంగనాథ్, సెక్రటరీ సాయిరాం, బాలగంగాధర్. సదా శివుని కృష్ణ. సాయి శర్మ. పొట్లూరు రమేష్ తూముల శీను, బోయిన్ బాలకృష్ణ,కాసిన రమేష్, నాగరాజు, రంగ, ప్రసాద్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలు పీఎం సూర్య ఘర్ పథకం వినియోగించుకోవాలి



మునగపాక మార్చి 11 మేజర్ న్యూస్

మండలంలోని రాజుపేట గ్రామంలో గ్రామ సమైక్య మహిళా సంఘం సమావేశంలో %ణ=ణూ ాూణ% డైజీ హజరుకావడం జరిగింది ఈ మహిళ గ్రామ సంఘం లో పాలకవర్గ సభ్యులు అజెండా ప్రకారం అన్ని విషయాలు చర్చించటం జరుగుతుందా లేదా అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ పరిశీలన చేయడం జరిగింది అలాగే ఈ సమావేశంలో %జూఎ% సూర్యఘర్ పథకం ప్రతి సభ్యురాలు ఉపయోగించుకొని సబ్సిడీలు పొంది ఇంటి పై సోలార్ కరెంట్ ఉత్పత్తి చేసుకొని కరెంట్ బిల్లులు తగ్గించుకొని అభివృద్ధి చెందాలని తెలియజేయటం జరిగింది సర్. ఈ సమావేశంనకు ముఖ్యంగా %ణ=ణూ% నుండి జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఫైనాన్స్ శ్రీనివాస్ మరియు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ బ్యాంక్ లింకేజ్ కుమారస్వామి హజరుకావడం జరిగింది మండల %ూజూఎ% బాలరాజు గారు,%జజ% రామకృష్ణ విలేజ్ అసిస్టెంట్ శ్రావణి గ్రామ సంఘం పాలకవర్గ సభ్యులు %జుజ% సభ్యులు హజరుకావడం జరిగింది సమావేశంలో పుస్తక నిర్వహణ ఆన్లైన్,చెల్లింపులు రికవరీ, బుక్స్ వెరిఫికేషన్ ఆర్థిక లావాదేవీలు పరిశీలించి కొన్ని సూచనలు చెయ్యటం జరిగింది

# కన్నులపండువగా దేముని గుమ్మం వెంకన్న కళ్యాణం.

## -పట్టు వస్త్రాలను సమర్పించిన జనసేన పార్టీ అనకాపల్లి ఇన్చార్జ్ రాంకీ.



అనకాపల్లి, మార్చి 11, మేజర్ న్యూస్:

పట్టణంలోని దేముని గుమ్మం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో స్వామివారి వార్షిక కళ్యాణం మహోత్సవం భక్తులకు కన్నులపండువగా నిర్వహించారు. సోమవారం రాత్రి 1:00 వరకు అత్యంత వైభవంగా నిర్వహించిన కళ్యాణాన్ని భక్తులు పారవశ్యంతో వీక్షించి తలంబ్రాలు శిరస్సును ధరించి పరవశించిపోయారు. ఈ కళ్యాణ మహోత్సవానికి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ తరపున బీమరశెట్టి రాంకీ స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. దేవాలయానికి విచ్చేసిన ఆయనకి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి బేడా మండపం ప్రదక్షణ గావించి స్వామివారికి వారి చేతుల మీదుగా పట్టు వస్త్రాలు సమర్పించారు. దేవాలయం ప్రధాన అర్చకులు పులకండం విజయబాబు, గిరిబాబు, పులకండం ప్రసాదు, పులకండం రాజేష్ ఆధ్వర్యంలో పాంచరాత్ర ఆగమశాస్త్రననుసరించి, కళ్యాణ మహోత్సవం వివరాలను భక్తులకు తెలియజేస్తూ లోక కళ్యాణం కోసం జరుగుతున్న ఈ కళ్యాణం భక్తులకు ప్రజలకు విశేశ ప్రతిఫలాన్ని అందుతుందని తెలియజేసారు ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, కార్యనిర్వహణాదికారి టి రాజ సులోచన కళ్యాణ, కర్తలు పిల్లా వారి కుటుంబ సభ్యులు, కరణం వారి కుటుంబ సభ్యులు, ధర్మకర్తలు గోలి మురళి, వేదుల సూర్యప్రభ, సిహెచ్ నర్సింగరావు, కొణతాల అరుణ, కొణతాల వాసు, సోమాదుల తులసి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# షిరిడి సాయి శాంతి ధామం లో హెూమాలు , నక్షత్ర కలశారాధన



గాజువాక ,మార్చి 11,మేజర్ న్యూస్

సమతా నగర్ షిరిడి సాయి శాంతి ధామం లో ఏకాదశ వారోత్సవాల్లో భాగంగా హెూమాలు నక్షత్ర కలశారాధన నిర్వహించారు. ఏకాదశి వారోత్సవాల్లో మూడో రోజు అయిన మంగళవారం నాడు ఆలయ అర్చకులు శ్రీనివాస రావు , శాంతారావుల చే బాబా వారికి ఉదయం 5 గంటలకు కాకడ హారతి , షిరిడి సాయిబాబా కు విశేషా అలంకరణ, విశిష్ట పూజలు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఉదయం 8 గంటల నుంచి గణపతి పూజ, పుణ్యాహచనం, ఋత్విక్ వరుణ, గ్రహ, వాస్తు, యోగినీ సహిత ప్రత్యంగిర, భైరవ ,వారాహి, శరభ క్షేత్రపాలక, సర్వతో భద్ర మండప ఆవాహనలు, అర్చనలు గణపతి ప్రత్యంగిర దుర్గ, వారాహి సహిత లక్ష్మీ కుబేర హెూమాలు చేశారు. సాయంత్రం 4 గంటల నుంచి నక్షత్ర కలశారాధన లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని షిరిడి సాయిబాబా కు పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కొల్లి సత్యంబాబు, ఉపాధ్యక్షులు బి. రవి శేఖర్, కోశాధికారులు పి .సత్యనారాయణ, బి .రామకృష్ణ, మాజీ అధ్యక్షులు బి. లోకేందర్ రెడ్డి, నక్కా లక్ష్మణరావు, బండి శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు , అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో అన్ని వ్యవస్థలు సర్వనాశనం.

**-మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుకు చింతచచ్చినా పుల్ల చావలేదు.-టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరికట్ల విఠల్ రావు ఫైర్.**



పలాస,మార్చి 11,మేజర్ న్యూస్.

గడచిన వైసిపి పాలనలో అన్ని వ్యవస్థలు సర్వనాశనం అయ్యాయని,అలాగే గత ఎన్నికల్లో చేసిన మోసాలు,చెప్పిన అబద్ధాలను ప్రజలు తెలుసుకుని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ను ప్రజలు వ క్క న పె ట్టే శా ర ని , ఆ య ు న వ్యవహారశ్కెలి చింత చచ్చినా పుల్ల చావలేదన్నట్టుగా ఉందని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరికట్ల విఠల్‌రావు ధ్వజమెత్తారు.పలాసలోని టీడీపీ కార్యాలయం నుంచి మంగళవారం ఆయన ఓ వీడియో ద్వారా ప్రకటన విడుదల చేశారు. వ్యవస్థలను వైసీపీ ప్రభుత్వం నాశనం చేయడంతో ఆ దుష్ప్రభావం ప్రజలపై పడిరదన్నారు.అందుకే రికార్డుస్థాయిలో ఈ ప్రాంత ప్రజలు ఓడిరచారన్నారు.ఓటమి నుంచి పాఠాలు నేర్చుకోలేదు సరికదా,ఇంకా ఆ పాతపద్ధతిలోనే లేనివి ఉన్నట్లు ప్రచారం చేస్తూ టీడీపీ నాయకులపై బురద చల్లుకోవడం ఇంకా మానుకోలేదని నిట్టూర్చారు.మీ కుటిల ప్రయత్నాన్ని ప్రజలు గమనిస్తున్నారని,మరింత పలుచన కావద్దని హితవు పలికారు.నిరుద్యోగుల కోసం మీ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు కార్యక్రమాలు చేసుకొని ఉనికిని చాటుకోవాలని హితవు పలికారు.ఇష్టానుసారంగా నోటికి పనిచెబితే మాత్రం ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గతంలో జీడిపప్పుపై అల్లుడు ట్యాక్స్ అని వదంతులు సృష్టించారు..ఇప్పుడు లిక్కర్‌పై అల్లుడు ట్యాక్స్ అంటూ మళ్లీ నీచవ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు.అప్పలరాజు అవినీతి బాగోతాలన్నీ ప్రజలకు తెలుసన్నారు.మత్స్యకారులను ఉద్ధరిస్తానని గతంలో ఆ శాఖ మంత్రిగా ఉండి టీ జెట్టీ కమ్ ఫిష్‌ల్యాండ్ సెంటర్‌ను మంచినీళ్లపేట దగ్గర రూ. 11.95 కోట్లతో మంజూరు చేసిన పనుల్లో కనీసస్థాయిలో పురోగతి సాధించారా,ఆ జెట్టీ ఏమయ్యింది? ఆ నిధులేమయ్యాయని ప్రశ్నించారు.ఆ నిధులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి? అందులో జరిగిన అవినీతి ఎంతనేది వెలికితీస్తే విస్తుపోయే నిజాలు బయటకొచ్చి అప్పలరాజు అసలురంగు బయటపడుతుందన్నారు.ఈ జెట్టీ పనుల్లో కేవలం రూ. 2.26 కోట్లు ఖర్చు చేశారని మిగిలిన సొమ్ము ఏమయ్యిందని ప్రశ్నించారు. అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదనడానికి ఇది ఓ ఉదాహరణని పేర్కొన్నారు.దండుకోవడంలో అప్పలరాజు సిద్ధహస్తుడని,పాల వెల్లువ కార్యక్రమంలో రూ. 2 వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు.ఈ రాష్ట్రంలోని డెయిరీఫారాలను నాశనం చేశారని,పాడి రైతులను తొక్కేశారని ధ్వజమెత్తారు. గుజరాత్ నుంచి అమూల్ కంపెనీ తీసుకొచ్చి కోటానుకోట్లు కొట్టేశారని ఆరోపించారు. అలాగే పలాస మండలంలోని ఎం.ఐ.జి.లే అవుట్‌లో భూములు ఇచ్చిన రైతుల దగ్గర్నుంచి తన అనుచరులతో పది శాతం కమీషన్ తీసుకోలేదా ఈ తంతులో రూ. 2.5 కోట్లు దోచేశారని దుయ్యబట్టారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని పలాస నియోజకవర్గంలో కంకర కొండలను, మెట్టలను మింగేయలేదా అని ప్రశ్నించారు. ఇందుకు ప్రస్తుతం మైనింగ్ శాఖ రూ. 3.65 కోట్ల జరిమానా వేసిందంటే అక్రమాలు ఏ స్థాయిలో జరిగాయో ఇట్టే అర్థమవుతోందన్నారు.కిడ్నీ ఆసుపత్రి నిర్మాణానికి అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ. 50 కోట్లు మంజూరు చేస్తే,అందుకు అదనంగా మరో రూ. 30 కోట్లను వైసీపీ ప్రభుత్వం మంజూరు చేసిందని,నాలుగేళ్లలో ఒక మంత్రిగా ఉండి అక్కడ ఒక్క డయాలసిస్ యూనిట్ మంజూరు చేయలేదని ఆక్షేపించారు.ఇది ఆయన చేతకానితనానికి ఓ ఉదాహరణగా పేర్కొన్నారు.అయితే ఆ కాంట్రాక్టర్ దగ్గర రూ. 5 కోట్లు గుంజి ప్రజాసదన్ నిర్మించుకున్నారని విమర్శించారు.పలాస కాశీబుగ్గలో షాపుల ఓపెనింగులను గౌరవంగా,ఉచితంగా ప్రారంభోత్సవాలు చేశారా..? భార్య టాక్స్ పేరిట వసూళ్లకు పాల్పడ్డారని సంచలన ఆరోపణలు చేశారు.ఇంకా బుద్ధి తెచ్చుకోకుండా ఇతరులపై బురద చల్లి లాభం పొందాలనుకుంటే అది అవివేకమవుతుందన్నారు.చేసిన పాపాలు వెంటాడుతున్నాయని,తగిన మూల్యం అతి తొందరలోనే చెల్లించుకోక తప్పదని విఠల్ రావు హెచ్చరించారు.

## పార్లమెంటులో అరకు కాఫీ ఘుమఘుమలు

**- లోక్సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాసిన రామన్న.**



న్యూఢిల్లీ, మార్చి 11మేజర్ న్యూస్ :

ఆంధ్రప్రదేశ్ లోని గిరిజన ప్రాంతాలలో పండించే అరకు వ్యాలీ కాఫీ ప్రత్యేకతను పార్లమెంటులో ప్రదర్శించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ మేరకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకి లేఖ రాశారు. ఆ లేఖను ఆయన స్వయంగా మంగళవారం అందజేశారు. సేంద్రీయ సాగైన అరకు కాఫీ గొప్ప రుచికి ప్రసిద్ధి చెందింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా 'మన్ కీ బాత్' లో ఈ కాఫీ ప్రత్యేకతను ప్రశంసించారు.పార్లమెంటులో ఈ కాఫీ ప్రత్యేకతను తెలిపే ప్రమోషనల్ ఈవెంట్ నిర్వహించడం, ఈ కాఫీని శాశ్వతంగా అందుబాటులో ఉంచేందుకు పార్లమెంటు ప్రాంగణంలో స్టాల్ ఏర్పాటు చేయడం వంటి ప్రతిపాదనలను రామ్మోహన్ నాయుడు ఈ సందర్భంగా ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పార్లమెంట్ సభ్యులకు, ప్రముఖులకు అరకు కాఫీ రుచిని పరిచయం చేయడంతో పాటు గిరిజన రైతులకి దీర్ఘకాలిక మార్కెట్ అవకాశాలను సృష్టించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి అనుమతి, సహకారం అందించవలసిందిగా ఓం బిర్లాను రామ్మోహన్ నాయుడు కోరారు.

## దివ్యాంగ బాలబాలికలకు ఎన్.టి.పీ.సి. పరవాడ ఉపకారణాల వితరణ

అనకాపల్లి ప్రతినిధి, మార్చి 11, మేజర్ న్యూస్‌బీ

నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్ టి పి సి) పరవాడ వారు దివ్యాంగ బాలబాలికలకు 12.99 లక్షల విలువ గల ఉపకారణాలు అందజేయడం హర్షించదగ్గ విషయమని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అన్నారు. మంగళవారం పరవాడ-ఎన్.టి.పి.సి.కి చెందిన సంయుక్త ఫంక్షన్ హాల్ లో నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ పరవాడ మరియు సమగ్ర శిక్ష అభియాన్ సంయుక్తంగా నిర్వహించిన ఉపకరణాల వితరణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగ బాలబాలికల మానసిక, విద్యాభివృద్ధికి తల్లిదండ్రుల, రిసోర్స్ ఉపాధ్యాయుల సహాయ, సహకారాలు ఎంతో ముఖ్యమన్నారు. యిప్పుడు అందిస్తున్న ఉపకరణాలు వారి అభివృద్ధికి తోడ్పడతాయని తల్లిదండ్రులు, రిసోర్స్ ఉపాధ్యాయులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమగ్ర శిక్ష అభియాన్ దివ్యాంగ బాలబాలికలకు ఇటువంటి మంచి కార్యక్రమాలు అమలు చేయడంపై ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు.జిల్లా సమగ్ర శిక్ష, అదనపు పథక సంచాలకులు డాక్టర్ జయప్రకాశ్ మాట్లాడుతూ గతంలోఎన్.టి.పి. సి -పరవాడ, ఉమ్మడి విశాఖ జిల్లాలో 43 భవిత కేంద్రాలకు 12 లక్షల విలువ గల ఉపకారణాలు అందజేశారని, ప్రస్తుతం 12.99 లక్షలతో అనకాపల్లి జిల్లాలో 24 భవిత కేంద్రాలకు ఆరు సహిత విద్యా రిసోర్స్ రూములకు ఉపకరణాలు అందజేయడం జరిగిందని తెలియజేశారు. ఎన్టిపిసి పరవాడ కార్యనిర్వాహక సంచాలకులు సమీర్ శర్మ మాట్లాడుతూ కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ టసి ఎస్ ఆర్ ) కార్యక్రమంలో భాగంగా విద్య, వైద్య, బాలికా సాధికారత, ఉపకార వేతనాలు వంటి సామాజిక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు అమలు చేస్తామని ఆయన తెలియజేశారు. అనంతరం మండలాల వారీగా భవిత కేంద్రాలకు మరియు దివ్యాంగ బాలబాలికలకు ఉపకరణాలను కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి హెచ్ ఓ డి సమీర్ శర్మ జిల్లా సహిత విద్య సమన్వయ అధికారిని బి. శకుంతల, వివిధ మండలాల రిసోర్స్ ఉపాధ్యాయులు , ప్రత్యేక ఉపాధ్యాయులు దివ్యాంగ బాలబాలికలు, తల్లిదండ్రులు ఎన్.టి.పి సి. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలోనే అన్ని రంగాలు అభివృద్ధి.

**-మాజీ మంత్రి గౌతు శ్యామ సుందర శివాజీ.**



పలాస,మార్చి 11,మేజర్ న్యూస్.

కూటమి ప్రభుత్వంలోనే అన్ని రంగాలు అభివృద్ధి పథం లో దూసుకుపోతుందని మాజీ మంత్రి గౌతు శ్యామ సుందర శివాజీ అన్నారు.పలాస నియోజక వర్గం మందస మండలం హరిపురం గ్రామం లో మంగళవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.అనంతరం మందస రైల్వే స్టేషన్ లో రైల్వే స్టేషన్ కు సమీపంలో లో గల కొత్త కమలాపురం గ్రామస్తులు చాలా సంవత్సరాల నుండి రైల్వే స్టేషన్ లో ట్రైన్లు ఆగిన సమయంలో ఇటు,అటు రాకపోకలకు ట్రైన్లు కింద నుండి విద్యార్థులు ప్రజలు వెళ్లి అవస్థలకు గురయ్యేవారని ఆ గ్రామ ప్రజలు పలాస శాసనసభ్యులు గౌతు శిరీష దృష్టికి తీసుకురావడంతో కేంద్ర మంత్రి వర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు సహకారంతో రైల్వే మంత్రి కి ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలియజేసి ఆ గ్రామానికి ఫుట్ ఓవర్ బ్రిడ్జిని మంజూరు చేయించడం జరిగింది.ఆ బ్రిడ్జి పనులు చక చకా జరుగుతున్నాయి.ఆ పనులను మాజీమంత్రి గౌతు శివాజీ మంగళవారం పరిశీలించారు.అలాగే అదే గ్రామంలో ఉన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చెమల్ల శంకర్రావు,పులారి యాదవ రావు,ఆంధ్రజ్యోతి సీనియర్ పాత్రికేయులు బొంగి సూర్యనారాయణ ఆరోగ్య పరిస్థితి బాగోలేదని తెలిసి వారిని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. బేతాళపురం,అంబుగాం గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కార్యకర్తల కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల టిడిపి అధ్యక్షులు భావన దుర్యోధన,దాసరి తాతారావు,బమ్మిడి కర్రయ్య,లబ్బ రుద్రయ్య,ముంజేటి చంద్రశేఖర్,బైరిశెట్టి గున్నయ్య,కొత్ర ఆనందరావు,మామిడి తాతారావు,సీపాన మోహనరావు,గున్న రామారావు,పాలిన తాతారావు,సూరాడ వాసు,జుత్తు అప్పలస్వామి,దున్న తిరుపతి, చౌదరి మురళీకృష్ణ,మండల లచ్చయ్య,బత్తిన తారక్,కొర్నాన.మురళి,రెళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్లో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు కోసం స్పీకర్ కు వినతిపత్రం అందించిన ఎంపీలు ఎంపీలు



అనకాపల్లి ప్రతినిధి మార్చి 11 మేజర్ న్యూస్

దేశ రాజధానిలో పార్లమెంటు భవనంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సంస్కృతి ఉట్టిపడే విధంగా అరకు కాఫీ స్టాల్ ను ఏర్పాటు చేయాలని రాష్ట్రానికి చెందిన తెలుగుదేశం పార్టీ ఎంపీలు లోక్సభ స్పీకర్ కు వినతి పత్రం అందించారు. ఆంధ్రప్రదేశ్ యొక్క గొప్ప గిరిజన వారసత్వం మరియు సేంద్రీయ వ్యవసాయం కు చిహ్నంగా మన అరకు కాఫీ. అరకు కాఫీని ప్రోత్సహించడానికి మంగళవారం లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ని , కేంద్ర విమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు గ మరియు సీఎం రమేష్ లు కలిశారు ఈ సందర్భంగా అరకు కాఫీ విశిష్టతనుపార్లమెంటులో అరకు కాఫీ ప్రచారం కోసం ప్రత్యేకమైన కార్యక్రమాన్ని మరియు అరాకు కాఫీ కోసం శాశ్వతం గా ఒక స్టాల్ ఏర్పాటు చేయమని కోరారు . తోటి పార్లమెంట్ సభ్యులు మరియు ప్రముఖులను ఈ కాఫీ యొక్క ప్రత్యేకమైన రుచులకు దగ్గరగా తీసుకురావాలని మా ప్రయత్నం అని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ స్థానిక విలేకరులకు తెలిపారు. స్పీకర్ శ్రీ ఓం బిర్లా సానుకూలంగా స్పందించి, ప్రత్యేక చొరవతో ప్రస్తుతం జరుగుతున్న సమావేశాల లోనే ప్రారంభించేలా కృషి చేస్తాము అని హామీ ఇచ్చారని తెలిపారు.ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, మేము గిరిజనుల అభివృద్ధికి మరియు అరకు కాఫీని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చారిని లక్ష్యంగా పెట్టుకున్నాము అని స్పష్టం చేశారు.

## దేశపాత్రుని వాని పాలెం లో హై మాక్స్ లైట్లు ప్రారంభం




పరవాడ మార్చి 11 మేజర్ న్యూస్

పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సహాయ సహకారాలతో జీవీఎంసీ 79 వార్డును అభివృద్ధి చేస్తున్నామని కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు అన్నారు మంగళవారం ఎమ్మెల్యే పంచకర్ల చొరవతో దేశపాత్రుని వానిపాలెం దాని శివారు గ్రామాలలో ప్రత్యేకంగా రింగులతో కూడిన హై మాక్స్ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయగా వాటిని గ్రామ పెద్దలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ మాట్లాడుతూ తమ వార్డులో భవిష్యత్తులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నామని ప్రజా అవసరాలరీత్యా సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయి నగర్ కాలనీలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఒక రింగు లైటు, శ్రీ సాయి నగర్ వెళ్లే మెయిన్ రోడ్ లో ఒక రింగు లైటు, దేశపాత్రుని పాలెం రామాలయం వద్ద ఒక రింగు లైటు, అలాగే జాజులవానిపాలెం కళ్యాణమండపం వద్ద ఒకటి, జాజులవానిపాలెం బోనంగి జంక్షన్ వద్ద ఒక రింగ్ లేటు మొత్తం ఐదు రింగ్ లైట్లను లను, ప్రారంభోత్సవం చేయడం చాలా ఆనందంగా ఉందని, అలాగే త్వరలో కొత్త వీధిలైట్లు కూడా ఏర్పాటు చేస్తానని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వార్డు అధ్యక్షులు మచ్చ శివ, నాయకులు కరణం అప్పారావు, జాజుల చి న్నారావు, పూడి బాబురావు, మోహన్ రావు, తదితర గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

## డబ్బీరు గాయత్రికి 'మహిళా రత్న' పురస్కారం



విశాఖపట్నం, మార్చి 11, మేజర్ న్యూస్

ఏవీఎన్ కళాశాల తెలుగు అధ్యాపకురాలు, సాహిత్య కృషీవలురు డబ్బీరు గాయత్రికి 'మహిళా రత్న' అవార్డు లభించింది. మహిళా దినోత్సవం సందర్భంగా విశాఖలోని అల్లూరి భవన్‌లో ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నటసింహ నందమూరి బాలకృష్ణ నిర్విరామ సంగీత విభావరి కార్యక్రమంలో భాగంగా గాయత్రికి ఈ అవార్డును పోలీస్ కమిషనర్ శంకబ్రత బగ్చీ ఈ అవార్డును అందజేశారు. ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ కంచర్ల అచ్యుత రావు ఈ సందర్భంగా గాయత్రి సేవల్ని అభినందిస్తూ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏవీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. సింహాద్రి నాయుడు, అధ్యాపకులు గాయత్రికి అభినందనలు తెలియజేశారు. అదే విధంగా శిష్టకరణ యువత అధ్యక్షులు మానాపురం సురేష్ కుమార్‌తో పాటు స్టేట్ సోషల్ మీడియా చైర్మన్ సన్ మూర్తి తదితరులు గాయత్రికి ప్రత్యేకంగా అభినందించారు.

## సమ్మర్ క్రాస్ ప్రోగ్రాం ప్రారంభించిన ఎంపీపీ




పాచిపెంట, మార్చి 11, మేజర్ న్యూస్:

మండల కేంద్రమైన స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం సమ్మర్ క్యాష్ ప్రోగ్రాం ను ఎంపీడీవో బి వి జె పాత్రో ఆధ్వర్యంలో ఎంపీపీ బి ప్రమీల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బి ప్రమీల మాట్లాడుతూ మండలంలో వేసవిలో త్రాగునీరు ఎద్దడి రాకుండా ఉండేందుకు ఈ సమ్మర్ క్రాస్ ప్రోగ్రామును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రోగ్రాం 45 రోజులు నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, ఆర్ డబ్ల్యూ ఎస్ డి ఈ ఈ, ఏ ఈ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## 'నీకూ పిల్లలున్నారు..నాకూ ఫ్యామిలీ ఉందిగా'

**-మేఘాలయా హెూటల్‌లో ఎన్నారై మహిళ మృతి ఆఖరి మాటలు**

విశాఖపట్నం, మార్చి 10, మేజర్ న్యూస్ :



ఇద్దరు వేర్వేరు వ్యక్తుల మధ్య ఉన్న సాన్నిహిత్య సంబంధమే ఓ మహిళ జీవితం ఆత్మహత్యకు కారణమైంది. హెూటల్ మేఘాలయలో ఈ నెల 6న చోటు చేసుకున్న అమెరికాకు చెందిన ఎన్నారై మహిళ కె. రోజా (48) ఆత్మహత్య కేసులో నిందితుడ్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు తెలుసుకున్న వ్యాఖ్యలివేనని తెలిసింది. 'నీకూ పిల్లలున్నారు..నాకూ ఫ్యామిలీ ఉంది'గా అంటూ సదరు మహిళ ఎన్నారై వైద్యుడు డాక్టర్ పిల్లా శ్రీధర్‌తో చెప్పిన ఆఖరి మాటలుగా పోలీసులు గుర్తించినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. శ్రీధర్‌కు, రోజాకు ఎప్పటి నుంచో పరిచయం ఉందని, ఆ పరిచయంతోనే ఇద్దరూ వేర్వేరుగా అమెరికా నుంచి వచ్చి మేఘాలయా హెూటల్‌లో కలుసుకున్నారని పోలీసులు చెబుతున్నారు. అయితే గదిలో ఏకాంతంగా ఉన్నప్పుడు వారిద్దరి మధ్య చిన్నపాటి వాగ్వివాదం జరిగిందని, అందుకు క్షణికావేశంలో రోజా బాత్‌రూంకు వెళ్లి ఆత్మహత్యకు పాల్పడిరదని, అందుకే శ్రీధర్‌ను అరెస్టు చేశామని పోలీసులు చెబుతున్నారు. అయితే కుటుంబ సంబంధిత సున్నిత అంశం కావడంతో బాధిత కుటుంబ సభ్యుల విజ్ఞప్తి మేరకు పూర్తి వివరాల్ని వెల్లడిరచలేకపోతున్నామని పోలీసులు చెబుతున్నప్పటికీ పలు అనుమానాల్ని మాత్రం నివృత్తి చేయలేకపోతున్నారు. ఆర్థిక లావాదేవీలేవీ ఈ ఆత్మహత్యకు కారణం కాదని, డాక్టర్ పి.శ్రీధర్‌ను అదుపులోకి తీసుకున్న సమయంలో ఆయన చెప్పిన మాటలివేనని తేలింది. 'నీకెలా కనిపిస్తున్నానంటూ రోజా శ్రీధర్‌తో ప్రశ్నించినట్టు కూడా తెలుస్తోంది. దీంతో వారిద్దరి మధ్య జరిగిన వాగ్వివాదమే ఆమె ఆత్మహత్యకు దారి తీసి ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉంటే రోజా ఒంటిపై ఉన్న బంగారంతో పాటు ఆమె హ్యాండ్ బ్యాగులో ఉన్న రూ.9వేల నగదును కూడా ఆమె మేనల్లుడికి అందజేశారని తెలిసింది. ఇప్పటికే రోజా కుటుంబ సభ్యులిచ్చిన వివరాల మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారని, ఏ సమయంలోన్కెనా మరోమారు డాక్టర్ శ్రీధర్‌ను కోర్టు అనుమతితో కస్టడీలోకి తీసుకునే అవకాశం ఉందని పోలీసులు చెబుతున్నారు. రోజా ఆత్మహత్యకు గల పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందనే చెబుతున్నారు. ఆమె పోస్టుమార్టం నివేదిక వస్తే మరిన్ని వివరాలు తెలిసే అవకాశముందంటున్నారు.

## హత్యకేసులో నిందితుడికి జీవితఖ్కెదు, జరిమానా

**-విధిస్తూ తీర్పునిచ్చిన విశాఖ రెండో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి సీకే గాయత్రి దేవి-కేసును వాదించిన జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కాంద్రేగుల జగదీశ్వరరావు**

విశాఖపట్నం, మార్చి 11, మేజర్ న్యూస్ :



ఓ వ్యక్తిని హత్య చేసిన కేసులో నిందితుడు కొండవీటి శివకు యావజ్జీవ కారాగార శిక్షతో పాటు బాధిత కుటుంబానికి రూ.3లక్షల నష్ట పరిహారం అందజేయాలని విశాఖలోని రెండో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి సీకే గాయత్రి దేవి మంగళవారం తీర్పునిచ్చారు. జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కాంద్రేగుల జగదీశ్వరరావు తెలియజేసిన వివరాలిలా ఉన్నాయి. కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని బర్మాక్యాంపు ఇందిరానగర్ ప్రాంతానికి చెందిన పైడి రమేష్ ఆటోడ్రైవర్‌గా ఉంటున్నాడు. ఆయనకు పీఆర్ గార్డెన్స్‌కు చెందిన కొండవీటి శివతో పరిచయం ఏర్పడిరది. ఈ నేపథ్యంలో ఆగస్టు 11, 2021న రాత్రి వేళ ఊర్వశీ కూడలి రావిచెట్టు వద్ద ఇద్దరూ మద్యం మత్తులో వాదులాడుకున్నారు. రమేష్‌ను చేత్తో ఇష్టానుసారంగా కొట్టి అనంతరం పక్కనే ఉన్న చెక్క తీసుకుని తలపైనా, వీపు పైనా బాదేసి అక్కడి నుంచి కొండవీటి శివ పారిపోయాడు. తనకు జరిగిన విషయాన్ని రమేష్ తన భార్య భారతికి ఫోన్ చేసి చెప్పగా, భారతి అక్కడకు చేరుకుని ఆటోలో ఆయన్ను ఇంటికి తీసుకు వెళ్లింది. మరుచటి రోజు రమేష్‌కు ఫిట్స్ రావడంతో కేజీహెచ్‌కు తరలించారు. స్కానింగ్ చేయగా బ్రెయిన్‌లో రక్తం గడ్డ కట్టినట్టు ఉందని వైద్యులు తెలిపారు. ఎమ్మెల్సీ సమాచారంతో పాటు భారతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కంచరపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో చికిత్స పొందుతూ అదే నెల 13న రమేష్ మృతి చెందాడు. పోలీసులు ఈ కేసును అప్పటి ఐపీసీ సెక్షన్ 302 ప్రకారం ఆల్టర్ చేసి, నిందితుడు కొండవీటి శివను అరెస్టు చేశారు. కేసు దర్యాప్తు అనంతరం పోలీసులు సరైన సాక్ష్యాధారాల్ని కోర్టుకు సమర్పించారు. పోలీసుల తరఫున కాంద్రేగుల జగదీశ్వరరావు వాదనలు వినిపించారు. కేసు రుజువు కావడంతో న్యాయమూర్తి పై విధంగా తీర్పునిచ్చారు. ఇదిలా ఉంటే నిందితుడికి గతంలోనూ పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో 21కేసులున్నాయని, నిందితుడికి శిక్ష పడడంతో కృషి చేసిన పీపీ జగదీశ్వరరావుతో పాటు దర్యాప్తు అధికారి అప్పటి సీఐ ఎస్. విజయ్‌కుమార్, కోర్టు ల్కెజనింగ్ డబ్ల్యూహెచ్‌సీ ఎస్‌వీఎస్ భవానీలకు నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బగ్చీ అభినందించారు.

## విశాఖలో నలుగురు సీఐలకు స్థానచలనం

**-భీమిలి సీఐగా తిరుమలరావు, త్రీటౌన్ ఇన్స్‌పెక్టర్‌గా పైడయ్య -త్రీటౌన్ సీఐ రమణయ్య బదిలీపై చర్చ**

విశాఖపట్నం, మార్చి 11, మేజర్ న్యూస్

విశాఖ సిటీ పోలీస్ శాఖలో నలుగురు సీఐలకు స్థానచలనం కలిగింది. ఈ మేరకు నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బగ్చీ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. భీమిలి సీఐగా పని చేస్తున్న బొడ్డేపల్లి సుధాకర్ (2009బ్యాచ్)ను విశాఖ రేంజికి సరెండర్ చేశారు. ఆయన స్థానంలో ప్రస్తుతం టూటౌన్ సీఐగా పని చేస్తున్న బి.తిరుమలరావు (1998 బ్యాచ్)ను వేశారు. అదే విధంగా త్రీటౌన్ సీఐ రమణయ్య (2004 బ్యాచ్)ను ఆ స్టేషన్ నుంచి తప్పించారు. ఇటీవల మేఘాలయ హెూటల్‌లో చోటు చేసుకున్న ఎన్నాటట మహిళ ఆత్మహత్య కేసులో ఆయన నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలున్నాయి. అయితే రమణయ్య ఇది వరకే అనారోగ్యం కారణంగా విజిలెన్స్ విభాగానికి దరఖాస్తు చేసుకోగా, అక్కడి నుంచి పిలుపొచ్చిందని, అందుకే వెళ్లిపోయి ఉండొచ్చని కూడా చెబుతున్నారు. త్రీటౌన్ సీఐగా ప్రస్తుతం స్పెషల్ బ్రాంచీ (ఎస్బీ)లో పని చేస్తున్న పి.పైడయ్య (2002బ్యాచ్)ను నియమించారు. ప్రస్తుతానికి టూటౌన్, ఎస్బీకి ఇంకా ఎవర్నీ నియమించలేదు. ఇదిలా ఉంటే విజిలెన్స్ ఇన్స్‌పెక్టర్‌గా పని చేసి ఇటీవలే సిటీ వీఆర్‌కు వచ్చిన తిరుపతిరావును టూటౌన్‌కు వేస్తారనే ప్రచారం జరుగుతోంది.

# దేశంలో తొలి మొబైల్ టెలి-సర్జికల్ యూనిట్ మంత్ర ఎంను ఆవిష్కరించిన ఎస్ఎస్ ఇన్నోవేషన్స్

<u>విశాఖపట్నం, మార్చి 11, మేజర్ న్యూస్</u>

దేశంలో మొట్టమొదటి, ఏకైక దేశీయ సర్జికల్ రోబోటిక్ సిస్టమ్ – ఎస్ఎస్ఐ మంత్ర తయారీదారు ఎస్ఎస్ ఇన్నోవేషన్స్, గుర్గావ్‌లోని లీలాలో రెండో గ్లోబల్ ఎస్ఎస్ఐ మల్టీ–స్పెషాలిటీ రోబోటిక్ సర్జరీ కాన్ఫరెన్స్ (ఎస్ఎంఆర్ఎస్సీ) 2025 ను నిర్వహించింది. రోబోటిక్ శస్త్రచికిత్సల పరివర్తన సామర్థ్యాన్ని అన్వేషించడానికి ఒకే వేదికపై సమావేశమైన 1200 మందికిపైగా ప్రపంచ ప్రఖ్యాత వైద్య నిపుణులు రెండు రోజుల కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎస్ఎంఆర్ఎస్సీ 2025 లో అద్భుతమైన ప్రకటన, ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఎస్ఎస్ఐ మంత్ర టెలి–సింక్ మొబైల్ యూనిట్ – "ఎస్ఎస్ఐ మంత్ర ఎం" ను ఆవిష్కరించారు. ఇది భారతదేశంలో రోబోటిక్ శస్త్రచికిత్స, టెలిమెడిసిన్ రంగాలను మార్చడానికి మొట్టమొదటి ఆవిష్కరణ.

# ఐక్యూ నుంచి నియో 10ఆర్ ఆవిష్కరణ

<u>విశాఖపట్నం, మార్చి 11, మేజర్ న్యూస్</u>

ఐక్యూ అధిక–పనితీరు గల స్మార్ట్‌ఫోన్ బ్రాండ్, ఈ రోజు తన తాజా పవర్‌హౌస్ ఐక్యూ నియో 10ఆర్ లాంచ్‌ను ప్రకటించింది. కొత్త బెంచ్‌మార్క్‌లను సెట్ చేస్తూ, ఐక్యూ నియో 10ఆర్ కళాశాల విద్యార్థులు, టెక్ ఔత్సాహికులు యువ గేమర్‌ల కోసం రూపొందించబడింది. స్మార్ట్‌ఫోన్ సరికొత్త స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్ 3 మొబైల్ ప్లాట్‌ఫారమ్, అల్ట్రా–స్మూత్ స్టేబుల్ 90 ఎఫ్‌పిఎస్, గేమింగ్ కోసం 144హెచ్జెడ్ రిఫ్రెష్ రేట్, సెగ్మెంట్ సన్నని 6400ఎంఏహెచ్ బ్యాటరీతో సహా అత్యాధునిక ఫీచర్లను కలిగి ఉంది.

# ఫ్యాషన్ వస్త్రాల ప్రదర్శన

<u>విశాఖపట్నం, మార్చి 11, మేజర్ న్యూస్</u>

ఇండియన్ ఫ్యాషన్ ఎగ్జిబిషన్ మార్చి 11 వ తేదీ నుండి 12 వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు రెండు రోజులు పాటు స్థానిక నోవా టెల్ హోటల్ నందు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.దేశం నలుమూలల నుండి వచ్చిన అనేక మంది డిజైనర్స్ ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నారని సరికొత్త డిజైనర్ వేర్ వస్త్రాలను, అద్భుతమైన పనితనం కలిగిన ఆభరణాలు,అనేక రకాల ఉపకరణాలు అన్ని ఒకేచోట లభించే లక్ష్యంతో సూత్రా వారు ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసారన్నారు.



భారతదేశం అంతటా గొప్ప ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్న సూత్రా ప్రఖ్యాత డిజైనర్లు, లగ్జరీ బ్రాండ్లు, స్పెషల్ కలెక్షన్స్ అన్నింటిని ఒకేచోట ఏర్పాటు చేసినదని వధువుకు కావలసిన బ్రైడల్ వేర్, రెడీ టు వేర్ వస్త్రాలు, ఆభరణాలు ఈ ప్రదర్శనలో చూడవచ్చన్నారు. డిజైనర్ ఎత్నిక్ వేర్‌ల కోసం లేదా బ్రైడల్ కలెక్షన్‌ల కోసం షాపింగ్ చేయాలనుకుంటే సూత్రా సరియైన ప్రదేశమని నిర్వాహకులు చెపుతున్నారు.

# నీటి ఎద్దడి పై ముందస్తు చర్యలు చేపడుతున్న ఎంపీడీవో మోహన్ కుమార్



<u>సారవకోట, మార్చి 11, మేజర్ న్యూస్:</u>

సారవకోట మండలంలో బద్రి భూమికి పేట గ్రామాలలో ఉన్న నీటి నిల్వ ట్యాంకులను ఎంపీడీవో పీవీఎం మోహన్ కుమార్ నీటి అద్దరిపై ముందస్తు చర్యలు కోసం మంగళవారం పరిశీలించారు మండలంలో ఇదే మాదిరి పలు గ్రామాలలో ఉన్న ట్యాంకులు వద్దకు వెళ్లి పరిశీలించి తగు చర్యలు చేపరుటకు సంబంధిత అధికారులను ఆదేశాలు జారీ చేస్తున్నారు ఈ కార్యక్రమంలో సంబంధిత సిబ్బంది పాల్గొంటున్నారు.

# మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ

<u>మెలియాపుట్టి. మార్చి 11. మేజర్ న్యూస్ :</u>

మహిళా సాధికారత లక్ష్యముగా వెనుకబడిన తరగతుల మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణను శ్రీకాకుళంలో జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం లిమిటెడ్ నిర్వహి స్తోందని మెలియాపుట్టి ఎంపీడీవో పి.



నరసింహ ప్రసాద్ శుక్రవారం తెలిపారు.. 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను, గ్రామీణ పేదరిక నిర్మూలన పథకం కింద 18–50 సంవత్సరాల మధ్య వయస్సు గల వెనుకబడిన తరగతులు, కాపు (తెలగ, బలిజ, ఒంటరి), మరియు అగ్రవర్ణాలలోని పేద వర్గాలకు చెందిన మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. ఆసక్తి ఉన్న మహిళలు తమ పూర్తి వివరాలు తో సమీప గ్రామ వార్డు సచివాలయ అధికారులకు సంప్రదించాలన్నారు.

## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభను

# విజయవంతం చేయాలి

**ప్రతి జనసైనికుడి ఇంటి పై పార్టీ జెండా ఎగురవేయాలి - జనసేన నేత గురాన అయ్యలు**





<u>విజయనగరం, మార్చి 11, మేజర్ న్యూస్</u>

ఈ నెల 14 న పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని జనసేన నేత గురాన అయ్యలు పిలుపునిచ్చారు. మంగళవారం గురాన అయ్యలు కార్యాలయం లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ..జన సైనికులకు పార్టీ జెండాలు పంపిణీ చేశారు...ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి జనసైనికుడి ఇంటి పై పార్టీ జెండా ఎగురవేయాలని సూచించారు..తన కార్యాలయంలో పార్టీ జెండాలు అందుబాటులో వున్నాయని తెలియజేశారు...విజయనగరం నియోజకవర్గం నుండి 6 బస్సులు , 50 కార్లు ద్వారా జనసైనికులు, వీర మహిళలు ఆవిర్భావ సభకి బయలదేరుతున్నారని తెలియజేశారు. పార్టీ లో ఎలాంటి గ్రూప్ లు లేవన్నారు...విజయనగరంలో జరిగిన సన్నాహక సభకి సమాచారం లేకపోవడం,అదే రోజు కాకినాడలో లాజిస్టిక్స్ కమిటీ మీటింగ్ వుండటంతో...సన్నాహక సభకి తాను హాజరుకాలేకపోయానని వివరణ ఇచ్చేరు...తనకి ఎలాంటి గ్రూప్ తో సంబంధం లేదన్నారు...కేవలం తనది పవన్ కళ్యాణ్ గ్రూప్ మాత్రమేనన్నారు...అధినేత, పార్టీ పెద్దల సూచనల మేరకు పార్టీ ని బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని తెలియజేశారు.

# జుట్టు రాలేసమస్యకు పరిష్కారంగా ఆయుర్వేద హెయిర్ ఆయిల్

<u>విశాఖపట్నం, మార్చి 11, మేజర్ న్యూస్</u>

ఆయుర్వేదంలోని ప్రాచీన, శాస్త్రీయంగా సమర్థితమైన నూనె తయారీ ఒక ప్రక్రియని ఇది ప్రత్యేకంగాజుట్టు రాలడాన్ని తగ్గించడంలో, ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలోకీలక పాత్ర పోషిస్తుందని డాక్టర్ శిల్పా వోరా, చీఫ్ ఆర్ అండ్ డి ఆఫీసర్, మారికో, అన్నారు. ఈ ప్రక్రియలో ఉపయోగించే మూలికలు మూడు దోషాలను వాత, పిత్త,కఫ సమతుల్యం చేసేలా జాగ్రత్తగా ఎంపిక చేయబడతాయని. ఈ దోషాల్లో అసమతుల్యత వలన తరచుగాజుట్టు రాలటం, పలచబడటం, చిక్కులు ఏర్పడటం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారుమూడు నెలల పాటు వారానికి మూడుసార్లు పారాచూట్అడ్వాన్స్ ఆయుర్వేద కొబ్బరి జుట్టు నూనెను అప్లై చేయడం వల్ల జుట్టు రాలడాన్ని తగ్గించడానికి, కొత్త పెరుగుదలను ప్రేరేపించడానికి సహాయపడుతుందన్నారు. .సాంకేతికతతో రూపొందించిన పారాచూట్ అడ్వాన్స్ ఆయుర్వేద కొబ్బరి నూనెను భృంగరాజ్,ఆమ్లా, బ్రాహ్మి, వేప వంటి 25 ఆయుర్వేద మూలికల సమృద్ధమైన మిశ్రమాన్ని, కొబ్బరి ఆధారితజుట్టు నూనెతో కలిపి, తీవ్రమైన పోషణను అందించేలా రూపొందించబడిందని. ఈ శక్తివంతమైన పదార్థాలుజుట్టు మూలాలను బలపరిచి, రక్త ప్రసరణను మెరుగుపరిచి, విచ్ఛిన్నతను తగ్గించి, సహజంగాజుట్టు మందాన్ని పెంచడంలో సహాయపడతాయి అని అన్నారు.



# యువత పోరు పోస్టర్ ఆవిష్కరణ

<u>మెలియాపుట్టి. మార్చి 11. మేజర్ న్యూస్</u>

మెలియాపుట్టి మండల కేంద్రంలో మంగళవారం వైసీపీ నాయకులు యువత పోరు పోస్టర్ను ఎంపీపీ ప్రతినిధి బై పోతు ఉదయ్ కుమార్, మండల వైసీపీ కన్వీనర్ పోలాకి జయమ్ముని రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు వసతి దీవెన, విద్యా దీవెన ఇవ్వకుండా మోసం చేస్తుందన్నారు. కావున రేపు కలెక్టర్ కార్యాలయం వద్ద వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాలో అంతా పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఉన్నారు.



## చౌంపి గ్రామ పెద్ద చెరువును

# మరమ్మత్తు చేయాలి

<u>అరకులోయ, మార్చి 11, మేజర్ న్యూస్:</u>

మండలంలోని చౌంపి గ్రామ పెద్ద చెరువును వెంటనే మరమ్మత్తు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఉమామహేశ్వరరావు కోరారు.ప్రజా చైతన్య యాత్రలో భాగంగా చౌంపి గ్రామాన్ని ఆయన మంగళవారం సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు.అదేవిధంగా చౌంపి గ్రామంలో నిరుపయోగంగా పడి ఉన్న పెద్ద చెరువును గిరిజన రైతులతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ గిరిజన రైతుల భూములకు సాగునీ రందించేందుకుగాను పెద్ద చెరువును తక్షణమే అభివృద్ధిలోకి తీసుకు రావాల్సిన అవసరం ఉందన్నారు.పెద్ద చెరువులోని పూడికలు తీయించి చెరువు చుట్టు రక్షణ గోడ నిర్మించి గిరిజన రైతాంగం భూములకు సాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని ఆయన పాలకులు,అధికారులకు విజ్ఞప్తి చేశారు. గత కొంతకాలంగా పెద్ద చెరువును అభివృద్ధి చేయాలని గిరిజన రైతులు కోరుతున్నప్పటికీ అధికారులు,పాలకులు పట్టించుకోవడంలేదని ఆయన విమర్శించారు.చౌంపి గ్రామంలో మంచినీటి సౌకర్యం కల్పించాలని,ఈ గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ఆయన తెలిపారు.జల్ జీవన్ పథకం కింద రక్షిత మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేసి నీటి ఎద్దడిని



నిర్మూలించాలని ఉమామహేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో చౌంపి పంచాయతీ వార్డు మెంబర్ బద్నాయికి.కోగేశ్వరరావు,పెసా కమిటీ కార్యదర్శి దశరథ్, గ్రామ పెద్దలు ఆనంద్,పండు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫ్యాషన్ టూర్

<u>విశాఖపట్నం, మార్చి 11, మేజర్ న్యూస్</u>

ఫ్యాషన్, టెక్నాలజీ వినోదాన్ని మిళితం చేసి వైజాగ్ లో బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ వైభవోపేతంగా జరిగింది. ఫ్యాషన్ యొక్క భవిష్యత్తు కు జీవం పోస్తూ తమన్నా భాటియా షోస్టాపర్‌గా రన్‌వే పై నడవగా అక్షత్ బన్సల్ యొక్క బ్లోనీ యువతను ఆకట్టుకుంది. అద్భుతమైన ఆవిష్కరణలు ఆవిష్కృతమవుతున్నప్పుడు రిత్విజ్ యొక్క ప్రత్యక్ష సంగీత ప్రదర్శన ఉత్సాహాన్ని తారా స్థాయికి చేర్చింది. ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఫ్ డీసీఐ) భాగస్వామ్యంతో నిర్వహించిన బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ వైజాగ్‌లో ఒక అద్భుతమైన ప్రదర్శనగా నిలిచింది. అక్షత్ బన్సల్ యొక్క కలెక్షన్ ఏఐ జనరేటెడ్ విజువల్స్, 3డీ మోడల్డ్ ఎలిమెంట్స్ , అత్యాధునిక వస్త్రాలతో రన్‌వేను విప్లవాత్మకంగా మార్చింది. తమన్నా భాటియా యొక్క షోస్టాపింగ్ వాక్ రన్‌వే ను సజీవంగా మార్చింది. చెఫ్ మొహమ్మద్ ఆషిక్ యొక్క ఆహ్లాదకరమైన వంటకాలు , రిత్విజ్ యొక్క హై ఎనర్జీ బీట్‌లు శైలి విశేషంగా అలరించాయి. ఎల్లప్పుడూ సృజనాత్మక సరిహద్దులనుఅధిగమించడం , ఫ్యాషన్‌ను ఒక కళారూపంగా పునర్నిర్వచించడం గురించి బ్లెండర్స్



ప్రైడ్ ఫ్యాషన్ టూర్ జరుగుతుందని అని పెర్నాడ్ రికార్డ్ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్, గ్లోబల్ బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ కార్తీక్ మోహింద్ర అన్నారు. బ్లోనీ వ్యవస్థాపకులు , డిజైనర్ అక్షత్ బన్సాల్ ఈ షోపై తన ఆలోచనలను పంచుకుంటూ, "ఫ్యాషన్ ఇకపై కేవలం దుస్తుల గురించి కాదుబీ ఇది ఆవిష్కరణ, సాంకేతికత, స్వీయ వ్యక్తీకరణ మధ్య అభివృద్ధి చెందుతున్న క్రాస్–కల్చరల్ సంభాషణ" అని అన్నారు. షోస్టాపర్ తమన్నా భాటియా మాట్లాడుతూ, "బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ లో బ్లోనీ కోసం షోస్టాపర్ గా నడవడం ఒక అద్భుతమైన అనుభవం. అక్షత్ బన్సాల్ యొక్క అద్భుతమైన కలెక్షన్, దాని వినూత్నమైన సాంకేతిక పరిజ్ఞానం ఒక అద్భుతం" అని అన్నారు. గాయకుడు రిత్విజ్ మాట్లాడుతూ, బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ లో ప్రదర్శన ఇవ్వడం ఒక అద్భుతమైన అనుభవమన్నారు 'ది వన్ అండ్ ఓన్లీ' ఎన్ వోగ్ అనుభవాల వేదికగా ఎలా రూపుదిద్దుకుంటుందో చూడటం ఉత్సాహంగా ఉంది" అని క్యూరేటర్ ఆశిష్ సోని అన్నారు. " ఫ్యాషన్ అనుభవాల భవిష్యత్తును రూపొందించడానికి తాము కట్టుబడి ఉన్నాము" అని ఎఫ్ డీసీఐ చైర్మన్ సునీల్ సేథి అన్నారు.

# సంపద తయారీపై పర్యవేక్షిస్తున్న ఎంపీడీవో మోహన్ కుమార్

<u>సారవకోట, మార్చి 11, మేజర్ న్యూస్:</u>

సారవకోట మండలంలో బద్రి మరికొన్ని గ్రామాల లో ఉన్న సంపద తయారీ కేంద్రాల వద్దకు వెళ్లి చెత్త నుండి సంపద తయారీపై అవగాహనలు కల్పించి ఆటోలో మైక్ సెట్ తో ప్రకటనలు ముద్రించిన



కరపత్రాలు ఇంటింటికి వెళ్తున్న కార్యక్రమం పై ఎంపీడీవో మోహన్ కుమార్ ఈ కార్యక్రమం గురించి మంగళవారం పర్యవేక్షించారు బద్రి పంచాయతీ కార్యదర్శి జి మురళి పాల్గొన్నారు.

# ముగ్గురు ఉద్యోగులకు పదోన్నతులు

<u>సారవకోట, మార్చి 11, మేజర్ న్యూస్:</u>

సారవకోట మండలంలో అనుపురం గ్రామంలో జోగి శివ కిడివి గ్రామంలో ఎల్ విమల్ కాశ్య ప్ మదనాపురంలో ఆర్ క్రాంతి కుమార్ ముగ్గురు ఉద్యోగు లు సచివాలయాల్లో గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శులుగా విధులు నిర్వహిస్తున్న వీరికి గ్రేడ్ 5 నుండి గ్రేడ్ 4 కార్య దర్శులుగా పదోన్నతులు పొందినట్లు ఎంపీడీవో మోహన్ కుమార్ మంగళవారం తెలిపారు జోగి శివ పాతపట్నం మండలం పెద్ద మల్లీ పురం విమల్ కాశ్యప్ సంతబొమ్మాలి మండలం కిల్లి పేటకు క్రాంతి కుమార్ కు సంతబొమ్మాలి మండలం కోటపాడుకు బదిలీపై వెళ్తున్నారని తెలిపారు వీరి పట్ల ఎంపీపీ కూర్మినాయుడు ఎంపీడీవో మోహన్ కుమార్ తోటి సచివాలయ కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు.

# "యువత పోరు"ను విజయవంతం చేయండి

## అరకులోయ ఎమ్మెల్యే మత్స్యలింగం పిలుపు

<u>అరకులోయ, మార్చి 11, మేజర్ న్యూస్:</u>

తమ పార్టీ అధినాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 12వ తేదీ బుధవారం చేపడుతున్న యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం పిలుపునిచ్చారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మంగళవారం మాట్లాడుతూ ఈ పోరుకు సంబంధించి నియోజకవర్గమంతటా గోడపత్రికలను ఆవిష్కరించామన్నారు. అంతేకాకుండా యువత పోరు కార్యక్రమంలో రాజకీయాలకు అతీతంగా యువకులు,విద్యార్థులు, నిరుద్యోగులు తప్పనిసరిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ ప్రచారం చేసినట్టు ఆయన చెప్పారు. నిరుద్యోగ భృతి,ఫీజు రియంబర్స్మెంట్,వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఉపసంహరణ అంశాలపై యువత పోరు పేరిట నిరసన కార్యక్రమం చేపడుతున్నామన్నారు.కూటమి ప్రభుత్వం ప్రధాన హామీలు అమలు చేయకపోవడం వల్ల నిరుద్యోగులు, యువతీ,యువకులు,విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఫీజు రియంబర్స్మెంట్ నిధులు సకాలంలో విడుదల చేయని కారణంగా విద్యార్థినీ,విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని ఆయన తెలిపారు.సార్వత్రిక ఎన్నికల ముందు అబద్ధపు హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వాన్ని నిలదీసేందుకు,కూటమి ప్రభుత్వ మోసాలను బట్టబయలు చేసేందుకు యువత సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా గ్రామ గ్రామాన జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.వైయస్సార్సీపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామాల్లో పార్టీ జెండాలను ఎగురవేయాలని, వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ప్రజలకు వివరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం కోరారు.విలేకరుల సమావేశంలో నియోజకవర్గస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నారాయణవలస సంతలో నీటి వసతి కరువాయే

<u>కోటబొమ్మాళి, మార్చి 11, మేజర్ న్యూస్:</u>

ప్రతి గురువారం నిర్వహించే నారాయణ వలస సంత లో నీటి వసతులు లేకపోవడంతో పశువుల సంతలో పశువులు దాహం కేకలు పెడుతున్నాయి. జిల్లాలోనే అతిపెద్ద సంత అయిన నారాయణవలస సంత నుంచి యేటా ప్రభుత్వానికి (మండల పరిషత్‌కు, నారాయణవలస పంచాయతీకి) రూ. 40 నుంచి 60 లక్షలు వరకు సంత వేలంపాట ద్వారా ఆదాయం వచ్చినప్పటికి





ఈ సంతలో అధికారులు ఎలాంటి మౌళిక వసతులు కల్పించటం లేదని పలువురు పాడి రైతులు, వర్తకులు వాపోతున్నారు. సంతకు విక్రయించటానికి తీసుకువచ్చిన పశువులు త్రాగేందుకు నీరు లేక విలవిలాడుతున్నాయ. ఈ సంతలో ఉన్న బోరు, వాటర్ ట్యాంకు మరమ్మత్తులకు గురయ్యాయని అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన ఫలితం శూన్యమని అవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలాం పాట దారులు మండల అధికారులకు అడిగితే నారాయణవలస సచివాలయ అధికారులకు చెప్పండని, సచివాలయ అధికారులకు అడిగితే మా పరిధి కాదు మండల పరిషత్ అధికారులకు పిర్యాదు చేయాలని అక్కడకు, ఇక్కడకు తిప్పుతున్నారు కానీ ఇప్పటివరకు ఎలాంటి మరమ్మత్తు పనులు నిర్వహించలేదని వాపోయారు. ప్రస్తుతం వేసవి కావటంలో సంతలో నీటి కోసం పశువులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని, ఇప్పటికైన జిల్లా కలెక్టర్ స్పందించి సంతలో ఉన్న వాటర్ ట్యాంక్‌కు, బోరుకు మరమ్మత్తులు నిర్వహించి తాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని పాడిరైతులు, వర్తకులు, అశీల దారులు కోరుతున్నారు.

# ఉపాధి పనులు సరే... వేతనాలు ఎక్కడ?

## - మూడు నెలలుగా అందని వేతనాలు



కోటబొమ్మాళి, మార్చి 11, మేజర్ న్యూస్:
అన్ని పంచాయతీల్లో వంద రోజులు ఉపాధి పనులు కల్పించాలని సదుద్దేశంతో కేంద్రప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. అయితే గ్రామాల్లో వేదనదారులకు వందరోజులు పనులు కల్పించడంలో సంబంధిత అధికారులు విఫలం కావడం, కొన్ని పంచాయతీలలో పనులు చేసిన సకాలంలో వేతనాల డబ్బులు అందకపోవడంతో వేతన దారులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. కోటబొమ్మాళి మండలంలో గల 38 గ్రామ పంచాయతీలలో మూడు నెలల నుంచి ఇప్పటి వరకు వేతన దారులకు కూలి డబ్బులు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంత జరుగుతున్నా కనీసం అధికారులకు, ప్రభుత్వంకు చీమకుట్టినట్లు అనిపించడం లేదని వేతన దారులు మండిపడుతున్నారు. మండలంలో యలమంచిలి, లఖందిడ్డి, దంత, కురుదు, హరిశ్చంద్రపురం, శ్రీజగన్నాధపురం, బొడ్డపాడు తదితర గ్రామాల వేతన దారులకు నెలల తరబడి కూలి డబ్బులు అందకపోవడంతో ఇల్లు గడవడం కష్టంగా ఉందని వేతన దారులు వాపోతున్నారు. ఈ ఏడాది వర్షాలు సరిగా లేకపోవడంతో వ్యవసాయ పనులు లేక కూలీలంతా ఉపాధిహామీ పనుల వైపు మొగ్గు చూపారని,. అయితే పనులకు ఇబ్బంది లేకపోయినా డబ్బులు విషయానికి వచ్చే సరికి తిప్పలు తప్పడం లేదని, సుమారు 8 వారాలుగా పని చేసిన ఇప్పటి వరకు ఒక్క వారం డబ్బులు కూడా జమ కాలేదని దీంతో ఇంటిల్లా పాది ఇబ్బందులు పడాల్సి వస్తుందని వారు వాపోయారు. మండలంలో అధికారులు నిర్లక్ష్యం వల్ల వేతన దారులకు 100 రోజులు పనులు కల్పించలేకపోవడం, చేసిన పనులకు బిల్లులు చెల్లింపులో కూడా తీవ్ర జాప్యం జరుగుతుందని దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని వేతన దారులు కోరుతున్నారు.

# పాతపట్నంలో సాంకేతిక విద్యా సంస్థలను ఏర్పాటు చేయండి

## ఎమ్మెల్యే ఎంజీఆర్



పాతపట్నం, మార్చి 11, మేజర్ న్యూస్:
నియోజకవర్గంలో ఐటిఐ,పాలిటెక్నిక్,మహిళా కళాశాలలను ఏర్పాటు చేయాలి....ఐఐటి లాంటి జాతీయ విద్యా సంస్థ ఏర్పాటు తోనే విద్యా వ్యవస్థ సమగ్ర అభివృద్ధి చెందుతుంది. అధ్యక్షా... మా పాతపట్నం నియోజకవర్గంలో సత్తా కలిగిన యువతీ యువకులు ఉన్నప్పటికీ టెక్నికల్ విద్య అందుబాటులో లేకపోవడంతో ఆర్థిక భారంతో సుదూర ప్రాంతాలకు వెళ్ళి చదువుకోలేక మధ్యలో విద్యను వదిలేయడం జరుగుతుంది కాబట్టి మా పాతపట్నం నియోజకవర్గంలో ప్రభుత్వ ఐటిఐ,పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేయాలని కోరిన శాసనసభ్యులు మామిడి గోవిందరావు ,ఈరోజు ప్రభుత్వ సాంకేతిక విద్యా వ్యవస్థల ఏర్పాటు,ఆవశ్యకతపై అసెంబ్లీలో మరో సారి గళమెత్తిన ఎమ్మెల్యే మహిళలు చదువుకు అవరోధం లేకుండా ఉండేందుకు మహిళా జూనియర్,డిగ్రీ కళాశాలలను నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలని అదేవిధంగా రాష్ట్రంలో చిట్ట చివర ఒడిస్సా రాష్ట్ర సరిహద్దు కలిగిన నియోజకవర్గం కాబట్టి ఐఐటి వంటి జాతీయ విద్యా సంస్థ ఏర్పాటు చేస్తే విద్యా వ్యవస్థ తోపాటు నియోజకవర్గం కూడా అభివృద్ధి చెందుతుందని స్పీకర్ ద్వారా విద్యా శాఖామంత్రిని ప్రత్యేకంగా ఎమ్మెల్యే విన్నవించారు.

# పాతపట్నంలో ఈ నెల 12న జాబ్ మేళా



Department of Skills Development & Training
(APSSDC - Employment Exchange - SEEDAP)
Govt. of Andhra Pradesh

JOB MELA IN SRIKAKULAM DISTRICT
Date : 12th March 2025
Venue – Govt. Degree College, Pathapatnam

COMPANIES LIST

| S. NO. | COMPANY NAME | JOB LOCATION | JOB ROLE | QUALIFICATION | GENDER | AGE | SALARY | VACANCIES |
|---|---|---|---|---|---|---|---|---|
| 1. | SANKYU. INDIA | Sri city, Tirupathi | Packing & helpers | 7th to Degree | Male | 18-40 | Rs.12,000/- | 65 |
| 2. | Deccan fine Chemical | Tuni | Trainee chemist | BSc chemistry and BZC | Male | 18-27 | 17000 | 50 |

For More Details Please Contact (APSSDC - Command Control Numbers) - 8712655686, 8790118349, 8790117279
Contact No. : K. Kavitha - 9912557054, Anusha 9553292734
Please Scan & Register
https://naipunyam.ap.gov.in/ AP State Skill Development AP_Skill 99888 53335

పాతపట్నం మేజర్ న్యూస్: మార్చ్ 11:
జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డి.ఆర్.డి.ఏ), సొసైటీ ఫర్ ఎంప్లాయ్ మెంట్ జనరేషన్ %డ% ఎంటర్ ప్రైస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (సీడాప్) సంయుక్తంగా 2025 మార్చి 12న పాతపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉద్యోగ మేళాను నిర్వహిస్తున్నాయి. ఈ మేరకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పిడి కిరణ్ కుమార్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ మేళాలో సంక్యు ఇండియా, డెక్కన్ ఫైన్ కెమికల్ కంపెనీలు పాల్గొని వివిధ ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేస్తాయని, సంక్యు ఇండియా కంపెనీ ప్యాకింగ్ %డ% హెల్పర్స్ (65 ఖాళీలు) ఉద్యోగాలకు 7వ తరగతి నుండి డిగ్రీ వరకు విద్యార్హత కలిగిన 18-40 సంవత్సరాల వయస్సు గల పురుషులను ఎంపిక చేస్తుందని చెప్పారు. జీతం నెలకు రూ. 12,000. డెక్కన్ ఫైన్ కెమికల్ కంపెనీ ట్రైనీ కెమిస్ట్ (50 ఖాళీలు) ఉద్యోగాలకు బి.ఎస్.సి కెమిస్ట్రీ, బి.జెడ్.సి విద్యార్హత కలిగిన 18-27 సంవత్సరాల వయస్సు గల పురుషులను ఎంపిక చేస్తుంది. జీతం నెలకు రూ. 17,000. ఈ ఉద్యోగ మేళా 2025 మార్చి 12న ఉదయం 9:30 నుండి సాయంత్రం 4:00 వరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాతపట్నంలో జరుగుతుంది. అభ్యర్థులు రేషన్ కార్డ్/ఆధార్ కార్డ్, విద్యార్హత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు, రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు మరియు బయోడేటాతో హాజరు కావాలి. మరిన్ని వివరాల కోసం 7989744612 నంబర్‌కు సంప్రదించవచ్చు. పాతపట్నం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఇది మంచి అవకాశం. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నామని కిరణ్ కుమార్ తెలిపారు.

# అరకులోయలో ప్రజా చైతన్య యాత్ర ప్రారంభం



అరకులోయ, మార్చి 11, మేజర్ న్యూస్:
అరకులోయ మండలంలో ప్రజా చైతన్య యాత్ర మంగళవారం ప్రారంభమైంది. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆ పార్టీ నాయకులు ఈ యాత్రను గిరిజన గ్రామాల్లో ప్రారంభించారు. మండలంలోని మాడగడ పంచాయతీకి చెందిన జాకరవలస, కుసుమగుడ,మెచ్చగుడ ఆదిమ జాతి గిరిజన గ్రామాల్లో సిపిఎం నాయకుడు కిండంగి. రామారావు ప్రజా చైతన్య యాత్ర నిర్వహించి సమస్యలను గుర్తించారు.ఈ గ్రామాల్లో ప్రధానంగా రహదారి,తాగునీటి సమస్య ఆదిమ జాతి గిరిజనులకు పట్టిపీడిస్తోందని ఆయన చెప్పారు. స్వాతంత్రం సిద్ధించి దశాబ్దాలు గడుస్తున్నప్పటికీ ఈ గ్రామాలకు రహదారి సౌకర్యం, తాగునీటి సదుపాయం లేకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వి ఉమామహేశ్వర రావు చంపి గ్రామంలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామస్థాయి నాయకులు బంగారు రాజు,సత్యారావు,అనూస్,సూరిబాబు, శ్రీను,భీమ,అప్పారావు,సన్యాసిరావు,అప్పన్న, వెంకట్,అప్పలరాజు,హరి,సుబ్బారావు, పివిటిజి మహిళలు పాల్గొన్నారు.

# సింపోసియం పోటీలలో విజేతలకు బహుమతుల ప్రదానం




పాతపట్నం మేజర్ న్యూస్: మార్చ్11:
జాతీయ వైజ్ఞానిక దినోత్సవం 2025 ముగింపు ఉత్సవాల్లో భాగంగా జిల్లాస్థాయిలో జరిగిన సింపోసియం పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రొంపి వలస విద్యార్థులు రేగేటి అభినయ్,కొత్తపల్లి మిన్నారావు జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. వీరికి ఫుడ్ కమిషన్ మెంబర్ కాంతారావు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎస్ తిరుమల్ చైతన్య సర్టిఫికెట్ తో పాటు బహుమతులను ప్రధానం చేశారు ఈ విద్యార్థులు రాష్ట్రస్థాయి కి ఎంపికయ్యారు. వీరికి గైడ్ టీచరుగా జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు పి.స్వాతి వ్యవహరించారు వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.కుమారస్వామి,ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.

# పాతపట్నం విద్యాశాఖ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు ఘన సన్మానం




పాతపట్నం మేజర్ న్యూస్: మార్చ్ 11:
పాతపట్నం మండల విద్యాశాఖ అధికారి వారి కార్యాలయం పాతపట్నంలో విధులు నిర్వహిస్తున్నటువంటి మహిళ ఉద్యోగస్తులను నేడు ఘనంగా సన్మానం చేసిన మండల విద్యాశాఖ అధికారి గోవిందరావు, సిహెచ్ తిరుమలరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నఈ ఆధునిక యుగంలో సాధికారత సాధించే దిశగా అడుగులు వేయాలని చదువుతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని, అందుకే మగ పిల్లలు, ఆడ పిల్లలు అనే తేడా చూపకుండా పిల్లలు అందరికీ నాణ్యమైన విద్యను అందించేందుకు తల్లులు కృషి చేయాలని విద్యా శాఖ అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు సిఆర్ఎంటిలు పాల్గొన్నారు..

# ఘనంగా శ్రీ గజ్జలమ్మ అమ్మవారి పండగ మహోత్సవం

కసింకోట, మార్చి 11, మేజర్ న్యూస్:
మండలంలోని గోకువా గోనిపాలెం గ్రామంలో మంగళవారం శ్రీ గజ్జలమ్మ అమ్మవారి పండగ మహోత్సవ ఘనంగా జరిగింది. అమ్మవారి ఆలయంలో ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించారు. తెలుగుదేశం రాష్ట్ర నాయకులు దాడి రత్నాకర్, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, నిమ్మ దల సన్యాసినాయుడు, నేను శెట్టి రమణారావు, గొంతిన లోవ అప్పారావు,అల్లు రామకృష్ణ, గోకోడ మారాజు, జుర్రిపోతుల నూకినాయుడు, వేగి దొరబాబు, తదితరులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# ఉపాధి పనులు పరిశీలన.!

నక్కపల్లి, మార్చి 11, మేజర్ న్యూస్:
మండలంలోని సిహెచ్చి అగ్రహారం గ్రామంలో పెంట్యాల చెరువు వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎండిఓ దెందుకూరు సీతారామరాజు మంగళవారం పరిశీలించారు కూలీలతో పనులు విషయమై మాట్లాడారు. జరుగుతున్న పనులు విషయాన్ని భాగ్యలక్ష్మి తెలియజేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని కూలీలకు ఎక్కడ ఎటువంటి ఇబ్బంది ఎదురు కాకుండా



చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం కాగిత గ్రామంలో మంచినీటి ట్యాంకును పరిశీలించి క్లోరినేషన్ చేయమని ఆదేశించారు. ఆ గ్రామంలో ఉన్న చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించి ఈ కేంద్ర నిర్వహణ విషయం పైన ఎరువులు రైతులు తీసుకెళ్లే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఆయనతోపాటు సర్పంచ్ పోతంశెట్టి రాజేష్, పంచాయతీ కార్యదర్శి చిన్నం నాయుడు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా స్వామి కళ్యాణం..

**తరలివచ్చిన వేలాది మంది భక్తులు... గోవింద నామ స్మరణతో మారు మ్రోగిన కళ్యాణ వేదిక... కళ్యాణానికి హాజరైన హెూం మంత్రి "అనిత"**






నక్కపల్లి, మార్చి 11, మేజర్ న్యూస్:
శ్రీదేవి భూదేవి సమితుడైన ఉత్తరాంధ్ర కలియుగ దైవం శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా వేలాది మంది భక్తులు నడుమ ఏర్పాటు చేసిన కళ్యాణ వేదిక వద్ద సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం తెల్లవారి స్వామి వరకు ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులతో పాటు వేద పండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవాలకు రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత కుమార్తెతో పాటు తెల్లవారుజాము వరకు కళ్యాణ వేదిక వద్ద ఉండి కన్నులారా స్వామి కళ్యాణాన్ని వీక్షించారు. ముందుగా సోమవారం రాత్రి తీరు వీధిలో ఉత్సవమూర్తులకు ఎదురు సన్నాహ మహెూత్సవ వేడుక జరిగింది. ఇందులో పెళ్లి మాటలు తెలుగు పండితురాలు డాక్టర్ గాయత్రీ దేవి నిర్వహించారు. కార్యక్రమంలో అనిత తన కుమార్తెతో కలిసి పాల్గొని ఆద్యంతం వీక్షించారు. పెళ్లి మాటలు తర్వాత స్వామివారిని గరుడ వాహనం, అమ్మవార్లను శేష వాహనంపై తీసుకువచ్చి రథంపై అలంకరించారు. తర్వాత భక్తుల వేలమంది భక్తుల గోవింద నామ స్మరణతో రథం సేవ జరిపారు. దీనిలో భాగంగా దారి పొడవునా గోవిందా అంటూ రథాన్ని తీరువీధుల్లో తిప్పి ఆలయానికి తీసుకెళ్లారు. అనంతరం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన పెళ్లి మండపంపై స్వామివారికి కళ్యాణ ఘట్టాన్ని ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా ప్రధాన అర్చకులు ప్రసాదాచార్యులు అర్చకులు వేద పండితులు అర్ధరాత్రి తర్వాత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేడుకలోనూ మంత్రి అనిత చివరి వరకు కార్యక్రమాన్ని తిలకించి అనంతరం విజయవాడ వెళ్లారు. కల్యాణానికి సంబంధించి ఒక్కో ఘట్టాన్ని పండితులు భక్తులకు వివరిస్తూ చేసిన వేడుక చాలా చక్కగా సాగింది. కార్యక్రమం జరుగుతున్నంత సేపు భక్తులు గోవింద నామస్మరణ చేశారు. వేడుకను వేడుకలు డి.ఎస్.పి శ్రీనివాసరావు నియోజకవర్గం ముగ్గురు సిఐలు కే. కుమార్ స్వామి, ఎల్. రామకృష్ణ ,జి. అప్పన్న, ఎస్సై సన్నీ బాబు లు భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు భారీ ఎత్తున రావడంతో ఈ ప్రాంతం కిక్కిరిసిపోయింది. కోలాటాలు, తప్పెటగుళ్ళు తోడపెద్దులు అలరించాయి. ఈ కళ్యాణ ఘట్టంలో హెూం మంత్రి వంగలపూడి అనిత పాటు టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, కొప్పిశెట్టి కొండబాబు, ఆకేటి గోవిందరావు, సిహెచ్ అర్ ఎస్ ఎన్ రాజు (పెంకులు రాజు) ,కురం దాసు నూకరాజు తదితరులు ఉన్నారు. ఇది ఇలా ఉండగా ఉత్తరాంధ్రలోనే అతిపెద్ద కార్యక్రమం కావడంతో ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పి పోతిరెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కే. కుమారస్వామి తో పాటు సర్కిల్ సిఐలు ఎస్సైలు, ఇతర సిబ్బంది బాధ్యతగా తీసుకున్న చర్యలు తో పాటు ఎక్కడ ఎటువంటి పరిస్థితి ఎదురు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

# టిడిపి తీర్థం పుచ్చుకున్న వైఎస్ఆర్సిపి కార్యకర్తలు



రావికమతం మార్చి 11 మేజర్ న్యూస్:
ఎన్నికలు ముగిసి 10 నెలలు కావస్తున్న నేటికీ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చు కుంటున్నారు. తాజాగా కవగుంట పంచాయతీ బుడ్డి బంద గ్రామానికి చెందిన పలువురు మంగళవారం ఎమ్మెల్యే కేఎస్ ఎన్ రాజు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ గ్రామదేవత పట్టాలమ్మ వార్షికోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే కేఎస్ఎన్రాజు సమక్షంలో రబ్బ గంగమ్మ, గంగరాజు, రొబ్బ లోవరాజు అల్లం ఎరుకన్న దొర తదితరులు వైయస్ఆర్సీపీని వీడి టిడిపిలో చేరారు అంతకుముందు ఎమ్మెల్యే రాజు, విశాఖ డైరీ డైరెక్టర్ గేదల సత్యనారాయణ, చిన్నపచిలా సూపర్ సర్పంచ్ శంకర్రావు , మండల టిడిపి అధ్యక్షుడు రాజనకొండ నాయుడు తదితరులు పట్టాలమ్మ వారిని దర్శించుకున్నారు సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రదేశం పార్టీలో ప్రతి కార్యకర్తకు గౌరవం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలనూ ప్రాథమిక క్రమంగా అభివృద్ధి చేస్తానని తెలియజేశారు.

# పలాస మున్సిపాలిటీ రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలవాలి

## మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావు

పలాస,మార్చి 11,మేజర్ న్యూస్ :
పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలవాలని ఆ దిశగా నిరంతరం శ్రమిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావు తెలిపారు.మంగళవారం డంపింగ్ యార్డ్ ను కమిషనర్ రామారావు తనిఖీ చేశారు.పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం 18వ వార్డు ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా గల రోడ్డు స్వీపింగ్ ప్రక్రియను పరిశీలించారు.15వ వార్డు నెహ్రూ నగర్ డిగ్రీ కాలేజ్ రోడ్డు స్వీపింగ్ ప్రక్రియను పై శానిటేషన్ సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చారు. 21వ వార్డు బి.ఎస్.ఎన్.ఎల్ ఆఫీస్ దగ్గర గార్బేజ్ పాయింట్ ను అబ్జర్వ్ చేసి,తక్షణమే తొలగించాలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. 2వ,వార్డ్ ఇంగిలిగాం లో గల డంపింగ్ యార్డ్ ను పరిశీలించి చెత్త నిర్వహణను,యార్డ్ పరిస్థితిని క్షేత్రస్థాయిలో ఇన్స్పెక్ట్ చేసి,పరిసర ప్రాంత ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చెత్త నిర్వహణను,సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రక్రియలను కొనసాగించాలని,తడి చెత్త,పొడి చెత్త వేరుచేసి వర్మి కంపోస్ట్ ను శాస్త్రీయ పద్ధతిలో తయారు చేసేందుకు గాను పారిశుధ్య సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. కాశీబుగ్గ ఓల్డ్ బస్ స్టాండ్ రోడ్లో గల అన్నా క్యాంటీన్ ను రోజువారి ఇన్స్పెక్షన్స్ లలో భాగంగా అల్పాహార ఫుడ్ సమయంలో పరిశీలించారు. ఫుడ్ యొక్క నాణ్యత, రుచి చాలా బాగుందని కమిషనర్ నడిపేన రామారావు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్వైజర్లు సత్య,శ్రీను తో పాటు ఇతర పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

